ఆదివారం 3-3-2024

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16 సంచిక: 342



'మహిళల ముఖాలు కళకళలాడుతూ ఉంటేనే కుటుంబమూ, సమాజమూ బాగుంటాయి'

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

ANNAMACHARYA UNIVERSITY

EXCELLENCE IN EDUCATION; SERVICE TO SOCIETY

(ESTD. UNDER AP STATE PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) ACT, 2016)
RAJAMPET, Annamayya District, Andhra Pradesh.

ANNAMACHARYA GROUP OF INSTITUTIONS

27 YEARS OF EXCELLENCE IN HIGHER EDUCATION

We proudly announce the conferment of Private University Status on Annamacharya Institute of Technology and Sciences, Rajampet, under brownfield category as per Andhra Pradesh State Private Universities (Establishment and Regulation) Act, 2016.

COURSES OFFERED

School of Engineering

B.Tech Programs
- Mechanical Engineering
- Electrical and Electronics Engineering
- Electronics and Communication Engineering
- Computer Science and Engineering
- Civil Engineering
- Artificial Intelligence and Data Science
- Artificial Intelligence and Machine Learning
- Computer Science and Information Technology
- CSE (Artificial Intelligence)
- CSE (Artificial Intelligence and Machine Learning)
- CSE (Data Science)

M.Tech Programs
- Computer Science & Engineering
- Embedded Systems
- Electrical Power Systems
- Structural Engineering
- Machine Design

School of Management

MBA

School of Social Sciences

PG Course : M.A. in English

School of Health Sciences

UG Courses
- B.Sc. in Medical Lab Technology
- BPT - Bachelor of Physiotherapy

PG Courses
- MPT- Master of Physiotherapy

School of Education

UG Courses : B.Ed & D.Ed
PG Courses : M.Ed.

School of Sciences

UG Courses
- B.Sc. in Computers
- B.Sc. in Programming & Data Science
- B.Sc. in AI and Data Analytics
- B.Sc. in AI & ML

PG Courses
- Master of Computer Applications (MCA)
- M.Sc. in Applied Mathematics
- M.Sc. in Physics
- M.Sc. in Chemistry

Ph.D. in all disciplines

Accredited with 'A' Grade by NAAC NATIONAL ASSESSMENT AND ACCREDITATION COUNCIL | NBA NATIONAL BOARD of ACCREDITATION | AAA+ CAREERS360 | Ranked 42nd across India by DATAQUEST

MoU with Foreign Universities: RWTH AACHEN UNIVERSITY | WISCONSIN UNIVERSITY OF WISCONSIN-MADISON | Penn UNIVERSITY of PENNSYLVANIA

ADMISSIONS COMMENCE FROM THE ACADEMIC YEAR 2024-25

Highlights

- UG programs Accredited by NBA
- Accredited by NAAC with A Grade
- Accredited by Institution of Engineers (India)
- 57 Acre lush green campus and excellent infrastructure
- Contemporary curriculum with flexible credit system
- ICT enabled Smart classrooms
- World class library with 70000+books & 4000+juournals
- Innovation and incubation Centre
- State-of-the art computing facilities and laboratories
- Separate Hostel for Boys & Girls
- Vast playgrounds & various indoor & outdoor sports and games facilities

Centers of Excellence

- SIEMENS Technical Skill Development Institute
- 3D Experience Centre in Association with Dassault
- CM's Centre of Excellence
- IBM Centre of Excellence
- IEEE, IEI, ISTE Student Chapters
- NPTEL Local Chapter
- Pradhana Mantri Kaushal Vikas Yojana Centre
- NCC Girls Unit
- Community Radio Station Granted by Govt. of India
- Centers of Excellence of EPAM, Hexaware, Zensar, Virtusa, Wipro Talent Next, Google Cloud

APPLY FOR ADMISSIONS ANNAMACHARYA UNIVERSITY for the AY 2024-25

Scholarships worth Rs. 25 Lakhs based on merit

Some of Our Recruiters

DXC TECHNOLOGY | tcs TATA CONSULTANCY SERVICES | Cognizant | Infosys | Capgemini | wipro | HEXAWARE | virtusa | HYUNDAI | Mphasis The Next Applied | SUTHERLAND | Mu Sigma DO THE MATH | AMARA RAJA Gotta be a better way | Quest global | ICICI Bank | Justdial | IBM | ITC INFOTECH | carelon Global Solutions | DMart | HCL | Mindtree | Tech Mahindra | accenture | NTT DATA | epam | VOLTAS

SALARY PACKAGE RANGES FROM ₹ 4 LPA - 20 LPA


Contact for Admissions: 9848998641, 9154147257, 9948661275
info@annamacharyauniversity.edu.in
www.annamacharyauniversity.edu.in

Follow us: /Annamacharya Group

VISION - 9966547998

సత్యమేవ జయతే


సాక్షి


'రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు కళకళలాడాలి. పాడిపంటలతో పులకించిపోవాలి'

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 342

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



నా జీవితం పూలపాన్పు కాదు

పెళ్లికొడుకు కాబోతున్న తన కుమారుడు అనంత్ మాట్లాడిన మాటలు రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీని కంటతడి పెట్టించాయి.

- వివరాలు 6లో



రైతులకు ఉచితంగా పంటల బీమా!

రైతులు పైసా ఖర్చు చేయకుండా ప్రభుత్వమే ఉచితంగా పంటల బీమాను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిసింది.

- వివరాలు 14లో

బీజేపీ లోక్‌సభ 'సైరన్'!

అందరికంటే ముందు అభ్యర్థుల తొలి జాబితా ప్రకటన

తెలంగాణలోని మొత్తం 17 సీట్లకు గాను 9 స్థానాలకు ఎంపిక

- సిట్టింగ్‌లలో ముగ్గురికి అవే స్థానాలు ఖరారు.. పెండింగ్‌లో ఆదిలాబాద్
- గతంలో పోటీ చేసిన, కొత్తగా చేరిన వారికి అవకాశం
- పలు సీట్లలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ల నుంచి వచ్చే బలమైన నేతల కోసం వెయిటింగ్!

బీజేపీ తొలిజాబితాలోని పేర్లు ఇవీ

కిషన్‌రెడ్డి	సికింద్రాబాద్
బండి సంజయ్	కరీంనగర్
ధర్మపురి అర్వింద్	నిజామాబాద్
ఈటల రాజేందర్	మల్కాజిగిరి
కొండా విశ్వేశ్వర్‌రెడ్డి	చేవెళ్ల
బూర నర్సయ్యగౌడ్	భువనగిరి
బీబీ పాటిల్	జహీరాబాద్
పి.భరత్	నాగర్‌కర్నూల్
మాధవీలత	హైదరాబాద్



సాక్షి, హైదరాబాద్: బీజేపీ అందరి కన్నా ముందుగా లోక్‌సభ ఎన్నికలకు 'సై'రన్ మోగించింది. తెలంగాణలోని మొత్తం 17 లోక్‌సభ సీట్లకుగాను 9 స్థానాలకు అభ్యర్థులతో తొలిజాబితాను ప్రకటించింది. ఇందులో ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు కిషన్‌రెడ్డి (సికింద్రాబాద్), బండి సంజయ్ (కరీంనగర్), ధర్మపురి అర్వింద్ (నిజామాబాద్)లకు తిరిగి అవే స్థానాలు ఇచ్చారు. తాజాగా పార్టీలో చేరిన ఇద్దరు బీఆర్‌ఎస్ సిట్టింగ్ ఎంపీల్లో బీబీ పాటిల్‌కు జహీరాబాద్, పి.రాములు కుమారుడు భరత్‌కు నాగర్‌కర్నూల్ సీటు దక్కాయి. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్‌కు మల్కాజిగిరి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి చేవెళ్ల, బూర నర్సయ్యగౌడ్‌కు భువనగిరి, పార్టీ నేత మాధవీలతకు హైదరాబాద్ టికెట్లను ప్రకటించారు.

ఏకాభిప్రాయం రాక.. పెండింగ్

తొలి జాబితాలో ప్రకటించిన 9 సీట్లలో 5 బీసీలకు కేటాయించారు. దీనితో మిగతా 8 సీట్లలో ఒకటి మాత్రమే బీసీలకిచ్చే చాన్స్ ఉందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పెండింగ్‌లో పెట్టిన సీట్లలో 4 జనరల్, 4 రిజర్వ్‌డ్ (రెండేసి చొప్పున ఎస్సీ,ఎస్టీ) స్థానాలు ఉన్నాయి. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, మెదక్ సీట్లలో అభ్యర్థులపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పెండింగ్‌లో పెట్టాలని జాతీయ నాయకత్వం నిర్ణయించింది. ఈ సీట్లలో ఒకరి కంటే ఎక్కువ మంది పోటీ పడుతుండడం, రాష్ట్ర పార్టీ నేతలు వేర్వేరు వ్యక్తులకు మద్దతు తెలుపుతుండడంతో ఎటూ తేల్చలేని పరిస్థితి ఏర్పడినట్టు సమాచారం. ఈ స్థానాలతోపాటు ఖమ్మం, నల్లగొండ, వరంగల్, మిగతా 2వ పేజీలో




195 మందితో బీజేపీ తొలి జాబితా

- వారణాసి నుంచి మరోసారి ప్రధాని మోదీ పోటీ
- జాబితాలో 28 మంది మహిళలు.. యువతకు 47 సీట్లు - 6లో



పాలమూరు నుంచే కాంగ్రెస్ శంఖారావం

- 6న మహబూబ్‌నగర్‌లో 'ప్రజాదీవెన సభ'
- లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అడుగులు
- హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి - వివరాలు 2లో

రాష్ట్రానికి ఐఐహెచ్‌టీ మంజూరు..

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వెల్లడి

- వివరాలు 14లో

11న ఇందిరమ్మ ఇళ్లు

పథకానికి శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం

- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు
- 'ప్రజాపాలన' దరఖాస్తుదారులకు ప్రాధాన్యం
- నిధులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిబంధనలు
- విధి విధానాలు ఖరారు చేయాలని, ఇళ్ల డిజైన్లను రూపొందించాలని అధికారులకు ఆదేశం..


సమీక్షలో మాట్లాడుతున్న సీఎం రేవంత్. చిత్రంలో మంత్రి పొంగులేటి

సాక్షి, హైదరాబాద్: ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగమైన 'ఇందిరమ్మ'ఇళ్ల పథకానికి ఈ నెల 11న శ్రీకారం చుట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ప్రతి నియోజకవర్గానికి తొలుత 3,500 ఇళ్లను మంజూరు చేయనున్నట్టు తెలిపారు. ఆరు గ్యారంటీల్లో ఒకటైన ఈ పథకం అమలును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని.. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ వర్తింపజేసేలా విధివిధానాలను ఖరారు చేయాలని సూచించారు. శనివారం సచివాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంపై సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

త్వరలోనే మార్గదర్శకాలు

సొంత జాగా ఉన్నవారికి అదే స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలనే నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్టు సీఎం చెప్పారు. సొంత జాగా లేని పేదలైతే.. ఇంటిస్థలంతోపాటు రూ.5 లక్షలు మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇచ్చే మొత్తాన్ని ఎన్ని కిస్తీల్లో, ఏయే దశల్లో విడుదల చేయాలనే మిగతా 3వ పేజీలో ▶

ఇదంతేనోత్


ఇంకా నయం! మీ మీద ఒట్టేసి చెప్పలేదు.. సంతోషం

ఎల్ అండ్ టీ ససేమిరా!

- ఈఆర్టీ నివేదిక కోసం ఇరిగేషన్ ఇంజనీర్ల విజ్ఞప్తులను పెడచెవిన పెడుతున్న 'మేడిగడ్డ' నిర్మాణ సంస్థ
- జనవరిలోనే 7వ బ్లాక్‌కి ముగిసిన ఎలక్ట్రో రెసిస్టివిటీ టోమోగ్రఫీ పరీక్షలు
- గత నెల రెండో వారం నాటికే సిద్ధమైన నివేదిక?.. నివేదికివ్వాలని ఇరిగేషన్ శాఖకు సీఎంవో ఆదేశం

సాక్షి, హైదరాబాద్: మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి కారణాలు తెలుసుకునేందుకు నిర్వహించిన ఎలక్ట్రో రెసిస్టివిటీ టోమోగ్రఫీ (ఈఆర్టీ) పరీక్షల నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాలంటూ రాష్ట్ర నీటిపారుదల శాఖ చేస్తున్న విజ్ఞప్తులను నిర్మాణ సంస్థ 'ఎల్ అండ్ టీ'బేఖాతరు చేస్తోంది. నివేదికను అధికారికంగా సమర్పించేందుకు నిరాకరిస్తోంది. గత రెండు వారాలుగా నీటిపారుదల ఇంజనీర్లు చేస్తున్న విజ్ఞప్తులను ఎల్ అండ్ టీ పట్టించుకోవడం లేదని ఆ శాఖ వర్గాలు తెలిపాయి. కాగా ఈఆర్టీ నివేదికను తక్షణమే ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి కార్యాలయం తాజాగా నీటిపారుదల శాఖను ఆదేశించింది. దీనిపై త్వరలోనే మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎల్ అండ్ టీ ప్రతినిధులను పిలిపించి సమావేశం మిగతా 3వ పేజీలో ▶

టీఎస్‌ఆర్టీసీకి 5 జాతీయ అవార్డులు

- రోడ్డు భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వాడకంలో పురస్కారాలు
- 2022-23కుగాను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఏఎస్‌ఆర్‌టీయూ
- 15న ఢిల్లీలో అవార్డుల ప్రదానం..
- రవాణా మంత్రి పొన్నం హర్షం..

- వివరాలు 13లో

ఆంధ్రప్రదేశ్

ఇచ్చుకో.. దండుకో

- డబ్బుతో రండి.. అధికారంలోకి వస్తే దండుకోండి
- బడాబాబులకు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఓపెన్ ఆఫర్
- కోట్లు ఇచ్చే ఎన్నారైలు, కాంట్రాక్టర్లు, రియల్టర్లు, వ్యాపారులకే టికెట్లలో పెద్దపీట
- అధికారంలోకి వస్తే ప్రజాధనాన్ని దోచుకునే వెసులుబాటు కల్పిస్తానంటూ బాబు భరోసా - వివరాలు 10లో

క్లుప్తంగా...

నేతకాని సామాజిక వర్గానికే పెద్దపల్లి ఎంపీ సీటు

బీజేపీ నేత కొయ్యల విజ్ఞప్తి

సాక్షి, న్యూఢిల్లీ: పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం స్థానాన్ని నేతకాని సామాజిక వర్గానికే కేటాయించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గంలో నేతకాని సామాజిక వర్గానికి మూడు లక్షల ఓటు బ్యాంకు ఉందని తెలిపారు. ఆయన శనివారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. 2018లో బెల్లంపల్లి అసెంబ్లీ స్థానానికి బీజేపీ తరఫున పోటీ చేశానని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సైతం బెల్లంపల్లి సీటు కేటాయించినా చివరి నిమిషంలో మరొకరికి అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. ఎంపీ అభ్యర్థుల ఆశావహుల జాబితాలో తన పేరు కూడా ఉందన్నారు. ఈసారి పోటీ చేసే అవకాశం అధిష్టానం తనకు ఇస్తుందని ఏమాజీ ఆశాభావం వ్యక్తం చేశారు.

రైతులు, ఉద్యోగుల మధ్య అగాధం సృష్టిస్తున్నారు

బీఆర్‌ఎస్ నేత దేవీ ప్రసాద్



సాక్షి, హైదరాబాద్: ప్రజల నుంచి ఉద్యోగులను వేరు చేయడంతోపాటు రైతులు, ఉద్యోగులకు మధ్య అగాధం సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని టీఎన్జీఓ యూనియన్ మాజీ అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ నాయకుడు దేవీ ప్రసాద్‌రావు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవలి కాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి వారంలోనే జీతాలు ఇవ్వడంతోనే రైతుబంధు, రుణమాఫీ లాంటి పథకాల అమల్లో జాప్యం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం సరికాదన్నారు. రైతులకు అందాల్సిన సంక్షేమ పథకాలను నిలిపివేసి ఉద్యోగులకు సకాలంలో వేతనాలు ఇస్తున్నారనే భావన సరికాదని, ఈ తరహా ప్రకటనలు అటు ఉద్యోగులు, ఇటు రైతులకు నడుమ అగాధానికి దారితీస్తుందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఉద్యోగులకు వేతన సవరణతో పాటు కరువు భత్యం విడుదల చేస్తే తమకు ఏ ప్రయోజనాలు అందకుండా పోతాయో అనే భావన రైతుల్లో ఏర్పడే అవకాశముందన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రయత్నించాలి తప్ప సమాజంలో వివిధ వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చే చర్యలకు పాల్పడవద్దని దేవీ ప్రసాద్‌రావు డిమాండ్ చేశారు.

కేసీఆర్ మెడకు కాళేశ్వరం ఉచ్చు

టీపీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్



సాక్షి, హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ మెడకు కాళేశ్వరం ఉచ్చు బిగుస్తోందని, రూ.లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణ ప్రజలను మోసగించిన వారికి కచ్చితంగా శిక్ష పడాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్ డిమాండ్ చేశారు. ఆయన శనివారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ బ్యారేజీ నిర్మాణ సమయంలో కేసీఆర్ ఎన్నోసార్లు వెళ్లి ఏం చేశారని ప్రశ్నించారు. మేడిగడ్డ పర్యటనలో ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో ఏం సాధించారో చెప్పాలని నిలదీశారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఇతర బ్లాకులకు ప్రమాదం ఉందని చెప్పిందని గుర్తు చేశారు. అన్నారం, సుందిల్లా బ్యారేజీలను కూడా ఇదే పద్ధతిలో కట్టారని, వాటికీ ప్రమాదం ఉండొచ్చని నివేదిక ఇచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు.

'నిరుద్యోగుల జీవితాల్లో కాంగ్రెస్ వెలుగులు'



గన్‌పార్క్‌లో అమరవీరుల స్తూపానికి పాలాభిషేకం చేస్తున్న శివసేనరెడ్డి తదితరులు

సాక్షి, హైదరాబాద్: నిరుద్యోగుల జీవితాల్లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపుతోందని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని బీఆర్‌ఎస్ మోసం చేసిందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి విమర్శించారు. శివసేనరెడ్డి ఆధ్వర్యంలో శనివారం గన్‌పార్క్ అమరవీరుల స్తూపానికి పాలాభిషేకం అనంతరం విలేకరులతో మాట్లాడారు. అమరవీరుల ఆశయసాధనకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. మొత్తం 11,062 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


బీబీపాటిల్‌కు టికెట్ ఇవ్వొద్దు

సాక్షి, హైదరాబాద్: బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలో చేరిన సిట్టింగ్ ఎంపీ బీబీపాటిల్‌కు జహీరాబాద్ లోక్‌సభ సీటును ఇవ్వొద్దంటూ కొందరు ప్లకార్డులతో నిరసన తెలిపారు. శనివారం నాంపల్లిలోని బీజేపీ కార్యాలయం వద్ద జహీరాబాద్ నుంచి వచ్చిన కొందరు.. స్వార్థం కోసం పార్టీలు మారే వ్యక్తి మాకొద్దు అని ప్లకార్డులను ప్రదర్శించారు.

పాలమూరు నుంచే | కాంగ్రెస్ శంఖారావం

6న మహబూబ్‌నగర్‌లో 'ప్రజాదీవెన సభ'

- లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అడుగులు
- హాజరుకానున్న సీఎం రేవంత్‌రెడ్డి



సీఎం రేవంత్‌ను పాలమూరు సభకు ఆహ్వానిస్తున్న వంశీచంద్‌రెడ్డి తదితరులు

సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్: లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోంది. ఇతర పార్టీల కంటే ముందే ఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు సిద్ధమైంది. సీఎం రేవంత్‌రెడ్డి తన సొంత ఇలాకా అయిన పాలమూరు వేదికగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు ఈ నెల 6న మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో 'పాలమూరు ప్రజాదీవెన'పేరిట భారీ బహిరంగ సభకు కసరత్తు చేపట్టారు. ఈ సభకు ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహతోపాటు సహచర మంత్రులు హాజరుకానున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 12 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోగా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ స్థానాల్లోనూ పాగా వేయాలని ఆ పార్టీ భావిస్తోంది. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న ఈ సభకు సుమారు లక్ష మంది జనసమీకరణకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు.

'పాలమూరు'అస్త్రంగా..

రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ఒక్క ఎంపీ సీటైనా గెలవాలని సీఎం రేవంత్ ఇటీవల సవాల్ విసిరిన విషయం విదితమే. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీలోని పలు పియర్లు కుంగిపోవడంపై కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ముఖ్యనేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చలో మేడిగడ్డ పేరిట కాళేశ్వరం బాట పట్టగా అదే రోజు పోటీగా సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును సందర్శించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న కరివెన, ఉదండాపూర్ రిజర్వాయర్లను పరిశీలించి గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో జాప్యం చేసి పాలమూరు ప్రజలను అన్యాయానికి గురిచేసిందని ఆరోపించారు. అలాగే పాలమూరు ప్రాజెక్టు పనుల పురోగతిపై సీఎం రేవంత్‌కు నివేదిక అందజేశారు. దీన్నిబట్టి ఎన్నికల వేళ ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టునే ప్రధాన అస్త్రంగా చేసుకోనున్నట్లు తెలుస్తోంది. కాగా, మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం పరిధిలో చేపట్టిన 'పాలమూరు న్యాయయాత్ర'ఈ నెల 6న ముగియనున్న నేపథ్యంలో పాలమూరులో నిర్వహించే బహిరంగ సభకు హాజరుకావాలని వంశీచంద్‌రెడ్డి శనివారం సీఎం రేవంత్‌ను కలిసి ఆహ్వానించారు.

బీజేపీ లోక్‌సభ 'సై'రన్!



కిషన్‌రెడ్డి | బండి సంజయ్ | ధర్మపురి అర్వింద్ | ఈటల రాజేందర్ | కొండా విశ్వేశ్వర్‌రెడ్డి | బూర నర్సయ్యగౌడ్ | బీబీ పాటిల్ | పి.భరత్ | మాధవీలత

▶ మొదటి పేజీ తరువాయి

పెద్దపల్లి, మహబూబాబాద్ సీట్లకు సంబంధించి.. పార్టీలో ప్రస్తుతమున్న వారిలో కంటే బలమైన నేతలెవరైనా బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ల నుంచి వస్తారా? అని వేచిచూస్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో టికెట్ ఇస్తే బీజేపీలో చేరేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ఎంపీతోపాటు బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ల నుంచి నలుగురు మాజీ ఎమ్మెల్యేలు సంప్రదింపులు జరుపుతున్నట్టు సమాచారం. ఆయా స్థానాల్లో పార్టీపరంగా అంతగా బలం లేనందున.. అన్నీ కుదిరితే వీరిని చేర్చుకుని పార్టీ తరఫున బరిలో నిలపాలని బీజేపీ నాయకత్వం భావిస్తున్నట్టు సమాచారం.

మురళీధర్‌రావుకు దక్కని చాన్స్..

జాతీయ స్థాయిలో పలుకుబడి ఉండి పార్టీలో సీనియర్ నేతగా, మధ్యప్రదేశ్ రాష్ట్రపార్టీ ఇన్‌చార్జిగా ఉన్న పి.మురళీధర్‌రావుకు ఈ జాబితాలో చోటు దక్కలేదు. ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టాలని ఆయన భావిస్తున్నారు. పార్టీ జాతీయ నాయకత్వం కూడా మల్కాజిగిరి లోక్‌సభ స్థానం పరిధిలో సన్నాహాలు చేసుకోవాలని సూచించిందని, దీనితో ఏడాదిన్నరగా ఆయన వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రచారం చేసుకున్నారని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. కానీ సీనియర్ నేత, బీసీల్లో పలుకుబడి ఉన్న ఈటల రాజేందర్ మల్కాజిగిరి నుంచి పోటీకి ఉత్సాహం చూపడంతోపాటు టికెట్ ఇస్తే గెలుస్తానని నాయకత్వాన్ని ఒప్పించినట్టు వివరిస్తున్నాయి. ఇక రాష్ట్ర పార్టీ ముఖ్యనేతల్లో కొందరు అభ్యంతరాలు చెప్పడంతోపాటు పలు సీట్లలో కొత్త పేర్లను ప్రతిపాదించడంతో ఇతర స్థానాల్లో అభ్యర్థుల ఖరారు పెండింగ్‌లో పడినట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి.

పెండింగ్‌లోని సీట్లు ఇవీ..
ఆదిలాబాద్, పెద్దపల్లి, మెదక్, మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం

పలు సీట్లపై పీటముడి

- ఆదిలాబాద్ సీటు కోసం సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావుతోపాటు రమేశ్ రాథోడ్ పేరును, టికెట్ ఇస్తామంటే పార్టీ చేరేందుకు సిద్ధమని సంకేతాలు ఇచ్చిన మాజీ ఎంపీ గోడం నగేశ్ పేరును బీజేపీ పెద్దలు పరిశీలించినట్టు తెలిసింది. ఈ లోక్‌సభ స్థానం పరిధిలోని ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలు సోయం బాపురావు అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్ సీటును పెండింగ్ పెట్టారని పార్టీ నాయకులు చెప్తున్నారు.
- మహబూబ్‌నగర్ నుంచి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పేరు ఖరా రైనా.. మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి కూడా ఇక్కడ పోటీకి గట్టిగా ప్రయత్నిస్తుండటంతో పీటముడి పడినట్టు సమాచారం.
- మెదక్ నుంచి పోటీకి మాజీ ఎమ్మెల్యే ఎం.రఘునందన్‌రావు వైపు జాతీయ నాయకత్వం కొంత మొగ్గినా.. ఒకరిద్దరు రాష్ట్ర నేతలు అంజిరెడ్డి పేరును ముందుకు తెచ్చినట్టు తెలిసింది.
- పెద్దపల్లి, వరంగల్ ఎంపీ టికెట్లకు హామీ ఇస్తే బీజేపీలో చేరేందుకు ఇద్దరు బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యేలు సిద్ధమైనట్టు పార్టీవర్గాలు చెప్తున్నాయి.
- ఇక నల్లగొండలో పోటీకోసం రెడ్డి సామాజికవర్గానికి చెందిన ఓ బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే.. మహబూబాబాద్ కోసం ఓ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది.
- పెండింగ్‌లో ఉన్న ఎనిమిది సీట్లకుగాను రెండో జాబితాలో మరో మూడు, నాలుగు పేర్లను ప్రకటిస్తారని.. మిగతా వాటికి చివర్లో ఖరారు చేయనున్నారని బీజేపీ నేతలు చెప్తున్నారు.

'కోడ్' పేరుతో గ్యారంటీలను అటకెక్కించనుంది

ప్రజాహిత యాత్రలో కాంగ్రెస్‌పై ఎంపీ బండి సంజయ్ విమర్శలు



టికెట్‌రావడంతో జమ్మికుంటలో సంజయ్‌ను ఎత్తుకుని నినాదాలు చేస్తున్న కార్యకర్తలు

హుజూరాబాద్: 'మరో 10 రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాబోతోంది. ఆరు గ్యారంటీలు అటకెక్కబోతున్నాయి. మేం హామీలను అమలు చేయాలనుకున్నం.. కానీ ఎలక్షన్ కోడ్ వచ్చింది.. ఎన్నికలైపోంగనే అమలు చేస్తమని కాంగ్రెస్ నేతలు కాకమ్మ కథలు చెప్పబోతున్నరు'అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట, హుజూరాబాద్ మండలాల్లో శనివారం ఆయన ప్రజాహిత యాత్ర కొనసాగింది. జమ్మికుంట చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో సంజయ్ మాట్లాడారు. తమ పాలనలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్‌ఎస్ నేతలు కాంగ్రెస్‌తో కుమ్మక్కై 6 గ్యారంటీలపై నోరు మెదపడటం లేదని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే మోదీ మళ్లీ ప్రధాని కాబోతున్నారని గర్వంగా చెబుతున్నామని, మరి కాంగ్రెస్ గెలిస్తే ప్రధాని ఎవరో ప్రకటించే దమ్ముందా? అని ప్రశ్నించారు. కేసీఆర్ అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఇప్పుడు 80 రోజులు పూర్తయినా అవి అమలు కాలేదని విమర్శించారు. ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని, గ్యాస్ కనెక్షన్ మహిళల పేరిట ఉంటేనే గ్యారంటీలు అంటూ ముడిపెట్టడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. కాగా, సంజయ్‌ను ఎంపీ అభ్యర్థిగా బీజేపీ ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాల్లో సంబురాలు చేసుకున్నాయి.

ముగిసిన బీజేపీ విజయ సంకల్ప యాత్రలు

- ఐదు క్లస్టర్లుగా 17 ఎంపీ స్థానాల పరిధిలో యాత్రలు పూర్తి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని 17 ఎంపీ సీట్ల పరిధిలో బీజేపీ చేపట్టిన 'విజయ సంకల్ప రథ (బస్సు) యాత్రలు శనివారంతో ముగిశాయి. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పార్టీ అభ్యర్థులను ప్రకటించడానికి పూర్వమే.. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ల కంటే ముందుగానే బీజేపీ తొలివిడత ప్రచారాన్ని ముగించింది. 17 ఎంపీ స్థానాల పరిధిలో ఐదు విభాగాలుగా.. కొమురం భీం క్లస్టర్, శ్రీరాజరాజేశ్వర క్లస్టర్, భాగ్యలక్ష్మి క్లస్టర్, కాకతీయ-భద్రకాళి క్లస్టర్, కృష్ణమ్మ క్లస్టర్ల వారీగా రాష్ట్రవ్యాప్తంగా విజయ సంకల్ప యాత్రలు జరిగాయి. జాతీయ నాయకులు, కేంద్రమంత్రులు, బీజేపీ ముఖ్యమంత్రులు, అనేక మంది నాయకులు యాత్రల్లో పాల్గొన్నారు. గత పదేళ్లలో కేంద్రం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ యాత్ర ల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారని చెప్పారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ కోసం ప్రజల అభిప్రాయాలు సేకరించినట్టు తెలిపారు. శుక్రవారం కృష్ణమ్మ క్లస్టర్ ముగింపు యాత్రకు ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేశ్ పాఠక్ హాజరై రోడ్ షోలో పాల్గొన్నారు. శనివారం రాత్రి భాగ్య లక్ష్మి క్లస్టర్ యాత్ర ముగింపు కార్యక్రమంలో అంబర్‌పేట నియోజకవర్గంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

మేనిఫెస్టో కోసం ప్రజల వద్దకు

- అభిప్రాయ సేకరణ జరపనున్న బీజేపీ
- 'వికసిత్ భారత్ మోదీ కీ గ్యారంటీ' ప్రారంభించిన కిషన్‌రెడ్డి
- 'మరోసారి మన మోదీ సర్కార్' పోస్టర్ విడుదల
- డిజిటల్ క్యాంపెయిన్ ప్రారంభం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కిషన్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాల్సిన అంశాలపై వికసిత్ భారత్ సంకల్ప పత్రం పేరిట ప్రజల నుంచి సలహాలు, సూచనల స్వీకరణకు బీజేపీ జాతీయ నాయకత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేలా 'వికసి త్ భారత్ మోదీ కీ గ్యారంటీ' పేరుతో చేపట్టిన కార్యక్రమాన్ని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రారంభించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఇతర నాయకులతో కలిసి 'మరో సారి మన మోదీ సర్కార్ ' పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. రిమోట్ నొక్కి డిజిటల్ క్యాంపెయిన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

అభిప్రాయాలు నేరుగా ప్రధానికి..


వివిధ రూపాల్లో ప్రజల అభిప్రాయాలను సేకరించి వాటిని నేరుగా ప్రధాని మోదీకి తెలియజేసేలా ఏర్పాట్లు చేసినట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. వివిధ గ్రూపులతో సమావేశాలు (మిలన్, సంవాద్), ఇంటింటికీ వెళ్లడం, సోషల్ మీడియా (వాట్సాప్), ప్రచార, ప్రసార ((ప్రింట్, ఎల్రక్టానిక్ మీడియా) తదితర రూపాల్లో అభిప్రాయ సేకరణ జరపనున్నట్టు చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో సూచనల పెట్టె (సజెషన్స్ బాక్సులు) ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వివిధ గ్రూపులతో సమావేశాలకు సంబంధించి.. పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో మార్చి 15 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు.

శక్తికి తగ్గట్టుగా విరాళాలివ్వండి

ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు, స్వయం సహాయక బృందాలు, రైతులు, సహకార సంఘాలు, కార్మికులు, జాతీయ అవార్డుల విజేతలు, క్రీడాకారులు, వ్యాపారవేత్తలు, పాత్రికేయులు తదితరుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని కిషన్‌రెడ్డి వివరించారు. కళాకారులు, వ్యాపారులు, ఉద్యోగులు, అన్ని రకాల చేతి వృత్తుల కళాకారులు, సఫాయి కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, పూజారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, దళిత సంఘాల నాయకులు, సోషల్ మీడియాను ప్రభావితం చేసేవారు.. ఇలా అన్ని వర్గాల ఇంటింటికీ వెళ్లి అభిప్రాయాలు సేకరిస్తామన్నారు. 'ప్రజలతో నడిచే పార్టీ బీజేపీ కోసం ప్రజల శక్తికి తగ్గట్లుగా ఆర్థిక సాయం చేయాలని అన్ని వర్గాల ప్రజలను కోరుతున్నాం. నమో యాప్ ద్వారానే పార్టీకి ఆర్థిక సాయం చేయాలి..'అని విజ్ఞప్తి చేశారు. ఈ యాప్ ద్వారా తాను స్వయంగా పార్టీకి విరాళం పంపారు.

ఆరు నెలల్లో నేనే ఎమ్మెల్యే

- మాజీ ఎమ్మెల్యే షిండే
- కాకుంటే జైలుకూడు తినిపిస్తా.. ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు
- ఎమ్మెల్యే.. మాజీ ఎమ్మెల్యేల మాటల యుద్ధం



షిండే



లక్ష్మీకాంతరావు

నిజాంసాగర్ (జుక్కల్): కామారెడ్డి జిల్లా జుక్కల్ శాసన సభ్యుడు తోట లక్ష్మీకాంతరావు.. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పరస్పరం చేసుకుంటున్న సవాళ్లు.. ప్ర తిసవాళ్లు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. తోట లక్ష్మీకాంతరావు దళితుడు కాదని, బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని, ఈ మేరకు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశానని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ప్రకటించారు. ఆరు నెలల్లో తాను ఎమ్మెల్యేను అవుతానని ఆయన స్పష్టం చేశారు. దీనికి లక్ష్మీకాంతరావు స్పందిస్తూ.. హన్మంత్ ఆరు నెలల్లో అంటే సెప్టెంబర్ 28లోపు ఎమ్మెల్యే కాకపోతే ఆయన బట్టలూడగొట్టి నియోజకవర్గంలో తిప్పుతానన్నారు. ఖిల్లా జైలుకు పంపి, జైలు కూడు తినిపించడం ఖాయమని ఘాటు విమర్శ చేశారు.

ట్యాంక్ బండ్‌పై మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తాం



ఉమ్మడి ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో శ్రీధర్‌బాబు,గుత్తా, చాడ ,దీపాదాస్ మున్షీ, పొంగులేటి, గడ్డం ప్రసాద్, జీవన్‌రెడ్డి తదితరులు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు
- హాజరైన మంత్రులు, కాంగ్రెస్ నేతలు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర మహనీయుల విగ్రహాలను ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహనీయుల చరిత్రను కాపాడుకునే బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ విషయంపై మంత్రిమండలిలో చర్చించి, ప్రకటన చేస్తామని వెల్లడించారు. శనివారం రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మంథని నియోజకవర్గానికి ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. పీవీ నరసింహారావు, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి వంటి ఎంతో మంది అగ్ర నాయకులతో కలిసి శ్రీపాదరావు పనిచేశారని గుర్తుచేశారు. స్పీకర్‌గా శ్రీపాదరావు ఎంతో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారని కొనియాడారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీపాదరావు, ఆయన కుమారుడు శ్రీధర్‌బాబుతో కలసి పనిచేసిన వ్యక్తిగా ఎంతో సంతోషంగా ఉందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తన తండ్రి శ్రీపాదరావు ఆశయాలను నెరవేర్చేందుకు రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ఆయన జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలు రంగాలలో సేవలందిస్తున్నవారికి అవార్డులను అందజేశారు. శ్రీపాదరావుపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, రాజ్‌ఠాకూర్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, సీపీఐ నేత చాడ వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌లతో పాటు శ్రీపాదరావు కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ప్రాంగణంలో | శ్రీపాదరావు జయంతి వేడుకలు

సాక్షి, హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను శనివారం అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దివంగత శ్రీపాదరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. శ్రీపాదరావు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారని గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. న్యాయవాదిగా కొనసాగుతూ, సన్నిహితుల కోరిక మేరకు సర్పంచ్‌గా రాజకీయ ప్రవేశం చేసిన శ్రీపాదరావు.. తర్వాతి కాలంలో సమితి అధ్యక్షునిగా, భూ తనఖా బ్యాంకు చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా సేవలు అందించారన్నారు. మంథని నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన శ్రీపాదరావు తన అనుభవంతో శాసనసభ స్పీకర్‌గా రాణించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్, బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు రేవూరు ప్రకాశ్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, మనోహర్‌రెడ్డి, నాగరాజు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు పాల్గొన్నారు.డీజీపీ రవిగుప్తా కూడా తమ కార్యాలయంలో శ్రీపాదరావుకు నివాళులర్పించారు. అలాగే, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలోనూ కార్పొరేషన్ ఎండీ ఎం. రమేశ్, కార్పొరేషన్ ఇంజనీరింగ్, ఇతర విభాగాల సిబ్బంది శ్రీపాదరావుకు నివాళులు అర్పించారు.

7న పాతబస్తీలో మెట్రోరైలు పనులకు సీఎం శంకుస్థాపన

బీజేపీకి ముస్లిం, దళితులే టార్గెట్

- హిందూత్వ ఎజెండాతో రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం
- మరోసారి బీజేపీ గద్దెనెక్కకుండా అడ్డుకుంటాం
- ఏఐఎంఐఎం 66వ ఆవిర్భావ దినోత్సవంలో అసదుద్దీన్ ఒవైసీ



పార్టీ ఆవిర్భావ సభలో మాట్లాడుతున్న అసదుద్దీన్

సాక్షి, హైదరాబాద్: పాతబస్తీలో మెట్రో రైలు పనులకు ఈ నెల 7న ఫలక్‌నుమాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వెల్లడించారు. దేశంలో ముస్లింలతో పాటు దళిత సామాజిక వర్గాలను టార్గెట్ చేసి నల్లచట్టాలను ప్రయోగించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఏఐఎంఐఎం కేంద్ర కార్యాలయమైన హైదరాబాద్ దారుస్సలాం మైదానంలో శనివారం జరిగిన పార్టీ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే ముస్లిం, దళితులపై ఉక్కుపాదం మోపుతుందని, సీఏఏ చట్టం ఎన్పీఆర్, ఎన్ఆర్‌సీలో ఇమిడి ఉందని పేర్కొన్నారు. మరోమారు బీజేపీ గద్దెనెక్కకుండా అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో నిరుద్యోగం పెరిగి పోయిందని. హిందూత్వ ఎజెండా తప్ప అభివృద్ధి లేదన్నారు. దేశంలో మత చిచ్చుతో రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్‌లో బీజేపీ పాగావేయాలన్నది ఆ పార్టీ పగటి కలేనని ఒవైసీ ఎద్దేవా చేశారు. బీజేపీకి దమ్ముంటే ఇక్కడి నుంచి పోటీ చేయాలని మోదీకి సవాల్ విసిరారు. సభలో పార్టీ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీతోపాటు పార్టీ శాసనసభ్యులు,ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు 'లోకల్' పోరుకు | నేడు నోటిఫికేషన్

స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీకి జరగనున్న ఉప ఎన్నిక

- నేటి నుంచి 11 వరకు నామినేషన్లు, 28న పోలింగ్
- కసిరెడ్డి నారాయణరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన పదవి



పాలమూరు పట్టణం

సాక్షి, హైదరాబాద్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల కోటాలోని ఓ ఎమ్మెల్సీ స్థానం ఉప ఎన్నికకు సంబంధించి ఆదివారం నోటిఫికేషన్ వెలువడనుంది. ఆదివారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనుండగా, ఈ నెల 28న పోలింగ్ జరగనుంది. 2022 జనవరిలో ఈ స్థానం నుంచి బీఆర్‌ఎస్ తరఫున ఎమ్మెల్సీగా ఎన్నికైన కసిరెడ్డి నారాయణరెడ్డి ఆరేళ్ల పదవీ కాలం 2028 జనవరిలో ముగియాల్సి ఉంది. అయితే గత ఏడాది చివర్లో కాంగ్రెస్ పార్టీలో చేరిన కసిరెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో సుమారు నాలుగేళ్ల కాలానికి ఉప ఎన్నిక జరగనుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో స్థానిక సంస్థల కోటాలో రెండు ఎమ్మెల్సీ పదవులు ఉండగా, మరో స్థానానికి కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

బీఆర్‌ఎస్‌దే ఆధిపత్యం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జిల్లా, మండల పరిషత్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు శాసన మండలి స్థానిక సంస్థల కోటా ఎన్నికలో ఓటర్లుగా పరిగణించబడతారు. జిల్లాలో మొత్తం 1,450 మంది స్థానిక సంస్థల ప్రతినిధులు ఉండగా, వీరిలో మెజారిటీ ఓటర్లు బీఆర్‌ఎస్‌కు చెందిన వారే ఉన్నారు. దీంతో తమకు అవకాశం ఇవ్వాలంటూ పలువురు కొత్త ఆశావహులతో పాటు తాజా మాజీ ఎమ్మెల్యేలు కొందరు పార్టీ అధినేత కేసీఆర్‌ను కోరుతున్నారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో జరుగుతున్న ఎన్నికను అధికార కాంగ్రెస్ సీరియస్‌గా తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో రెండు పార్టీల నుంచి ఎవరు బరిలోకి దిగుతారనే ఆసక్తి నెలకొంది.

క్లుప్తంగా...

గృహజ్యోతి అర్హులు ఆందోళన చెందొద్దు

ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి



హుజూరాబాద్‌లో జీరో బిల్ అందజేస్తున్న వరుణ్‌రెడ్డి, తదితరులు

హుజూరాబాద్: గృహజ్యోతి పథకంలో అర్హులైన విద్యుత్ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి పేర్కొన్నారు. హుజూరాబాద్‌లో అర్హులైన విద్యుత్ వినియోగదారులకు శనివారం జీరో బిల్లులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గృహజ్యోతి పథకానికి అర్హులై.. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోకుంటే..తమ పరిధిలోని ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో విద్యుత్ కనెక్షన్ నంబర్, తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డుతో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. అర్హులకు జీరోబిల్ వర్తింపజేస్తామని తెలిపారు. దరఖాస్తు పెండింగ్‌లో ఉంటే పరిశీలన పూర్తయ్యే వరకు బిల్లు వసూలు చేయబోరని స్పష్టం చేశారు. డివిజినల్ ఇంజనీర్లు అనిల్ కుమార్, లక్ష్మారెడ్డి, అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్ శ్రీనివాస్, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేడిగడ్డకు చీఫ్ ఇంజనీర్ కేసీఆర్‌ను ఎందుకు తీసుకెళ్లలేదు?

కేటీఆర్‌కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్న



సాక్షి, హైదరాబాద్: 'ఏ మొహం పెట్టుకుని మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు వెళ్లారు?. ప్రాజెక్టు కట్టిన చీఫ్ ఇంజనీర్ కేసీఆర్‌ను ఎందుకు వెంటబెట్టుకుని తీసుకెళ్లలేదు?..' అని మాజీ మంత్రి కేటీఆర్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిలదీశారు. ఆయన శనివారం పార్టీ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కేటీఆర్ రెండు నిమిషాలు కూడా ఎందుకు లేరని?.. కూలిన మేడిగడ్డ దగ్గర ఫొటో దిగి ట్విట్టర్‌లో ఎందుకు పెట్టలేదని? ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మేడిగడ్డ సందర్శనను ప్రజలు వినోదంలా చూశారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్‌రెడ్డి ఎద్దేవా చేశారు. 60 మంది జోకర్లు విహారయాత్రకు వెళ్లినట్లుందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ చేసిన అవినీతిని కక్కిస్తామని స్పష్టం చేశారు.

గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- ఈనెలలో దుబాయ్‌లో బహిరంగ సభకు హాజరుకండి
- సీఎంకు టీపీసీసీ ఎన్నారై సెల్ విజ్ఞప్తి

సాక్షి, హైదరాబాద్: గల్ఫ్ దేశాల్లో తెలంగాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టీపీసీసీ ఎన్ఆర్ఐ విభాగం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మార్చిలో దుబాయ్‌లో నిర్వహించే బహిరంగసభలో సీఎం రేవంత్ పాల్గొనాలని కోరారు. గల్ఫ్‌దేశాల్లో మరణించిన తెలంగాణ వారికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చేలా ప్రభుత్వం జీవో తీసుకుని రావాలని, ఎన్నారైలకు సంక్షేమబోర్డు ఏర్పాటు, విదేశాల్లో వలస కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు చేయాలని శనివారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), ఒమన్, బహ్రెయిన్, ఖతార్, కువైట్ వంటి ఆరు గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ) దేశాల్లో దాదాపు 15 లక్షలమంది తెలంగాణ వలసదారులు నివసిస్తున్నారని వారి కుటుంబ సభ్యులలో కనీసం ముగ్గురిని ప్రభావితం చేయగలిగితే రాష్ట్రంలో 45 లక్షల మంది వ్యక్తులు ప్రభావితం అవుతారని తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, వినోద్‌కుమార్, మందా భీంరెడ్డి, సింగిరెడ్డి నరేందర్‌రెడ్డి తదితరులతో కూడిన టీపీసీసీ ఎన్నారై విభాగం ఇటీవల గల్ఫ్ దేశాల్లో పర్యటించి వారి సమస్యలను సీఎంకు వివరించింది.

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లపై 'ఫీఫో' తొలగింపు

- తక్షణ ఉత్తర్వులకు సీఎండీ ఆదేశాలు
- సీఎండీకి వినతిపత్రం సమర్పించిన గుత్తే దారుల సంఘం

సాక్షి,హైదరాబాద్: వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లపై కొనసాగుతున్న ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ (ఫీఫో)ను తొలగిస్తున్నట్లు టీఎస్ఎస్‌పీడీసీఎల్‌సీ సీఎండీ ముషారఫ్ ఫారుఖీ ప్రకటించారు. తెలంగాణ విద్యుత్ గుత్తేదారుల సంఘం శనివారం సాయంత్రం కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీని కలిసి వినతిపత్రం సమర్పించింది. వ్యవసాయ కనెక్షన్లపై ఫీఫోను తొలగించడంతోపాటు డీఈ పరిధిలో రూ.50 వేల పరిధిని రూ.లక్ష రూపాయల వరకు పెంచాలని, ఎల్‌సీ ఇవ్వకపోవడంతో కాంట్రాక్టు పనులు ఆలస్యమవుతున్నాయని, వర్క్ అగ్రిమెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముషారఫ్ ఇందుకు సంబంధించి తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సీఎండీని కలిసిన వారిలో సంఘం ప్రధాన కార్యదర్శి యస్.కె. మాజిద్, ఆసీఫ్, పర్వతాలు, బి.ఇషాకి, కె.యాదయ్య, సత్తిరెడ్డి ఉన్నారు.

అంగన్‌వాడీల్లో బయోమెట్రిక్, సీసీ కెమెరాలు

- నిధులు పక్కదారి పట్టకుండా చర్యలు: సీఎం రేవంత్‌రెడ్డి
- అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణం
- ఆరేళ్లలోపు పిల్లలకు వాటిలో ప్రీప్రైమరీ విద్య అందించేలా ఏర్పాట్లు
- మహిళా, శిశు సంక్షేమ శాఖపై సీఎం సమీక్ష



సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరు చేపట్టాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఉండేలా చూడాలని, అవసరమైనచోట కొత్త భవనాలను నిర్మించాలని సూచించారు. శనివారం సచివాలయంలో మహిళాభివృద్ధి, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలపై సీఎం సమీక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం చెప్పారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని 35వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అంగన్‌వాడీల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

'ఉపాధి హామీ' లింకేజీతో సొంత భవనాలు

రాష్ట్రంలో 12,315 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయని, వాటికి శాశ్వత ప్రాతిపదికన సొంత భవనాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఉపాధి హామీ పథకం నిధులను జోడించి మొదటి ప్రాధాన్యతగా అంగన్‌వాడీ భవన నిర్మాణాలు చేపట్టాలన్నారు. రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా ఒకేలా అంగన్‌వాడీ కేంద్రాల బ్రాండింగ్ ఉండాలని.. ఇందుకోసం ప్రత్యేక డిజైన్ రూపొందించాలని సూచించారు. అవసరమైతే ఆరేళ్ల లోపు చిన్నారులకు ప్రీప్రైమరీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే అందించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు.

ఆరు నెలలకోసారి వారోత్సవాలు..

మహిళా శిశుసంక్షేమ శాఖ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆరు నెలలకోసారి ప్రత్యేక వారోత్సవాలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఇక దివ్యాంగులకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను పక్కాగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో మరిన్ని వృద్ధాశ్రమాల ఏర్పాటుకు కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. సమీక్షలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, సీఎస్ శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి మల్లారెడ్డి | అధీనంలోని స్థలం స్వాధీనం

- గుండ్లపోచంపల్లి హెచ్ఎండీఏ లే అవుట్‌లో రోడ్డు ధ్వంసం
- 10 గుంటల స్థలంపై గతంలో రేవంత్‌రెడ్డి ఫిర్యాదు
- తాజాగా కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో కలెక్టర్ చర్యలు
- కంటోన్మెంట్‌లోని అక్రమ నిర్మాణాల కూల్చివేతకు బోర్డు నోటీసులు



అక్రమంగా వేసిన రోడ్డును తొలగించి స్వాధీనం చేసుకుంటున్న మున్సిపల్ అధికారులు

మేడ్చల్ రూరల్/కంటోన్మెంట్: హైదరాబాద్ శివారు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కమలానగర్ హెచ్ఎండీఏ లే అవుట్‌లో మాజీమంత్రి, ప్రస్తుత మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అధీనంలో ఉన్న 10 గుంటల (2,500 గజాలు) స్థలాన్ని (సర్వే నంబర్ 388 పార్ట్, 523, 524 పార్ట్‌లు) మున్సిపల్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఆ స్థలంలో వేసిన రోడ్డును ధ్వంసం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మల్లారెడ్డి మంత్రిగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని 10 గుంటల స్థలాన్ని కబ్జా చేశారని, తన కళాశాలలకు వెళ్లేందుకు రోడ్డు ఏర్పాటు చేశారని పేర్కొంటూ ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి ఎంపీగా ఉన్న సమయంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి ఆ ఫిర్యాదు పెండింగ్‌లోనే ఉంది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇటీవల కాంగ్రెస్ నాయకులు కొందరు.. మల్లారెడ్డి లే అవుట్ స్థలాన్ని కబ్జాచేసి రోడ్డు వేసుకున్నారంటూ ఫిర్యాదు చేశారు. గతంలో రేవంత్‌రెడ్డి చేసిన ఫిర్యాదు పత్రాన్ని తమ ఫిర్యాదుకు జత చేశారు. దీంతో స్పందించిన ప్రభుత్వం కబ్జాపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. కలెక్టర్ ఆదేశాలతో శనివారం ఉదయం మున్సిపల్ కమిషనర్ రాములు, అధికారులు సదరు స్థలంలో రోడ్డును ధ్వంసం చేసి, స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 10 గుంటల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాములు తెలిపారు.

మల్లారెడ్డి గార్డెన్స్‌కు నోటీసులు

మరోవైపు మల్లారెడ్డి కుటుంబం అధీనంలో ఉన్న మల్లారెడ్డి గార్డెన్స్ ఆవరణలోని అక్రమ నిర్మాణాల కూల్చివేతకు కంటోన్మెంట్ బోర్డు అధికారులు ఇటీవల నోటీసులు (కంటోన్మెంట్స్ యాక్ట్ -2006, సెక్షన్ 320 ప్రకారం) జారీ చేశారు. దీంతో ఏ క్షణమైనా అధికారులు కూల్చివేతలు చేపట్టే అవకాశం ఉంది. వివరాలు ఇలా ఉన్నాయి. కంటోన్మెంట్ పరిధిలో పూర్తిగా రక్షణ శాఖ ఆధీనంలో ఉండే ఓల్డ్ గ్రాంట్ బంగళాలు (ఓజీబీ) 100కు పైగా ఉన్నాయి. ఇవి హోల్డర్ ఆఫ్ ఆక్యుపెన్సీ రైట్ (హెచ్ఓఆర్) కింద కేటాయించిన వారి పేరిట ఉంటాయి. అయితే ఈ బంగళాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఇతరులకు విక్రయించకూడదు. చుట్టుపక్కల స్థలాల్లో నూతన నిర్మాణాలు చేపట్టకూడదు. కమర్షియల్‌గా మార్చకూడదు లాంటి పలు కఠిన నిబంధనలు ఉన్నాయి. అయితే కొన్ని బంగళాల్లో కొందరు అనధికారికంగా నివాసం ఉంటున్నారు. అంతేగాకుండా నిబంధనలు ఉల్లంఘించారు. దీంతో 2007లో బోర్డు అధికారులు 42 బంగళాల్లో ఉంటున్నవారికి నోటీసులు జారీ చేశారు. దీనిపై కోర్టు స్టే ఇచ్చింది. అయితే 2013-2017 మధ్య కాలంలో 20కి పైగా బంగళా స్థలాల్లో అక్రమ నిర్మాణాలను బోర్డు అధికారులు కూల్చివేశారు. కొన్నింటిని స్వాధీనం చేసుకున్నారు. మల్లారెడ్డి గార్డెన్స్ సైతం నాటి కూల్చివేతల జాబితాలో ఉన్నప్పటికీ, వివిధ కారణాల వల్ల కూల్చివేతలు నిలిచిపోయాయి. తాజాగా హైకోర్టు స్టే ఎత్తివేయడంతో కూల్చివేతలకు రంగం సిద్ధం చేసిన బోర్డు అధికారులు నోటీసులు జారీ చేశారు. జీఎల్ఆర్ సర్వే నంబర్ 537లోని 7.80 ఎకరాల్లో విస్తరించిన ఓజీబీ స్థలంలో మల్లారెడ్డి గార్డెన్స్, చందన గార్డెన్స్, సీఎంఆర్ హైస్కూల్, సీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ కొనసాగుతున్నాయి.

ఎల్ అండ్ టీ ససేమిరా!

▶ మొదటి పేజీ తరువాయి

నిర్వహించనున్నట్లు తెలిసింది.

నెలరోజుల విశ్లేషణతో నివేదిక సిద్ధం!

గతేడాది అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన 7వ బ్లాక్ కుంగిపోయిన విషయం తెలిసిందే. కాగా నిపుణులు బ్యారేజీని పరిశీలించి కుంగిపోవడానికి కారణమైన సాంకేతిక లోపాలను గుర్తించడానికి ఈఆర్టీ, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ (జీపీఆర్) వంటి జియోఫిజికల్, జియోలాజికల్ పరీక్షలు నిర్వహించాలని సిఫారసు చేశారు. ఈ పరీక్షల ద్వారా లోపాలు, అలాగే బ్యారేజీలోని అన్ని విభాగాల పటిష్టతను పరిశీలించిన తర్వాతే మరమ్మతులు, పునరుద్ధరణ, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. దీంతో నవీ ముంబైకి చెందిన 'డైనసోర్ కాంక్రీట్ ట్రీట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్'అనే సంస్థ ఆధ్వర్యంలో 7వ బ్లాక్ ర్యాఫ్ట్ (పునాది)తో పాటు దాని దిగువన ఉన్న సెకెంట్ పైల్స్ (పునాది కింద స్తంభాలు) స్థితిగతులను తెలుసుకోవడానికి జనవరి 4 నుంచి 9 వరకు ఈఆర్టీ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా వచ్చిన సమాచారాన్ని దాదాపు నెల రోజుల పాటు విశ్లేషించి గత నెల రెండో వారం నాటికి నివేదికను సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈఆర్టీ టెస్ట్ అంటే భూగర్భంలోని కాంక్రీట్ నిర్మాణాలను 'ఎక్స్‌రే'తీసి ఆ చిత్రాలను విశ్లేషించడమేనని నీటిపారుదల శాఖ ఉన్నతస్థాయి వర్గాలు పేర్కొంటున్నాయి.

కొంప ముంచిన సెకెంట్ పైల్స్ లోపాలు?

వాస్తవానికి శాఖలోని కొందరు కీలక అధికారులకు అనధికారికంగా ముసాయిదా ఈఆర్టీ నివేదిక అందింది. నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ అధికారికంగా ఇవ్వనందున రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించలేదని సమాచారం. కాగా నిర్మాణ లోపంతో సెకెంట్ పైల్స్ మధ్య ఏర్పడిన ఖాళీలతోనే బ్యారేజీ పునాదుల కింద నుంచి ఇసుక కొట్టుకుపోయి భారీ బుంగ ఏర్పడి 7వ బ్లాక్ కుంగినట్టుగా నిర్ధారణకు వచ్చారనే చర్చ జరుగుతోంది. భూగర్భంలో సెకెంట్ పైల్స్‌ను నిటారుగా ఏర్పాటు చేయాల్సి ఉండగా, వక్రంగా పాతిపెట్టడంతో వాటి జాయింట్ల వద్ద ఖాళీలు ఏర్పడినట్లు కొందరు అధికారులు తెలిపారు.

ఇతర బ్లాకులకు ఆగిన టెస్టులు

మేడిగడ్డ బ్యారేజీకి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాన్ని దారిమళ్లించడం కోసం కాఫర్ డ్యామ్ నిర్మిస్తున్నారు. దీని ద్వారా బ్యారేజీలోని 6, 7, 8 బ్లాకులకు వరద ప్రవాహం చేరకుండా ఏర్పాట్లు చేశారు. కాఫర్ డ్యామ్ నిర్మాణం కొలిక్కి వచ్చాక బ్యారేజీలోని 1-8 బ్లాకులకు ఈఆర్టీ, జీపీఆర్ టెస్టులు నిర్వహించేందుకు ఎల్ అండ్ టీ కసరత్తు చేసింది. జీపీఆర్ టెస్ట్‌ల నిర్వహణను న్యూఢిల్లీలోని పార్సన్ ఓవర్సీస్‌కు అప్పగించింది. అయితే ఎగువన ఉన్న అన్నారం బ్యారేజీకి మళ్లీ బుంగలు ఏర్పడడంతో బ్యారేజీని ఖాళీ చేసేందుకు కిందికి నీటిని విడుదల చేశారు. 20 వేల క్యూసెక్కుల వరద రావడంతో మేడిగడ్డ కాఫర్ డ్యామ్‌తో పాటు 6, 7, 8 బ్లాకుల పునాదుల వద్దకు భారీగా నీళ్లు వచ్చి చేరాయి. తమకు చెప్పకుండా వరదను విడుదల చేయడంతో 15 రోజుల పాటు చేసిన పనులు వృథా అయ్యాయని ఎల్ అండ్ టీ ఆరోపించింది. టెస్టులను ప్రస్తుతానికి నిలిపి వేశామని, దీనికి తాము బాధ్యులం కామని పేర్కొంటూ ఇటీవల ప్రభుత్వానికి లేఖ రాసింది. మరోవైపు తాము సొంత డబ్బులతో ఎలాంటి పనులూ చేపట్టబోమని సంస్థ పలు లేఖల ద్వారా స్పష్టం చేస్తోంది. ఇందుకోసం ప్రత్యేక ఒప్పందం చేసుకోవాలని అంటోంది. అలాగే బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ పనులు పూర్తయ్యాయని ధ్రువీకరిస్తూ సర్టిఫికెట్ జారీ చేయాలని, చివరి బిల్లుతో పాటు డిపాజిట్లు కలిపి మొత్తం రూ.456.07 కోట్లు విడుదల చేయాలని కూడా కోరుతూ మరో లేఖ రాసింది.

నిజామాబాద్ పీఎఫ్‌ఐ కేసులో మరో అరెస్టు



సలీం

సాక్షి, హైదరాబాద్/జగిత్యాల క్రైం: పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్‌ఐ) నిజామాబాద్ కేసులో ఎన్ఐఏ అధికారులు మరో కీలక నిందితుడిని శనివారం అరెస్టు చేశారు. పీఎఫ్ఐ నార్త్ తెలంగాణ స్టేట్ సెక్రటరీగా పనిచేసిన జగిత్యాల జిల్లావాసి అబ్దుల్ సలీంను ఏపీలోని కడప జిల్లా మైదుకూరులో అదుపులోకి తీసుకున్నారు. అబ్దుల్ సలీంను పట్టిస్తే రూ.2 లక్షల నగదు బహుమతి ఇస్తామని ఎన్ఐఏ గతంలో ప్రకటించింది. అబ్దుల్ సలీం పట్టుబడటంతో ఈ కేసులో అరెస్టుల సంఖ్య 15కు చేరిందని ఎన్ఐఏ శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. దేశాన్ని 2047లోగా ఇస్లామిక్ దేశంగా మార్చాలన్న లక్ష్యంతో పీఎఫ్ఐని స్థాపించి దేశవ్యాప్తంగా ముస్లిం యువత హింసాత్మక ఘటనలకు పాల్పడేలా శిక్షణ ఇస్తున్నారు. ఈ సంస్థకు సంబంధించి తొలిసారిగా 2022 జూలైలో నిజామాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దేశవ్యాప్తంగా ఈ నెట్‌వర్క్ విస్తరించి ఉండటం, ముస్లిం యువతకు శిక్షణ కొనసాగుతుండటంపై ఎన్ఐఏ అదే ఏడాది ఆగస్టులో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. ఇప్పటికే ఈ కేసులో 2022 డిసెంబర్‌లో నమోదు చేసిన చార్జిషీట్‌లో అబ్దుల్ సలీం సహా మొత్తం 11 మంది నిందితుల పేర్లు చేర్చింది. ఆ తర్వాత 2023 మార్చిలో వేసిన అనుబంధ చార్జిషీట్‌లో మరో ఐదుగురు నిందితులను, డిసెంబర్‌లో వేసిన ఇంకో చార్జిషీట్‌లో మరో నిందితుడిని పేర్కొంది.

బీఆర్ఎస్ స్కైవేల కల నెరవేరింది

- కేంద్రం అనుమతిపై కేటీఆర్ హర్షం
- ప్రభుత్వం వెంటనే వీటి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి
- తాము జరిపిన నిరంతర సంప్రదింపులు ఫలితాన్నిచ్చాయని వెల్లడి



సాక్షి, హైదరాబాద్: రక్షణ శాఖ ఎలివేటెడ్ స్కైవేల నిర్మాణానికి పచ్చజెండా ఊపడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కల నెరవేరిందని, దశాబ్దాల సమస్యకు పరిష్కారం లభించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇక ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే వీటి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటి వల్ల హైదరాబాద్ నలుదిశలా విస్తరించేందుకు, ప్రగతిపథంలో దూసుకుపోవడానికి మార్గం సుగమం అయ్యిందని తెలిపారు. వీటి కోసం రక్షణ శాఖ భూములు కేటాయించాలని కోరుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గత పదేళ్ల కాలంగా అనేకమార్లు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. గత జూలై 31వ తేదీన రాష్ట్ర మంత్రివర్గం చేసిన తీర్మానానికి అనుగుణంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్-కరీంనగర్, హైదరాబాద్-నాగ్‌పూర్ జాతీయ రహదారులకు సంబంధించిన ఎలివేటెడ్ స్కైవేల నిర్మాణంతో ఇంతకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. వాస్తవానికి గతంలోనే రక్షణశాఖ తమ ఆధీనంలోని 33 ఎకరాలను కేటాయించిందని, ఇప్పుడు మరో 150 ఎకరాలను కూడా అప్పగించేందుకు ముందుకు రావడంతో స్కైవేల నిర్మాణానికి ఉన్న అన్ని అడ్డంకులు తొలగిపోయాయని వివరించారు.

బీఆర్ఎస్ హయాంలో అనేక ప్రణాళికలు

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి ఈ రెండు మార్గాల్లో ఎలివేటెడ్ ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం అనేక కీలక ప్రణాళికలు రూపొందించామని, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు నిరంతర సంప్రదింపులు జరిపామని కేటీఆర్ తెలిపారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతిసారీ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు తాను, ఇతర మంత్రులు, ఎంపీలు ఢిల్లీ పెద్దలను కలిసి వినతిపత్రాలు అందజేశామని గుర్తు చేశారు. ప్రతిసారీ వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు చేసిన పోరాటంలో భాగస్వాములైన అధికారులు, యంత్రాంగానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఇది ఏ ఒక్కరితోనో సాధ్యం కాలేదని, సమష్టి విజయమని స్పష్టం చేశారు. ఎల్బీనగర్‌తో పాటు ఇతర రూట్లలో ఇలాంటి అడ్డంకులు లేకపోవడంతో అనేక ఫ్లైఓవర్ల నిర్మాణాలు పూర్తి చేయగలిగామని గుర్తుచేశారు. జేబీఎస్ నుంచి శామీర్‌పేట, ప్యారడైజ్ నుంచి కండ్లకోయ రూట్లలో రెండు ఫ్లైఓవర్లకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించిన నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వం వీటి నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పనులు చేపట్టాలని కోరారు.

రాష్ట్రంలో ప్రత్యేక పారిశ్రామిక పార్కులు

- సీఐఐ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి
- రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తామని వెల్లడి



సీఐఐ సదస్సులో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలతో పాటు, రాయితీలు అందించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని అన్నారు. అత్యధిక ఉద్యోగాలు కల్పించడానికి అనువుగా సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలను (ఎంఎస్ఎంఈలను) కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) వార్షిక సమావేశంలో భట్టి మాట్లాడారు.

డెయిరీ అభివృద్ధికి అవకాశాలు

రాష్ట్రంలో పాల ఉత్పత్తికి, వినియోగానికి మధ్య వ్యత్యాసం అధికంగా ఉందని, అందువల్ల పాడి పరిశ్రమ అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయని భట్టి పేర్కొన్నారు. స్వచ్ఛమైన పాలను ప్రజలకు అందించేలా డెయిరీ ఇండస్ట్రీని ఏర్పాటు చేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు కూడా పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గోదావరి, కృష్ణా నదులను మూసీకి అనుసంధానం చేసి మూసీలో స్వచ్ఛమైన నీరు పారే విధంగా ప్రక్షాళన చేయబోతున్నట్లు తెలిపారు. నది పరివాహక ప్రాంతంలో ఫ్లై ఓవర్లు, చెక్ డ్యామ్, చిల్డ్రన్ పార్క్, అమ్యూజ్‌మెంట్ పార్కులు, బోటింగ్ తదితర అభివృద్ధి పనులు పీపీపీ విధానంలో చేపడతామని వివరించారు. నగర శివార్లలో ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. టెక్స్‌టైల్, గ్రానైట్, ఐటీ సెక్టార్, మైన్స్ తదితర క్లస్టర్లను ఏర్పాటు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని ఇప్పటివరకు 18.50 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నట్లు భట్టి తెలిపారు.

తెరపైకి మరికొన్ని కొత్త పేర్లు?

- గొర్రెల కొనుగోలు కుంభకోణంలో ముగిసిన నిందితుల కస్టడీ
- పలు కీలక అంశాలు సేకరించిన ఏసీబీ

సాక్షి, హైదరాబాద్: గొర్రెల పంపిణీ పథకం నిధుల గోల్‌మాల్ కేసులో మరికొన్ని కొత్త పేర్లు తెరపైకి వచ్చినట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో అరెస్టు అయిన కామారెడ్డి జిల్లా ఏరియా వెటర్నరీ హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ ధర్మపురి రవి, మేడ్చల్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్య కేశవ సాయి, రంగారెడ్డి జిల్లా గ్రౌండ్‌వాటర్ ఆఫీసర్ పి.రఘుపతిరెడ్డి, నల్లగొండ వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ సంగు గణేశ్‌ను మూడు రోజుల కస్టడీకి తీసుకున్న ఏసీబీ అధికారులు, వారి నుంచి కీలక వివరాలు సేకరించినట్టు సమాచారం. చివరి రోజు కస్టడీలో భాగంగా శనివారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి నలుగురిని కస్టడీకి తీసున్న ఏసీబీ అధికారులు బంజారాహిల్స్‌లోని ఏసీబీ ప్రధాన కార్యాలయానికి తీసుకెళ్లి ప్రశ్నించారు. ప్రధాన నిందితులతో ఆర్థిక సంబంధాలు, ప్రభుత్వం నుంచి కొల్లగొట్టిన సొమ్మును ఎలా బినామీ ఖాతాల్లోకి మళ్లించారు. ఇందుకు ప్రైవేటు వ్యక్తులు ఎవరెవరు సహకరించారు. అంతర్గతంగా ఈ కుంభకోణంలో ఇతర ఉద్యోగుల పాత్ర. రూ 2.10 కోట్లకు పైగా నిధులు పక్కదారి పట్టించడం, ఏయే బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు, ఎలా మళ్లించారు. శాఖాపరంగా ఏయే లొసుగులను వాడారు... ఇలా విభిన్న కోణాల్లో మూడు రోజులపాటు నలుగురు నిందితులను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. నలుగురు నిందితులను వేర్వేరుగా ప్రశ్నిస్తూ వారి స్టేట్మెంట్లను రికార్డు చేశారు. ఒకరి నుంచి సేకరించిన అంశాలను మరొకరి వద్ద ప్రస్తావిస్తూ కొన్ని వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా ఈ కేసులో పరారీలో ఉన్న కీలక నిందితులు మొహిదుద్దీన్, సయ్యద్ ఇక్రముద్దీన్‌లు పలువురు సాక్షులను బెదిరిస్తున్నట్టు గుర్తించి ఏసీబీ అధికారులు, ఆ ఇద్దరు నిందితుల జాడ కనిపెట్టడంపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మూడు రోజుల విచారణలో సేకరించిన అంశాలను క్రోడీకరించుకుని కొత్తగా తెరపైకి వచ్చిన వ్యక్తులకు నోటీసులు ఇచ్చేందుకు ఏసీబీ అధికారులు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది.

కేసీఆర్‌ను కలిసిన ఎంపీ వద్దిరాజు

సాక్షి, హైదరాబాద్: బీఆర్ఎస్ తరఫున ఇటీవల రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర శనివారం పార్టీ అధినేత కె.చంద్రశేఖర్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో రవిచంద్ర దంపతులు కుటుంబ సభ్యులతోపాటు హైదరాబాద్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లారు. కేసీఆర్‌ను సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. తనకు రాజ్యసభ సభ్యునిగా అవకాశం ఇచ్చినందుకు రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

11న ఇందిరమ్మ ఇళ్లు

▶ మొదటి పేజీ తరువాయి

నిబంధనలతో త్వరగా మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు అందే నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని, ఇందుకు కట్టుదిట్టమైన నిబంధనలు ఉండాలని సూచించారు.

డిజైన్లు సిద్ధం చేయండి

సొంత జాగాల్లో ఇళ్లను నిర్మించుకునేవారి కోసం కొన్ని డిజైన్లను సిద్ధం చేయాలని రేవంత్ ఆదేశించారు. ప్రతి ఇంట్లో వంటగది, మరుగుదొడ్డి ఉండేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతను వివిధ శాఖల్లోని ఇంజనీరింగ్ విభాగాలకు అప్పగించాలని సూచించారు. ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఆ విభాగాలు పనిచేస్తాయన్నారు. ఇళ్ల మంజూరుకు సంబంధించి ఇటీవల నిర్వహించిన 'ప్రజాపాలన'లో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణంలో చేసిన పొరపాట్లను ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లో జరగకుండా చూడాలన్నారు. సమావేశంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సీఎస్ శాంతికుమారి, ఆర్అండ్‌బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, గృహనిర్మాణ సంస్థ చీఫ్ ఇంజనీర్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ భూముల సమస్యను | కేంద్రం పరిష్కరించింది

- 6.9 లక్షల చదరపు మీటర్ల మేర బదిలీకి అనుమతులు జారీ
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



సాక్షి, హైదరాబాద్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని రక్షణశాఖ భూముల బదిలీ విషయంలో చాలాకాలంగా నెలకొన్న సమస్యను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. దాదాపు 6.9లక్షల చదరపు మీటర్ల (దాదాపు 170 ఎకరాలు) మేర రక్షణ శాఖ భూముల బదిలీ విషయంలో తలెత్తిన సమస్య పరిష్కారానికి కేంద్రం చొరవ చూపిందన్నారు. హెచ్ఎండీఏలోని...కంటోన్మెంట్ పరిధిలోకి వచ్చే ఏరియాలో...జాతీయ రహదారి-44 (కామారెడ్డి మార్గంలో, రాష్ట్ర రహదారి-1 (సిద్దిపేట మార్గంలో) విస్తరణ, అభివృద్ధి కోసం ఎలివేటెడ్ కారిడార్, టన్నెల్స్ నిర్మాణానికి సంబంధించి రక్షణశాఖ భూములను..హెచ్ఎండీఏ (హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ)కు బదిలీ చేస్తున్నట్లు (మార్చి 1న) స్పష్టం చేసిందని తెలిపారు. రాష్ట్రపతి ఆదేశాల మేరకు భూ బదలాయింపునకు సిద్ధమని తెలియజేస్తూ.. ఓ లేఖను రక్షణశాఖ విడుదల చేసిందని మీడియాకు వెల్లడించారు. ప్రజల అవసరాలను, సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని చొరవతీసుకుని ఈ భూమి బదలాయింపునకు అనుమతులు జారీ చేసినందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.



ఆయన లోకములో ఉండెను, లోక మాయన మూలముగా కలిగెను గాని లోకమాయనను తెలిసికొనలేదు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు
మాఘ మాసం, **తిథి:** బ.అష్టమి రా.3.33 వరకు తదుపరి నవమి, **నక్షత్రం:** అనూరాధ ఉ.11.17 వరకు తదుపరి జ్యేష్ఠ,
వర్జ్యం: సా.4.58 నుండి 6.34 వరకు,
దుర్ముహూర్తం: సా.4.33 నుండి 5.21 వరకు, **అమృతఘడియలు:** రా.2.40 నుండి 3.44 వరకు.

సూర్యోదయం : 6.21
సూర్యాస్తమయం : 6.03
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

నితిన్ గడ్కరీ (కేంద్ర మంత్రి) రాయని డైరీ

మాధవ్ శింగరాజు

రోడ్లు, హైవేలు, ఫ్లైఓవర్‌లను కట్టటానికి ఇసుక, సిమెంటు, కంకరను డ్రమ్ మిక్సర్‌లో దొర్లించినట్లు... మన మనసులోని మాటల్ని ఇన్ని నీళ్లు, ఇంత కాంక్రీట్, గుండ్రంగా ఇన్ని తిప్పళ్లు అని లెక్కేసి నోటి నుంచి బయటికి దొర్లించలేం.

మాట్లాడేందుకు స్వేచ్ఛ లేకుంటే అది మాట ఎలా అవుతుంది? మనం మనిషి ఎలా అవుతాం?! వేదికను అలంకరించిన పెద్దలందరికీ నమస్కారాలు అంటూ, ఆ వెంటనే ధన్యవాద సమర్పణ చేసి దిగిపోవలసిన అగత్యం కన్నా... ఎక్కడైనా ధ్యాన మందిరంలో కూర్చోవటమో, ఇంట్లో మౌనవ్రతం పాటించటమో నయం కదా?!

ఇవన్నీ నా మనసులోని మాటలు. ఏడాదిన్నరగా నేను బయటికి బాహాటంగా ఏమీ మాట్లాడ్డం లేదు. బుద్ధి ఉపయోగించకుండా పని చేసే వారినైనా ఆఫీస్‌లు క్షమిస్తాయి కానీ స్వేచ్ఛగా మాట్లాడేవారిని – వాళ్లెంత పని వాళ్లయినా – అస్సలు భరించలేవు. రాజకీయ పార్టీలు కూడా ఆఫీస్‌ల వంటివే!



ఏడాదిన్నర క్రితం –

"గడ్కరీ ఎక్కువ మాట్లాడుతున్నారు గమనించారా?!" అని నాగపూర్‌లోని హెగ్డేవార్ భవన్ నుంచి ఢిల్లీకి వర్తమానం అందగానే మోదీజీ గానీ, అమిత్ షా గానీ, జె.పి. నడ్డా గానీ నేరుగా నన్నేమీ హెచ్చరించలేదు. మాట మాత్రం చెప్పకుండా పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీలోంచి, పార్టీ పార్లమెంటరీ బోర్డ్ లోంచి నా పేరు తొలగించారు! పాత వాళ్లంతా అలాగే ఉన్నారు. నేనొక్కడిని లేను!

నేను మాట్లాడింది కూడా పెద్దగా ఏం లేదు. ఎవరైనా పిలిస్తే వెళ్లి మాట్లాడతాం కదా, అలా మాట్లాడిందే! "నెల నెలా ఫస్ట్‌కే జీతాలు వచ్చేస్తే ఎవరికీ టైమ్ వాల్యూ తెలీదు" అన్నాను. అది నవ్వుతూ అన్నాను. "రోడ్ల మెయింటెనెన్స్ ఎప్పుడూ జరుగుతూనే ఉండాలి. అలా జరుగుతూ ఉంటేనే – పబ్లిక్‌కి ఎలా ఉన్నా – పొలిటీషియన్‌లకు, కాంట్రాక్టర్‌లకు, అధికారులకు శాటిస్‌ఫాక్షన్‌గా ఉంటుంది" అన్నాను. అది కూడా నవ్వుతూనే!

మాట అర్థం కాకున్నా ఏం కాదు. నవ్వు అర్థం కాకపోతేనే మాటకు వేరే అర్థం వచ్చేస్తుంది. నేను మాట్లాడిన ఆ రెండు ముక్కలూ నాగపూర్ హెడ్ క్వార్టర్స్‌కి బాగా ఎక్కువ మాట్లాడినట్లు అనిపించినట్లుంది! "కొంచెం చూడండి" అని ఢిల్లీకి ఆదేశాలు పంపింది. రెండు టెర్మ్‌లుగా నేను రోడ్లు, హైవేలకు మంత్రిగా ఉంటున్నానని కూడా చూడకుండా... ముఖ్యమైన చోటు ఎక్కడెక్కడ ఉందో అక్కడక్కడి నుంచి మోదీజీ నా పేరు తీసేయించారు!

"పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ నుంచి ఆ రోజు మిమ్మల్ని తొలగించకుండా ఉంచవలసింది.." అని శుక్రవారం తెల్లవారుజామున ఐదింటికి కమిటీ సభ్యులొకరు ఫోన్ చేశారు!

"ఎందుకని అలా అనిపిస్తోంది మీకు?!" అని అడిగాను.

"బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకి 400 సీట్లు వచ్చేలా అభ్యర్థుల్ని ఖరారు చేద్దామని కూర్చున్నారు మోదీజీ. గురువారం మొదలైన మీటింగ్ ఇదిగో ఇప్పటికి పూర్తయింది. కమిటీలో మీరు కూడా ఉండుంటే ఇంత టైమ్ పట్టేది కాదని నా ఉద్దేశం..." అన్నారు ఆ 'ఒకరు' అలసటగా ఫోన్‌లోనే నిట్టూరుస్తూ!!

నవ్వాన్నేను.

"మనం ఎవర్ని నిలబెట్టినా... 'ఎవరు నిలబెట్టారు?' అని చూస్తారు తప్ప, 'ఎవరిని నిలబెట్టారు?' అని చూడరు" అన్నాను... 'టైమ్ పట్టటం', 'కమిటీలో నేను కూడా ఉండటం' అనే టాపిక్‌లోకి వెళ్లే ప్రమాదం లేకుండా!

"అవునా..." అని నవ్వి, నాదొక చిన్న రిక్వెస్ట్ గడ్కరీజీ..." అన్నారు ఆయన.

"చెప్పండి" అన్నాను.

"నేనిలా మీకు ఫోన్ చేసి, 'కమిటీలో మీరు కూడా ఉంటే బాగుండేది' అన్నట్లు... ఎవరికీ తెలియకూడదని కోరుకుంటున్నాను..." అన్నారాయన!!

ఇక పూటకో ప్యాకేజీ స్టార్!

జనతంత్రం



వర్ధెల్లి మురళి



ఎన్నికల ప్రచారం కోసం వైసీపీ శిబిరం రూపొందించిన ఒక పాట బాగా పాపులరయింది. 'జెండలు జతకట్టడమే మీ ఎజెండా... జనం గుండెల గుడి కట్టడమే జగన్ ఎజెండా' అనే పల్లవితో పాట మొదలవుతుంది. 'నల్లగొండ గద్దర్'గా పేరు గాంచిన నర్సిరెడ్డి గొంతుక ఈ పాటకు ప్రాణం పోసింది. వైసీపీ అభిమానులకు సంబంధించిన ఏ ఫంక్షన్ జరిగినా, ఏ పెళ్లి వేడుక జరిగినా ఈ పాటకు స్టెప్స్ వేయడం ఓ కార్యక్రమంగా మారింది. నాలుగు పార్టీలను కూడగట్టి అతుకుల బొంత అలయెన్స్‌లను కుట్టుకోవడం తప్ప ప్రజా సంబంధమైన ఎజెండా ప్రతిపక్షాలకు లేనేలేదని ఈ పాట ఎద్దేవా చేస్తుంది. అదే సందర్భంలో ప్రజలకు అండదండగా నిలబడుతూ వారి ఆదరణను జగన్ చూరగొంటున్నారనేది ఈ పల్లవి భావన.

ఈ అభిప్రాయాన్ని ప్రతిపక్ష శిబిరం కూడా నిర్ధారిస్తున్నది. తాడేపల్లిగూడెం సమీపాన మొన్న తెలుగుదేశం–జనసేన పార్టీలు ఉమ్మడిగా జరిపిన సభకు కూడా 'జెండా' అనే నామకరణాన్నే కూటమి వారు ఎంపిక చేసుకున్నారు. 'తెలుగు–జన విజయకేతన' జెండా అనే పేరుతో వేదికను అలంకరించారు. 'తెలుగు జన' అనే రెండు పదాలు రెండు పార్టీ పేర్లకు గుర్తనేది కవి హృదయం. కేతనం అన్నా కూడా జెండా అనే అర్థం. మరి కేతన జెండా అంటే? నొక్కి చెప్పడం కావచ్చు. లేదా ఒకరిది కేతనం, ఒకరిది జెండా అని కావచ్చు. అర్థం ఏమైనప్పటికీ 'జెండాలు జతకట్టడమే మా ఎజెండా' అని వారు కూడా నర్సిరెడ్డి పాటకు కోరస్ పాడినట్టు కనిపించింది. రెండు పార్టీల అగ్రనాయకులిద్దరూ ఒకరి జెండా కర్రను మరొకరు చేత పుచ్చుకొని అటూ ఇటూ ఊపుతూ కార్యక్రమాన్ని లయబద్ధం చేశారు. మూడో జెండాను కూడా ఊపడానికి చాలాకాలం ఎదురు చూశారు కానీ ఎందుకో బీజేపీ వాళ్లు కనికరించలేదు.

సభలో ప్రజలు కూర్చోవడానికి కేటాయించిన పదిహేను ఎకరాల్లోకి ఆరు లక్షలమందిని సమీకరిద్దామని సంకల్పం చెప్పుకున్నారు. పదిహేను ఎకరాల్లో ఆరు లక్షల మంది ఎలా కూర్చుంటారని ప్రశ్నించవద్దు. అగస్త్య మహాముని సప్త సముద్రాలను పుక్కిట పట్టలేదా? అలాంటి విద్యనే ప్రదర్శించి వుండేవాళ్లం, కానీ ఆర్టీసీ సహకరించనందు వల్ల అంతమంది రాలేదని సర్ది చెప్పుకున్నారు. టార్గెట్‌లో పదోవంతు మందిని సమీకరించగలిగినందుకు యెల్లో మీడియా ఆ పార్టీలను అభినందనల్లో ముంచెత్తింది. వచ్చే ఎన్నికల్లో ఈ కూటమి పదోవంతు సీట్లు గెలిచినా కూడా యెల్లో మీడియా అభినందిస్తుందేమో చూడాలి. జనసమీకరణ దృష్ట్యా చూస్తే 'సిద్ధం' సభలు గోదావరి ప్రవాహాలైతే 'తెలుగు జన' సభ పిల్లవాగులా తోచింది. ఎన్ని పిల్లవాగులైతే ఒక గోదావరి కావాలి? ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ జన సామాన్యంలో వైసీపీ ప్రభావాన్ని గోదావరితో పోల్చితే ఈ రెండు పార్టీలను పిల్లవాగుతో పోల్చాలి. ఇది నేటి యథార్థ దృశ్యం.

ఈ దృశ్యాన్ని సరిగ్గా అంచనా వేయడానికి కష్టపడి సర్వేలు కూడా చేయనవసరం లేదు. రాష్ట్రంలో అక్కడక్కడా పర్యటిస్తూ జనంతో ముచ్చటిస్తే చాలు నాడి తెలిసిపోతున్నది. పేద వర్గాల ప్రజలు వైఎస్ జగన్ ప్రభుత్వం వెనుక సమీకృతమైన దృశ్యం స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ అయిదేళ్లలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని, వారి జీవితాలు స్పష్టమైన మార్పుకు లోనయ్యాయని ఈ ప్రాంత మేధావులు చెబుతున్నారు. ఈ మార్పు పట్ల మధ్య తరగతి మేధావి వర్గం కూడా హర్షం వ్యక్తం చేస్తున్నది. ఇటువంటి మార్పుకోసమే గదా... పేద ధనిక తేడా లేకుండా అందరికీ సమానావకాశాలు లభ్యం కావాలన్న ఆశయంతోనే కదా... చరిత్రలో ఎన్నో పోరాటాలు జరిగిందీ, ఎన్నో విప్లవాలు చెలరేగిందీ! అటువంటి విప్లవం నిశ్శబ్దంగా ఇప్పుడు పేదవాడల్లోకి ప్రవేశిస్తున్నది. ఈ అద్భుతాన్ని కులమతాలకు అతీతంగా అభ్యుదయ కాముకులందరూ నిండు మనసుతో స్వాగతిస్తున్నారు. ఇందుకు కారణమైన జగన్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు.

ఇటీవలి కాలంలో ఒక డజన్‌కు పైగా స్వతంత్ర సర్వేలు బయటకు వచ్చాయి. వాళ్లంతా వైసీపీ గెలుస్తుందని చెప్పారు. కానీ వారి శాంపిల్ సైజ్ పరిమితుల వల్ల జనంలో జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న మద్దతును పూర్తిగా అంచనా వేయలేకపోతున్నామనే అభిప్రాయం సర్వే సంస్థల్లో పని చేసే వారిలోనే ఉన్నది. వైసీపీకి పురుష ఓటర్లలో ఉన్న ఆధిక్యత కంటే మహిళా ఓటర్లలో ఎక్కువ ఆధిక్యత కనిపిస్తున్నది. ఇది అన్ని సర్వేల్లో వ్యక్తమైంది. రాష్ట్రంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువ. కానీ సర్వే సంస్థల శాంపిల్స్‌లో చాలావరకు పురుష ఓటర్లే

ఇటీవలి కాలంలో ఒక డజన్‌కు పైగా స్వతంత్ర సర్వేలు బయటకు వచ్చాయి. వాళ్లంతా వైసీపీ గెలుస్తుందని చెప్పారు. కానీ వారి శాంపిల్ సైజ్ పరిమితుల వల్ల జనంలో జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న మద్దతును పూర్తిగా అంచనా వేయలేకపోతున్నామనే అభిప్రాయం సర్వే సంస్థల్లో పని చేసే వారిలోనే ఉన్నది. వైసీపీకి పురుష ఓటర్లలో ఉన్న ఆధిక్యత కంటే మహిళా ఓటర్లలో ఎక్కువ ఆధిక్యత కనిపిస్తున్నది. ఇది అన్ని సర్వేల్లో వ్యక్తమైంది. రాష్ట్రంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువ. కానీ సర్వే సంస్థల శాంపిల్స్‌లో చాలావరకు పురుష ఓటర్లే ఎక్కువగా ఉంటున్నారు. శాంపిల్స్ జనాభా ప్రాతిపదిక మీద, వర్గాల నిష్పత్తి ప్రకారం కచ్చితంగా లెక్కగట్టి తీసుకోగలిగితే వైసీపీకి ఉన్న ఆధిక్యతను సరిగ్గా అర్థం చేసుకోగలుగుతాము. ఒక ప్రతిష్ఠాత్మకమైన జాతీయ సంస్థ తరఫున సర్వే పర్యవేక్షణకు వచ్చిన ఒక కీలక వ్యక్తి అంచనా ప్రకారం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ, వైసీపీ ఓటు షేర్ 50 శాతానికి పైగానే ఉన్నది. వందకు పైగా నియోజక వర్గాల్లో 55 శాతం కంటే ఎక్కువ ఓటర్ల మద్దతు వైసీపీకి లభించే అవకాశం ఉన్నదని కూడా ఆయన చెప్పారు. మొత్తం 25 పార్లమెంట్ సీట్లూ వైసీపీకే దక్కుతాయని, అసెంబ్లీ సీట్లు కూడా గతం కంటే ఒక్కటి కూడా తగ్గబోదనీ ఆయన పూర్తి విశ్వాసంతో ఉన్నారు.
ఈ అయిదేళ్లలో జగన్ ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను ప్రజలు సంపూర్ణంగా ఆమోదిస్తున్నారు. ఈ ప్రభుత్వం కొనసాగితేనే పేదవర్గాల నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని జనం నమ్ముతున్నారు కనుకనే క్షేత్ర స్థాయిలో వైసీపీ పటిష్ఠంగా ఉన్నది. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు జనంలో ఇటువంటి విశ్వాసాన్ని కలిగించలేకపోయారు.

ఎక్కువగా ఉంటున్నారు. శాంపిల్స్ జనాభా ప్రాతిపదిక మీద, వర్గాల నిష్పత్తి ప్రకారం కచ్చితంగా లెక్కగట్టి తీసుకోగలిగితే వైసీపీకి ఉన్న ఆధిక్యతను సరిగ్గా అర్థం చేసుకోగలుగుతాము. ఒక ప్రతిష్ఠాత్మకమైన జాతీయ సంస్థ తరఫున సర్వే పర్యవేక్షణకు వచ్చిన ఒక కీలక వ్యక్తి అంచనా ప్రకారం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ, వైసీపీ ఓటు షేర్ 50 శాతానికి పైగానే ఉన్నది. వందకు పైగా నియోజక వర్గాల్లో 55 శాతం కంటే ఎక్కువ ఓటర్ల మద్దతు వైసీపీకి లభించే అవకాశం ఉన్నదని కూడా ఆయన చెప్పారు. మొత్తం 25 పార్లమెంట్ సీట్లూ వైసీపీకే దక్కుతాయనీ, అసెంబ్లీ సీట్లు కూడా గతం కంటే ఒక్కటి కూడా తగ్గబోదనీ ఆయన పూర్తి విశ్వాసంతో ఉన్నారు.

ఈ అయిదేళ్లలో జగన్ ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను ప్రజలు సంపూర్ణంగా ఆమోదిస్తున్నారు. ఈ ప్రభుత్వం కొనసాగితేనే పేదవర్గాల నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని జనం నమ్ముతున్నారు కనుకనే క్షేత్ర స్థాయిలో వైసీపీ పటిష్ఠంగా ఉన్నది. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు జనంలో ఇటువంటి విశ్వాసాన్ని కలిగించలేకపోయారు. కిందటిసారి గెలిచినప్పుడు హామీలను అమలు చేయలేక మేనిఫెస్టోను మార్కెట్ నుంచి కనుమరుగు చేయడం కూడా ప్రజల మనోఫలకం నుంచి చెరిగిపోలేదు. రెండు ప్రభుత్వాలనూ జనం బేరీజు వేసుకుంటున్నారు. సహజంగానే మార్కులు జగన్ ప్రభుత్వానికే పడుతున్నాయి. తమ జీవితాల్లో వెలుగులు పూయించి, బిడ్డల భవిష్యత్తు మీద కొండంత విశ్వాసాన్ని నింపుతున్న జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా ఎందుకు ఓటేయాలని జనసామాన్యం ప్రశ్నిస్తున్నారు. ఇదిగో ఈ సింపుల్ లాజిక్ వచ్చే ఎన్నికల్లో మరో సునామీని సృష్టించబోతున్నది.

జనం గుండెల్లో గుడి కట్టుకోవడానికి చంద్రబాబుకు అవకాశం లేదు. ఆయనకో జీవితకాలం ఆలస్యమైపోయింది. అందుకే జెండాలు జతకట్టుకుంటున్నారు. జగన్ ప్రభుత్వం మీద అపోహలు సృష్టించడానికి, దుమ్మెత్తిపోయడానికి రకరకాల కుట్రలకు తెరతీస్తున్నారు. యెల్లో మీడియా ప్రాపగాండా సరిపోవడం లేదని సరికొత్త ప్యాకేజీ స్టార్లను ప్రయోగిస్తున్నారు. ప్రవాహంలో కొట్టుకుపోయేవాడు కనిపించిన ప్రతి గడ్డిపోచ మీద కూడా ఆశ పెట్టుకుంటాడు. ఇప్పుడు చంద్రబాబు పరిస్థితి సరిగ్గా అదే! జగన్ ప్రభుత్వం మీద బురద జల్లడానికి వివిధ టాస్క్‌లను తెలుగుదేశం డిజైన్ చేసింది. ఒక్కో టాస్క్‌కు ఒక్కో ప్యాకేజి స్టార్. వాళ్లందరికీ వెలకట్టాలి. ఎన్నికల్లో వెదజల్లాలి. అందుకు డబ్బు కావాలి. సొంత ముల్లెను విప్పడానికి ఇంట్లో వాళ్లు చస్తే ఒప్పుకోరు.

అందుకని పెత్తందారీ మనస్తత్వం కలిగిన డబ్బున్న వారి మీద వలలు విసిరారు. బాబు గెలిస్తే ఇష్టారాజ్యంగా దండుకోవచ్చన్న కక్కుర్తితో చాలామంది రంగంలోకి దిగినట్టు సమాచారం. ఇప్పటికే మాజీ మంత్రి నారాయణ, అధిక వడ్డీల పేరుతో 650 కోట్లు సేకరించి ఎన్నికల గమ్యస్థానాలకు చేర్చారని వినిపించింది. గుంటూరు నుంచి లోక్‌సభకు పోటీ చేస్తాడని భావిస్తున్న ఒకాయన 800 కోట్లను ఇప్పటికే సిద్ధం చేశాడట. వాటిని గమ్యస్థానాలకు చేర్చడమెట్లా అని మల్లగుల్లాలు పడుతున్నట్టు సమాచారం. ఇటువంటి పెత్తందార్లు గెలిస్తే రేపు పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాల్సిందే!

పవన్ కల్యాణ్‌కు వైసీపీ వాళ్లు 'ప్యాకేజి స్టార్' అనే టైటిల్‌ను తగిలించారు. ఈ మాట అన్నందుకు ఆయనకు చాలా కోపం వచ్చింది. ఒక సభలోనైతే ఈ ఆరోపణపై పాదరక్షలను సంధిం

జగన్ ప్రభుత్వం మీద బురద జల్లడానికి వివిధ టాస్క్‌లను తెలుగుదేశం డిజైన్ చేసింది. ఒక్కో టాస్క్‌కు ఒక్కో ప్యాకేజి స్టార్. వాళ్లందరికీ వెలకట్టాలి. ఎన్నికల్లో వెదజల్లాలి. అందుకు డబ్బు కావాలి. సొంత ముల్లెను విప్పడానికి ఇంట్లో వాళ్లు చస్తే ఒప్పుకోరు.
అందుకని పెత్తందారీ మనస్తత్వం కలిగిన డబ్బున్న వారి మీద వలలు విసిరారు. బాబు గెలిస్తే ఇష్టారాజ్యంగా దండుకోవచ్చన్న కక్కుర్తితో చాలామంది రంగంలోకి దిగినట్టు సమాచారం. ఇప్పటికే మాజీ మంత్రి నారాయణ, అధిక వడ్డీల పేరుతో 650 కోట్లు సేకరించి ఎన్నికల గమ్యస్థానాలకు చేర్చారని వినిపించింది. గుంటూరు నుంచి లోక్‌సభకు పోటీ చేస్తాడని భావిస్తున్న ఒకాయన 800 కోట్లను ఇప్పటికే సిద్ధం చేశాడట. వాటిని గమ్యస్థానాలకు చేర్చడమెట్లా అని మల్లగుల్లాలు పడుతున్నట్టు సమాచారం. ఇటువంటి పెత్తందార్లు గెలిస్తే రేపు పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాల్సిందే!

చారు. కానీ ఆయన పార్టీ పెట్టిన దగ్గర నుంచీ చంద్రబాబు ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నట్టు కనిపిస్తున్నది. మొన్నటి తెలుగు – జనసభలోనైతే తనను తాను అవమానించుకొని, తన పార్టీనీ తానే అవమానించి చంద్రబాబుకు జైకొట్టారు. ఈ విపరీత ప్రవర్తనకు జనసైనికులే విస్తుపోతున్నారు. తాను స్వతంత్రంగా నిలబడి తన పార్టీ ప్రయోజనాలకు అనుగుణంగా తెలుగుదేశంతో బేరమాడి ఉంటే పవన్ కల్యాణ్ తనపై పడ్డ మచ్చను తొలగించుకోగలిగి ఉండేవాడు. కానీ అవకాశాన్ని ఆయన జారవిడుచుకున్నాడు. ఇంకోసారి ఆరోపణలపై విరుచుకుపడే నైతిక బలాన్ని ఆయన కోల్పోయాడు.

తెలంగాణ తన మెట్టినిల్లనీ, కర్మభూమనీ నమ్మబలికిన షర్మిల హఠాత్తుగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించడం వెనుక చక్రం తిప్పింది ఎవరు? డీకే శివకుమార్ ద్వారా ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలతో రాయబారం నడిపిందెవరు? షర్మిల పర్యటనల కోసం విమాన సౌకర్యాల కల్పన వెనుకనున్న అజ్ఞాతవ్యక్తి ఎవరు? వైఎస్ జగన్ వ్యతిరేక శక్తులతో ఆమెకు సమన్వయాన్ని ఏర్పాటుచేసిన వారెవరు? ఆమె ఉపన్యాసాల్లో చెప్పవలసిన అంశాలను, జగన్‌పై చేయాల్సిన ఆరోపణలను అందిస్తున్నదెవరు? ఆమె సభలకు కమ్యూనిస్టు నాయకులను కూడా జతచేసి పంపిస్తున్న వారెవరు? ఈ ప్రశ్నలకు సమాధానం ఆంధ్రప్రదేశ్‌లో చిన్నపిల్లాడికి కూడా తెలుసు!


చంద్రబాబు విజయావకాశాలు రోజురోజుకూ కొడిగట్టిపోతున్న స్థితిలో ఇప్పుడు నర్రెడ్డి సునీత ముసుగును తొలగించారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించాలని పిలుపునిస్తూ చంద్రబాబు మహానుభావుడని ఆమె సర్టిఫికేట్ ఇచ్చేశారు. గతంలో తన తండ్రి హత్యకు ఆదినారాయణరెడ్డి, బీటెక్ రవిలే కారణమని చెప్పిన సునీత ఇలా 'చంద్ర'ముఖిలా ఎందుకు మారిపోయారు. తన తండ్రికి రెండో వివాహం ద్వారా కలిగిన కుమారునికి ఆస్తిలో హక్కు దక్కకుండా చేయవలసిన అవసరం ఎవరికి ఉన్నది? వివేకా రక్తపు మడుగులో ఉన్న ఫోటోలను పీఏ కృష్ణారెడ్డి పంపించింది సునీత దంపతులకే గదా! అయినా గుండెపోటు థియరీని ఆమె భర్త రాజశేఖరరెడ్డి, ఆయన సోదరుడు శివప్రకాశ్‌రెడ్డి ఎందుకు ప్రచారంలో పెట్టినట్టు? హత్య సమయంలో ఇంట్లో ఉన్న వ్యక్తులు ఆమె భర్తకూ, ఆయన సోదరుడికీ సన్నిహితులన్న విషయం అందరికీ తెలుసు. అప్పుడు చూపుడు వేలు ఎటువైపు చూపెడుతుంది?

హంతకులు వివేకాతో లేఖ రాయించిన విషయాన్ని గోప్యంగా ఉంచాలని సునీత ఎందుకు ఆదేశించినట్టు? హత్య తరువాత హంతకులు వివేకా రెండో భార్యకు రాసిన ఆస్తి పత్రాలను తస్కరించే అవకాశం ఎవరికి ఉన్నది? అసలు దోషులను రక్షించి పరులపై నింద వేయవలసిన అవసరం ఎవరికి ఉన్నది? వారి అవసరంతో రాజకీయ ప్రయోజనం ముడిపడి ఉన్న పెద్దమనిషి ఎవరు? ఇప్పుడు సునీతను 'చంద్ర' ముఖిగా మార్చి చిలక పలుకులు చెప్పిస్తున్న నాయకుడెవరు? ఈ ప్రశ్నలకు సమాధానాలు కూడా రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఇటీవల ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌పై ఆరోపణలు చేసి ప్రభుత్వానికి అప్రతిష్ఠ తెచ్చేలా వ్యవహరించిన హనుమ విహారి వెనుక కూడా ప్యాకేజీ ట్రాప్ ఉన్నదనే విషయం వెలుగులోకి వస్తున్నది. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఇంకెంతమంది ప్యాకేజీ స్టార్స్ రంగంలోకి వస్తారో చూడాలి. ప్యాకేజీ దండగే తప్ప ఇటువంటి ప్రయోగాలకు విలువ ఉంటుందా? పండగలప్పుడు వచ్చిపోయే పిట్టల దొరల ప్రగల్భాలకు జనం నవ్వుకుంటారు తప్ప సీరియస్‌గా తీసుకుంటారా?

vardhelli1959@gmail.com

యూరప్ దేశాల వ్యవసాయ సంక్షోభం వెనక...

విశ్లేషణ



బొల్లిముంత సాంబశివరావు

సామ్రాజ్యవాద యుద్ధాలు, పెట్టుబడిదారీ విధానం వలన ఆ యా దేశాల్లో సంక్షోభాలు ఏర్పడతాయన్న దానికి నేటి యూరప్ దేశాల్లో రైతుల ఆందోళనలే నిదర్శనం. రెండు ప్రపంచ యుద్ధాల వలన సామ్రాజ్యవాద దేశాలతో పాటు, ఆ కూటముల్లో ఉన్న దేశాల ప్రజలు తీవ్ర సంక్షోభానికి గురయ్యారు. నేటి ఉక్రెయిన్ – రష్యా యుద్ధం వలన రష్యాతో పాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) దేశాలూ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

ఈయూ దేశాల రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైనవి – పంటలకు న్యాయమైన ధరలూ, వాటి విక్రయాలూ! రష్యా యుద్ధం ఫలితంగా ఉక్రెయిన్ నుంచి ఆహార ధాన్యాల ఎగుమతులు చాలా దేశాలకు ఆగిపోయిన సందర్భంలో అమెరికా సూచనల మేరకు యూరప్ దేశాలు ఉక్రెయిన్ నుంచి పెద్దయెత్తున చౌకగా ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొంటున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక రైతాంగం వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోయి నష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఆహార దిగుమతులతో పాటు ఈయూ పర్యావరణ నిబంధనలు రైతాంగంలో తీవ్ర వ్యతిరేకత రేకెత్తించాయి. పర్యావరణ పరిరక్షణకు ప్రతి రైతు 4 శాతం సాగు భూమిని శాశ్వతంగా ఖాళీగా వదిలివేయాలన్న నిబంధన యూరప్ దేశాలన్నీ అమలు చేస్తున్నాయి. ఇంతే కాకుండా ప్రతి ఏడాదీ పంట మార్పిడి తప్పనిసరి చేశాయి. సాగు అవసరాలకు వినియోగిస్తున్న పెట్రోల్, డీజిళ్లపై ఇస్తున్న సబ్సిడీ ఎత్తి వేయాలని ఈయూ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా రైతాంగం సాగు వ్యయం విపరీతంగా పెరుగుతుందని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. యూరప్‌లో అతి పెద్ద వ్యవసాయ ఉత్పత్తిదారులైన జర్మనీ, ఫ్రాన్స్ రైతాంగం తమ పాలకుల విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పోర్చుగల్ నుంచి చౌకగా వచ్చి పడుతున్న వ్యవసాయ ఉత్పత్తులు తమ పుట్టి ముంచుతాయని స్పెయిన్ రైతాంగం భయపడుతున్నది.

కొద్ది సంవత్సరాలుగా ఈయూ దేశాల్లో వాతావరణ పరిస్థితులు సేద్యానికి అనుకూలంగా లేవు. నదుల్లో నీటిమట్టం తగ్గి సేద్యానికి నీటి లభ్యత తగ్గింది. ఫలితంగా రైతాంగం తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నారు. నెదర్లాండ్స్‌లో 'వాల్' నది నీటిమట్టం గణనీయంగా పడిపోయింది. స్పెయిన్ ప్రధాన నదుల్లో ఒకటైన 'గ్వాదల్ క్విలిర్' నదిలో సాధారణ నీటి మట్టంలో నాలుగవ వంతు నీరు మాత్రమే ఉంది. స్పెయిన్‌లో వ్యవసాయం విస్తృతంగా ఉండటంతో నీటి అవసరాలు ఎక్కువగా ఉన్నాయి. ఇటలీ లోనూ నీటి లభ్యత తగ్గింది. ఇదే



సమయంలో ఇతర దేశాల నుంచి పాలకులు దిగుమతులు పెంచడంతో వ్యవసాయ ఉత్పత్తుల ధరలు వేగంగా క్షీణిస్తూ వస్తున్నాయి. దీంతో రైతులు అప్పుల్లో కూరుకు పోతున్నారు. ఫ్రాన్స్‌లో 10 నుంచి 15 శాతం పొలాలపై ఒక బిలియన్ యూరోలకు మించి రుణాలు ఉండటంతో రైతులు దివాళా స్థితిలో ఉన్నారని ఆ దేశ వ్యవసాయ శాఖ మంత్రే అంచనా వేశారు. పాల ధరల పతనంపై 28 దేశాల వ్యవసాయ మంత్రుల సమావేశం ప్రధానంగా చర్చించింది. ఈయూ దేశాల రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈక్రింది డిమాండ్లకై రైతాంగం ఆందోళన బాట పట్టారు.

ఆహారోత్పత్తుల దిగుమతులను ఈయూ అరికట్టాలి. ఉక్రెయిన్ ఆహారోత్పత్తులను ఆసియా దేశాలకు మళ్లించేలా చేయాలి. ఉక్రెయిన్ నుంచి పౌల్ట్రీ, గుడ్లు, చక్కెర దిగుమతులు నిలిపి వేయాలి. సాగుపై ప్రభుత్వ పరంగా పన్నుల భారాన్ని తగ్గించాలి. 4 శాతం భూమిని ఖాళీగా వదలాలన్న నిబంధన ఎత్తివేయాలి. పర్యావరణ నిబంధనలు సడలించాలి. పెట్రోల్, డీజిళ్లపై సాగు సబ్సిడీలను కొనసాగించాలి. పంటల బీమా పథకం ప్రీమియం పెంచరాదు. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి వంటి అనేక డిమాండ్లతో జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియం, పోలెండ్, స్పెయిన్, రుమేనియా, హంగరీ, గ్రీస్, పోర్చుగల్, స్లొవేకియా, లిథువేనియా, బల్గేరియా దేశాల్లో రైతులు ఆందోళన బాట పట్టారు.

జర్మనీలో అధిక ఇంధన ధరలకు వ్యతిరేకంగా వారం రోజుల నిరసన కార్యక్రమంలో తమ ట్రాక్టర్లతో 10వేల మంది రైతులు సెంట్రల్ బెర్లిన్ వీధుల్లోకి వచ్చి ఆర్థిక మంత్రి క్రిష్టియన్ విండస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫిబ్రవరి 2న ఉక్రెయిన్‌కు తాజాగా నిధులు మంజూరు చేయడానికి ఈయూ నాయకులు సమావేశం నిర్వహించగా బెల్జియం పార్లమెంట్ ఆవరణ వెలుపల వందలాది మంది రైతులు నిరసన తెలియ చేశారు. గ్రీస్‌లో రెండవ అతిపెద్ద నగరమైన థెస్సులోనికి రైతులు ట్రాక్టర్లతో కవాతు తొక్కారు. ఫ్రాన్స్‌లో నిరసన తెలుపుతున్న రైతులు ప్యారిస్ వెలుపల, లియోన్, టౌలేస్ నగరాల్లో రోడ్లను బ్లాక్ చేశారు. యూరప్ దేశాల పాలకులకు వ్యతిరేకంగా రైతాంగ ఆందోళనకు మద్దతుగా 73 శాతం ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌కూ ఇతర దేశాల పాలకులకూ తీవ్ర ఆందోళన కలిగించింది. ఫలితంగా యూరప్ వ్యవసాయ సంక్షోభ నివారణ కోసమంటూ ఈయూ 500 మిలియన్ల యూరోలను విడుదల చేసింది.

యుద్ధాలకు, ఆర్థిక, రాజకీయ, వ్యవసాయ సంక్షోభాలకు సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానమే కారణం. రెండు ప్రపంచ యుద్ధాలు దీన్నే రుజువు చేశాయి. పెట్టుబడిదారీ వ్యవసాయం కూడా సంక్షోభానికి మినహాయింపు కాదనీ, అమెరికా ప్రపంచ ఆధిపత్య వ్యూహాత్మక విధానం వలన పెట్టుబడిదారీ దేశాలు కూడా సంక్షోభానికి గురౌతున్నాయనీ గ్రహించాలి.

వ్యాసకర్త రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రైతుకూలీ సంఘం (ఏపీ) ၊ 98859 83526

భయ సందేహాలు వద్దు!

మహనీయులు బోధించే వివిధ యోగాలనూ, సాధనలనూ ఆచరించగోరే మామూలు మనిషిని సాధారణంగా ఒక సందేహం వెనక్కు లాగుతుంది. 'ఈ రోజు ఉత్సాహంగా దీన్ని ఆరంభించినా, అతి చంచలమైన నా బుద్ధి దీన్ని చివరి వరకూ సాగనిస్తుందా? తీరా ఆరంభించి, మధ్యలో వదిలేస్తే అప్పటి వరకూ చేసిందంతా వ్యర్థమైపోతుంది కదా!' అని. మరొక భయం కూడా. ఈ మంత్ర తంత్ర ధ్యాన యోగ ఆచరణలు కొన్ని సగంలో మానేస్తే, వికటించి కీడు చేసే ప్రమాదం ఉంటుందని! అలా ఆచరణ లోపాల వల్ల కలిగే కీడును 'ప్రత్యవాయం' అంటారు.



జ్యోతిర్మయం

ఏ ప్రత్యవాయమూ లేని ఒక మార్గాన్ని భగవద్గీత చెప్తుంది. అది నిష్కామకర్మ యోగం. 'కర్మ చేయడం వరకే నాకు అధికారం. దానికి ఫలానా ఫలం కలగాలని కోరే అధికారం నాకు లేదు' అన్న ఎరుకతో, 'జయాపజయాలు, సాఫల్య వైఫల్యాల మీద దృష్టి లేకుండా నీ ధర్మమేదో చిత్త శుద్ధితో నువ్వు చేయి. ధ్యాసంతా సవ్యంగా కర్మ చేయడం మీదే ఉంచు. అప్పుడు ఆ కర్మఫలం నీకు చుట్టుకోదు. దానివల్ల నీకు ఎలాంటి పాపమూ కలగదు' అన్నాడు శ్రీకృష్ణుడు గీతలో. శ్రీకృష్ణుడే నిష్కామ కర్మపరులైన వాళ్ళందరికీ ఒక ముఖ్యమైన హామీ ఇచ్చాడు. 'న ఇహ అభిక్రమ నాశః అస్తి.' ఈ యోగంలో, చేసిన కృషికి నాశం ఉండదు. అనుకొన్నట్టుగా ఆచరణ తుదిదాకా సాగకపోయినా, ఆరంభించినప్పటి నుంచి ఆపేసేవరకూ చేసిన కృషికి దానికి తగ్గ ఫలితం లభిస్తుంది. 'ప్రత్యవాయః న విద్యతే!' మధ్యలో ఆపడంవల్ల ఈ సాధన వికటించడం, కీడు చేయడం అనే ప్రమాదం లేనేలేదు.

అంతే కాదు, ఈ ధర్మం స్వల్పంగా ఆచరించినా, ఇది సంసార సాగర మహాభయం నుంచి కాపాడుతుంది. కారణం? ఫలం మీద దృష్టి ఉన్న వాడి బుద్ధి పరిపరి విధాల పరుగెత్తుతుంది. 'కార్యం ఫలించదేమో? ఇది సరయిన మార్గమో కాదో? మోతాదు ఎక్కువ తక్కువలున్నాయేమో? ఎంత సమయం పడుతుందో? విఘ్నాలు కలుగుతాయేమో? సాటివాళ్లు ఏం చేస్తున్నారో?' – ఇలా ఎన్నెన్నో శంకలు వేధిస్తాయి. సాఫల్యం సంగతి వదిలి, చేసే పని మీదే ధ్యాస ఉంచితే, బుద్ధి ఏకాగ్రంగా, నిశ్చితంగా ఉంటుంది. కనక మనసు నిశ్చింతగా ఉంటుంది.

– ఎం. మారుతి శాస్త్రి

నువ్వు కాదు.. నేనే చనిపోతున్నా

- ఖర్చులకు డబ్బు కావాలని తల్లిని వేధించిన కొడుకు
- డబ్బులు ఇవ్వకుంటే చనిపోతానని బెదిరింపు
- మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న తల్లి



శ్రీలత

ఫెర్టిలైజర్‌సిటీ (రామగుండం): జల్సాలకు అలవాటు పడిన తన కుమారుడు తరచూ డబ్బు కావాలని ఒత్తిడి తేవడంతోపాటు, డబ్బు ఇవ్వకుంటే చనిపోతానని బెదిరించడంతో మనస్తాపం చెందిన తల్లి పైండ్ల శ్రీలత (40) ఆత్మహత్య చేసుకుంది. పెద్దపల్లి జిల్లా రామగుండంలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ప్రగతినగర్‌కు చెందిన పైండ్ల శ్రీలత, రవి భార్యాభర్తలు. వీరికి రాజ్‌కుమార్, రక్షిత సంతానం. ఇందులో రాజ్‌కుమార్ హనుమకొండలోని ఓ కాలేజీలో డిప్లొమా కోర్సు చదువుతున్నాడు. జల్సాలకు అలవాటుపడి డబ్బు పంపించాలని తరచూ తల్లికి ఫోన్‌చేస్తూ వేధిస్తున్నాడు. శుక్రవారం కూడా డబ్బు పంపించాలని తల్లిని విసిగించాడు. డబ్బులు ఇవ్వకుంటే చనిపోతానని బెదిరించాడు. దీంతో మనస్తాపం చెందిన శ్రీలత.. తానే చనిపోతున్నానంటూ ఒంటిపై డీజిల్ పోసుకుని నిప్పంటించుకుంది. తీవ్రంగా గాయపడిన ఆమె కేకలు వేయడంతో ఇరుగుపొరుగువారు వచ్చి మంటలను ఆర్పివేశారు. వెంటనే ఆమెను గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించిందని ధ్రువీకరించారు.

పథకం ప్రకారమే దుష్ప్రచారం

వైఎస్ వివేకా హత్య కేసును మొదటి నుంచి తప్పుదోవ పట్టిస్తున్నారు

- మెడికల్ క్యాంప్‌నకు వెళ్తే నాపై కూడా ఆరోపణలు చేశారు
- సెంట్రల్ జైల్లో బెదిరిస్తే రెడ్ హ్యాండెడ్‌గా దొరికినట్లే
- నేను బెదిరించి ఉంటే దస్తగిరి జడ్జికి ఫిర్యాదు చేసి ఉండొచ్చు కదా..
- మా నాన్న బెయిల్ పిటిషన్ వేయగానే కట్టుకథ అల్లుతున్నారు
- నర్రెడ్డి సునీత డైరెక్షన్‌లో అప్రూవర్ దస్తగిరి యాక్షన్ చేస్తున్నాడు
- హైకోర్టులో నా తండ్రి బెయిల్ పిటిషన్‌ను అడ్డుకోవడానికే ఇదంతా
- వైఎస్ వివేకా కేసులో మోస్ట్ ఎఫెక్టెడ్ ఫ్యామిలీ మాదే
- మా నాన్న చేయని తప్పునకు జైలులో ఉన్నారు
- మీడియాతో దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి తనయుడు డాక్టర్ దేవిరెడ్డి చైతన్యరెడ్డి



సాక్షి ప్రతినిధి, కడప: 'మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మొదటి నుంచి పథకం ప్రకారం మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. చిన్న ఆధారం దొరికితే దానిచుట్టూ కట్టుకథ అల్లు తున్నారు. అలాంటి కట్టుకథే కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని జైలుకెళ్లి బెదిరించానని చెప్పడం'.. అని వైఎస్సార్‌సీపీ నేత దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి తనయుడు డాక్టర్ దేవిరెడ్డి చైతన్యరెడ్డి అన్నారు. వైఎస్సార్ జిల్లా కేంద్రం కడపలోని శంకర్ ఆసుపత్రిలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను జైలుకెళ్లి దస్తగిరిని బెదిరించానని, రూ.20 కోట్లు ఆఫర్ ఇచ్చామని చెబుతున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవంలేదన్నారు. కడప సెంట్రల్ జైలులో మెడికల్ క్యాంపు నవంబరులో నిర్వహించారని.. అది అంతకు మూడునెలల ముందు ఖరారైందన్నారు. క్యాంపు ప్రారంభం నుంచి జైలు సూపరింటెండెంట్, డిప్యూటీ సూపరింటెండెంట్, పది మంది జైలు అధికారులు తమతోనే ఉన్నారని, సహచర వైద్యులు ఖైదీల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని చికిత్స అందించాక తాము బయటికి వచ్చేశామన్నారు. దీన్ని ఆసరాగా తీసుకుని ఓ పెద్ద కట్టుకథ అల్లారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

సెంట్రల్ జైలులో అడుగడుగునా సీసీ కెమెరాలు ఉంటాయి. జైలు అధికారులు ఉంటారు.. అంత పటిష్ట రక్షణ ఉన్న ప్రాంతంలోకి బుద్ధి ఉన్న వారు ఎవరైనా వెళ్లి బెదిరిస్తారా? అలాచేస్తే రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోరా? వెంటనే ఫిర్యాదుచేస్తే సీసీ ఫుటేజీ అధారంగా చర్యలు తీసుకుంటారు కదా.. నేను నిజంగానే బెదిరించి ఉంటే దస్తగిరి అప్పుడే జైలు అధికారులకుగానీ, జిల్లా లీగల్ సెల్ అథారిటీ వారికిగానీ, ఎందుకు ఫిర్యాదు చేయలేదు? రిమాండ్ ఖైదీగా పలుమార్లు కోర్టుకు హాజరైన దస్తగిరి న్యాయమూర్తులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు? మూడునెలల తర్వాత మీడియా ముందు రావడమేమిటి? ఇంకొన్నినెలలు గడిస్తే సీసీ ఫుటేజీ దొరకదని పక్కా క్రిమినల్ మైండ్‌తో ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు.

బెయిల్ పిటిషన్ వేయగానే: ఇక ఈ దుష్ప్రచారం చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. మా నాన్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి బెయిల్ పిటిషన్ వేయగానే తెరపైకి కట్టుకథలు వస్తున్నాయి. గతంలో కూడా ఇలాగే సీబీఐ అధికారి డ్రైవర్‌ను బెదిరించినట్లు కుట్రచేశారు. పోలీసు అధికారులు విచారిస్తే అలాంటి ఘటన ఎక్కడా చోటు చేసుకోలేదన్నారు. ప్రస్తుతం హైకోర్టులో బెయిల్ పిటిషన్ నడుస్తున్నందున దాన్ని అడ్డుకోవడానికే ఇలా కొత్త కారణాలు సృష్టిస్తున్నారు. దస్తగిరి ఏదో ఒక ఆరోపణ చేయడం, ఆ వెంటనే నర్రెడ్డి సునీత కోర్టులో అఫిడవిట్ వేయడం క్రమం తప్పకుండా జరుగుతోంది. నర్రెడ్డి సునీత డైరెక్షన్‌లో అప్రూవర్ దస్తగిరి యాక్షన్ చేస్తున్నాడు. ఏకంగా ఎంపీ, సీఎం స్థాయి వారిని కూడా టార్గెట్ చేసి మాట్లాడుతున్నాడంటే అతని దురుద్దేశం అర్థమవుతోంది కదా.

అప్రూవర్‌గా మారడమే వింత..
నిజానికి.. నేరానికి పాల్పడిన వ్యక్తి అప్రూవర్‌గా మారడం భారత న్యాయవ్యవస్థలో తొలిసారి ఈ కేసులోనే చోటుచేసుకుంది. తాను చేసింది తప్పు అని పశ్చాత్తాపం పడినప్పుడే ఒక వ్యక్తి అప్రూవర్‌గా మారతాడు. కానీ, కేసులో తనకెలాంటి సంబంధంలేదని దస్తగిరి ముందే ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేశాడు. అందుకు నర్రెడ్డి సునీతగానీ, సీబీఐ వారుగానీ అభ్యంతరం చెప్పలేదు. ముందస్తు బెయిల్ వచ్చిన వెంటనే దస్తగిరి అప్రూవర్‌గా మారిపోయాడు. కానీ, వాస్తవాలు పరిశీలిస్తే.. అంతకుముందు ఆగస్టు లోనే వివేకానందరెడ్డిని నరికి చంపామని మీడియాతో దస్తగిరి మాట్లాడుతాడు.. ముందస్తు బెయిల్ పిటిషన్‌లో తనకేమి తెలీదని కోర్టుకు చెబుతాడు.. అయినప్పటికీ నర్రెడ్డి సునీత అభ్యంతరం చెప్పరు. దీన్నిబట్టి.. సీబీఐ, సునీత, దస్తగిరి మధ్య కుదిరిన ఒప్పందం మేరకే ఆరోపణలు చేస్తున్నారని అర్థమవుతోంది. హత్యచేసిన వ్యక్తి అప్రూవర్‌గా మారడం సరైంది కాదని మేం పిటిషన్ వేస్తే సుప్రీంకోర్టు సైతం అంగీకరించింది. కరెక్ట్ పర్సన్ వచ్చి ఈ పిటిషన్ వేయాలని జడ్జి అభిప్రాయపడ్డారు. సునీత, దస్తగిరి క్లోజ్ ఫ్రెండ్స్ కావడంవల్లే దానిని కోర్టు దృష్టికి తీసుకెళ్లడంలేదు. ఇంత ఘోరంగా ఈ హత్య కేసులో నర్రెడ్డి సునీత, దస్తగిరి కుమ్మక్కై వ్యవహరిస్తున్నారు.

రంగన్న ప్రత్యక్ష సాక్షిగా ఉన్నా..
ఇక వాచ్‌మన్ రంగన్న ప్రత్యక్ష సాక్షిగా స్టేట్‌మెంట్ ఇచ్చాడు. నలుగురిని గుర్తుపట్టి వారి పేర్లు చెప్పాడు. అయినప్పటికీ నలుగురిలో ఒకర్ని అప్రూవర్‌గా తీసుకొస్తారు. ఇదంతా ప్రణాళికబద్ధంగా చేస్తున్నారని అర్థమవుతుంది. హత్యలో స్వయంగా పాల్గొన్నానని చెప్పిన దస్తగిరి ముందస్తు బెయిల్ కోసం కోర్టుకెళ్తే సీబీఐ నో అబ్జెక్షన్ చెబుతోంది. కోర్టులో ఎవరు బెయిల్ పిటిషన్ వేసినా ఇంప్లీడ్ అయ్యే నర్రెడ్డి సునీత, దస్తగిరి ముందస్తు బెయిల్ పట్ల మౌనం వహిస్తుంది. అప్రూవర్ ముసుగులో కోర్టును కూడా తప్పుదారి పట్టిస్తున్నారు.

వాస్తవాలు మభ్యపెట్టి..
మరోవైపు.. ఘటన స్థలంలో లెటర్ ఉందని పీఏ కృష్ణారెడ్డి చదివి వినిపిస్తే దాచిపెట్టమని వారే చెబుతారు. రక్తగాయాలు ఉన్నాయని చెప్పినా, హార్ట్ అటాక్ కారణంగా కింద పడినప్పుడు దెబ్బలు తగిలి ఉంటాయని ఊహించామని ఆమె చెబుతోంది. అసలు హార్ట్‌అటాక్ అనే ప్రచారం సునీత కుటుంబం నుంచే మొదలైంది. అలాగే, వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని మాజీమంత్రి ఆదినారాయణరెడ్డి మొదట మీడియా ముందుకొచ్చి చెబుతారు. మరోవైపు.. హత్యచేసిన వ్యక్తులు పరారీ కాకుండా డాక్యుమెంట్ల కోసం వెతికామని దస్తగిరి స్వయంగా వెల్లడించాడు. వీటన్నింటినీ నిగ్గు తేల్చాల్సిందిగా నర్రెడ్డి సునీత కోరకపోవడంలోనే అసలు కుట్ర దాగి ఉంది.

చివరి చార్జిషీట్ దాఖలుచేసి ఏడు నెలలవుతున్నా..

ఈ కేసు చివరి చార్జ్‌షీట్ దాఖలుచేసి ఏడు నెలలవుతోంది. మోస్ట్ ఎఫెక్టెడ్‌గా ఉన్న మా కుటుంబం ఏనాడు మీడియా ముందుకు రాలేదు. ఇప్పుడు బెయిల్ పిటిషన్ కోర్టులో ఉండగా, కొత్తగా నాపై దుష్ప్రచారం చేస్తున్నారు కాబట్టే రావాల్సి వచ్చింది. మరోవైపు.. నర్రెడ్డి సునీత గూగుల్ టేకౌట్ గురించి, ఎంపీ వాట్సాప్ గురించి చెబుతోంది. నెట్ ఆన్‌లో ఉంటే వాట్సాప్ ఆటోమేటిక్‌గా యాక్టివ్‌గా ఉంటుంది కదా.. ముందు గూగుల్ టేకౌట్ పేరుతో మభ్యపెడుతూ వచ్చారు. తర్వాత పొరపాటు పడ్డామని స్వయంగా సీబీఐ కోర్టుకు విన్నవించారు. గూగుల్ టేకౌట్ అనేది కిలోమీటర్ పరిధిలో ఉంటుందన్న వాస్తవాన్ని విస్మరించి దుష్ప్రచారం చేశారు. ఎంపీ కాకముందు, రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి వైఎస్ అవినాష్‌రెడ్డి, మా నాన్న ఇద్దరూ ప్రతిరోజు కలిసి తిరగడమే కాక నిత్యం ఫోన్‌లో టచ్‌లో ఉంటారు. ఆ రోజు మాత్రమే ఫోన్‌లో మాట్లాడినట్లు చెప్పుకొస్తున్నారు. అసలు.. వివేకా హత్యతో అవినాష్‌రెడ్డి కుటుంబానికి, మా కుటుంబానికి ఎలాంటి సంబంధంలేదు. కాకపోతే పథకం ప్రకారం పన్నిన కుట్రలో ఇరుక్కున్నాం. చెయ్యని తప్పుకు మా నాన్న జైల్లో ఉన్నారు.

రెచ్చిపోయిన మావోయిస్టులు

- ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ నేత హత్య

చర్ల: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులు మరోమారు రెచ్చిపోయారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణాన ఆ రాష్ట్రంలో అధికార బీజేపీ నేతను హతమార్చారు. బీజాపూర్ జిల్లా కేంద్రానికి చెందిన బీజేపీ నేత కట్ల తిరుపతి (49) శుక్రవారం రాత్రి అదే జిల్లాలోని తోయినార్‌లో జరిగిన ఓ వివాహానికి హాజరై తిరిగి బీజాపూర్ బయల్దేరారు. మార్గమధ్యలో మావోయిస్టు పార్టీ యాక్షన్ టీమ్‌కు చెందిన నలుగురు సభ్యులు ఆయనను అడ్డగించి కత్తులతో పొడిచి పారిపోయారు. అపస్మారక స్థితిలో ఉన్న తిరుపతిని గుర్తించిన తోయినార్ గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు అంబులెన్స్‌లో బీజాపూర్ జిల్లా కేంద్రానికి తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. ఈ ఘటనను బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ ధ్రువీకరించారు.

వాయుసేన ఎన్‌టీఎస్‌కు 75 ఏళ్లు

సాక్షి, హైదరాబాద్: భారత వాయుసేనలో అత్యంత కీలకమైన నేవిగేషన్ ట్రైనింగ్ స్కూల్(ఎన్‌టీఎస్) 75 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా బేగంపేటలోని ఎయిర్ ఫోర్స్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌టీఎస్‌లో నిర్వహించిన వేడుకల్లో కమాండింగ్ ఆఫీసర్ గ్రూప్ కెప్టెన్ మనోరంజన్‌దాస్, ట్రైనింగ్ కమాండ్ చీఫ్ ఎయిర్ ఆఫీసర్ ఎయిర్ మార్షల్ ఆర్.రాధిష్‌లు పాల్గొన్నారు. 1946లో రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో తొలిసారిగా నేవిగేషన్ యూనిట్‌ను ప్రారంభించినట్టు గుర్తు చేసుకున్నారు. తొలుత జోధ్‌పూర్‌లో, తర్వాత 1967లో బేగంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ప్రాంతంలోకి నేవిగేషన్ అండ్ సిగ్నల్స్ స్కూల్‌ను తరలించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎయిర్ ఫోర్స్ సిబ్బంది, మాజీ ఉద్యోగులు పాల్గొన్నారు.

స్పెషల్ పోలీస్ అసిస్టెంట్ పోస్ట్ అమలుకు వినతి

సాక్షి, హైదరాబాద్: గత ప్రభుత్వ హయాంలో 2017లో జారీ చేసిన స్పెషల్ పోలీస్ అసిస్టెంట్ పోస్టును, ఐదేళ్ల పెండింగ్‌లో పెట్టిన యూనిఫాం అలవెన్సును అమలుచేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ మంత్రి కొండా సురేఖకు తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది. సంఘం ప్రతినిధులు గురువారం సచివాలయంలో మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించారు. తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు సంఘ నేతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం అధ్యక్షుడు పుప్పాల అశోక్ తదితరులున్నారు.

రాడిసన్ హోటల్‌కు నోటీసులు సిద్ధం

- డైరెక్టర్ క్రిష్, చరణ్‌ల మూత్ర పరీక్షలో నెగెటివ్ రిజల్ట్

గచ్చిబౌలి (హైదరాబాద్): డ్రగ్స్ పార్టీ కేసులో రాడిసన్ బ్లూ హోటల్ మేనేజ్‌మెంట్‌కు నోటీసులు ఇచ్చేందుకు గచ్చిబౌలి పోలీసులు సిద్ధమయ్యారు. త్వరలో నోటీసులు జారీ చేసి మేనేజ్‌మెంట్‌పై కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. మంజీరా గ్రూప్ డైరెక్టర్ గజ్జల వివేకానంద రాడిసన్ హోటల్‌లో విచ్చల విడిగా డ్రగ్ పార్టీలు నిర్వహించిన నేపథ్యంలో మేనేజ్‌మెంట్‌కు నోటీసులు ఇవ్వాలని పోలీసులు నిర్ణయించారు. కొకైన్ సేవించారన్న అభియోగంలో డైరెక్టర్ క్రిష్, చరణ్ మూత్ర నమూనాల పరీక్షలలో నెగెటివ్ వచ్చిందని పోలీసులు తెలిపారు. బ్లడ్ శాంపిల్స్‌ను కోర్టు అనుమతితో ఎఫ్‌ఎస్‌ఎల్‌కు పంపనున్నారు. ఎఫ్‌ఎస్‌ఎల్ రిపోర్ట్ వస్తేనే వారు కొకైన్ సేవించారా లేదా అనేది స్పష్టమవుతుందని చెప్పారు. గోవాలో ఉండే అబ్దుల్ నుంచి హైదరాబాద్‌కు చెందిన రెహ్మాన్‌కు కొకైన్ చేరినట్లు పోలీసులు గుర్తించారు. విజయవాడకు చెందిన శ్వేత విచారణకు వస్తానని పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. అలాగే లిషీ తల్లి పోలీసులను కలవగా విచారణకు తీసుకురావాలని ఆమెతో చెప్పినట్లు తెలిపారు.



వారణాసి నుంచే... మళ్లీ మోదీ

బీజేపీ లోక్‌సభ ఎన్నికల సమరభేరి

195 మందితో తొలి జాబితా విడుదల

గాంధీనగర్ నుంచి షా, లక్నో నుంచి రాజ్‌నాథ్

- మొత్తం 34 మంది కేంద్ర మంత్రులకు చోటు
- లోక్‌సభ బరిలో మాజీ సీఎం శివరాజ్‌సింగ్
- తెలంగాణలో 9 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన
- జాబితాలో 28 మంది మహిళలకు చోటు
- 20 శాతం మంది సిట్టింగులకు మొండిచేయి
- కేంద్ర మంత్రి మీనాక్షీ లేఖి, హర్షవర్ధన్‌కు నో టికెట్
- వివాదాస్పద ఎంపీలు ప్రజ్ఞాసింగ్, బిధురికి కూడా
- లేఖి స్థానంలో సుష్మా స్వరాజ్ కూతురు బాసురి


మీనాక్షీ లేఖి


బాసురీ స్వరాజ్

సాక్షి, న్యూఢిల్లీ: అధికార బీజేపీ లోక్‌సభ సమర శంఖం పూరించింది. విపక్ష ఇండియా కూటమి ఇంకా పొత్తుల ఖరారు ప్రయత్నాల్లో ఉండగానే, ఎన్నికల షెడ్యూలైనా రాకముందే ఏకంగా 195 మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసింది! ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో శనివారం సాయంత్రం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే ఈ మేరకు మీడియాకు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి వరుసగా మూడోసారి పోటీ చేయనున్నారు. ఈసారి మరింత బంపర్ మెజారిటీతో ఆయన ఘనవిజయం సాధిస్తారని తావ్డే ధీమా వెలిబుచ్చారు. పలు రాష్ట్రాల్లో మరింతగా చొచ్చుకుపోయి ఎన్డీఏ కూటమిని ఇంకా బలోపేతం చేయడమే లక్ష్యంగా జాబితాను రూపొందించినట్టు ఆయన వెల్లడించారు. ఇక గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, లక్నో నుంచి రాజ్‌నాథ్ సింగ్, రాజస్థాన్‌లోని కోటా నుంచి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బరిలో దిగుతున్నారు. యూపీలో కాంగ్రెస్ కంచుకోట అమేథీలో 2019లో ఆ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీని మట్టికరిపించి సంచలనం సృష్టించిన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ మరోసారి అక్కడి నుంచే పోటీ చేయబోతున్నారు. అప్పట్లో రెండుచోట్ల పోటీ చేసిన రాహుల్ వాయనాడ్ నుంచి నెగ్గారు.

తొలి జాబితాలో 34 మంది కేంద్ర మంత్రులకు చోటు దక్కింది. మన్‌సుఖ్ మాండవీయ (పోరుబందర్), భూపేందర్ యాదవ్ (అళ్వార్), శర్బానంద సోనోవాల్ (దిబ్రూగఢ్), గజేంద్రసింగ్ షెకావత్ (జోధ్‌పూర్), అర్జున్ రామ్ మేఘ్వాల్ (బికనేర్), జి.కిషన్‌రెడ్డి (సికింద్రాబాద్), కిరణ్ రిజిజు (అరుణాచల్ వెస్ట్), రాజీవ్ చంద్రశేఖర్ (తిరువనంతపురం), అర్జున్ ముండా (కుంతీ), జ్యోతిరాదిత్య సింధియా (గుణ) తదితరులు వీరిలో ఉన్నారు. టికెట్ దక్కిన మంత్రుల్లో ఏడుగురు రాజ్యసభ సభ్యులు కావడం విశేషం. తొలి జాబితాలోనే ఏకంగా మూడో వంతుకు పైగా స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడం ద్వారా బీజేపీ దూకుడు కనబరచడమే గాక కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమిని తీవ్ర ఒత్తిడిలోకి నెట్టిందని పరిశీలకులు భావిస్తున్నారు.

ఢిల్లీలో నలుగురి మార్పు

దేశ రాజధాని ఢిల్లీని ఈసారి బీజేపీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. అక్కడి ఏడు లోక్‌సభ స్థానాల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి ఈసారి కూడా ఏ అవకాశమూ ఇవ్వొద్దని పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలో తొలి జాబితాలో భాగంగా ఢిల్లీలో ప్రకటించిన ఐదు స్థానాల్లో ఏకంగా నాలుగింట సిట్టింగులను పక్కన పెట్టడం విశేషం! వారిలో విదేశాంగ శాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఖి, కేంద్ర మాజీ మంత్రి హర్షవర్ధన్, పరేశ్ వర్మతో పాటు బీఎస్పీ ఎంపీపై మతపరమైన వ్యాఖ్యలతో పెను వివాదానికి తెర తీసిన రమేశ్ బిధూరి ఉన్నారు. మనోజ్ తివారీ మాత్రమే ఈశాన్య ఢిల్లీ నుంచి మళ్లీ బరిలో దిగుతున్నారు. న్యూఢిల్లీ స్థానం నుంచి లేఖి బదులుగా దివంగత కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ కూతురు బాసురీ పోటీ చేయనుండటం విశేషం. ఇక భోపాల్ నుంచి వివాదాస్పద ఎంపీ సాధ్వీ ప్రజ్ఞా ఠాకూర్‌లకు మొండి చేయి చూపారు. ఆమె స్థానంలో అలోక్ శర్మకు చాన్స్ దక్కింది. మరో కేంద్ర మంత్రి రామేశ్వర్ తేలీకి కూడా టికెట్ దక్కలేదు.

పుష్కలంగా గ్లామర్

సినీ నటులకు తొలి జాబితాలో బాగానే చోటు దక్కింది. భోజ్‌పురి గాయకుడు, నటుడు పవన్ సింగ్ పశ్చిమ బెంగాల్లోని అసన్‌సోల్ నుంచి బరిలో దిగుతున్నారు. సిట్టింగులు హేమమాలిని (మథుర), రవికిషన్, మహేశ్‌శర్మ, బఘేల్, సాక్షి మహారాజ్‌కు చాన్స్ దక్కింది.

ఇద్దరు మాజీ సీఎంలు

బీజేపీ తొలి జాబితాలో ఇద్దరు మాజీ సీఎంలున్నారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ విదిశ స్థానం నుంచి లోక్‌సభ బరిలో దిగుతున్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ఘనవిజయం సాధించినా అధినాయకత్వం ఆయన్ను సీఎంగా కొనసాగించలేదు. ఇక త్రిపుర మాజీ సీఎం బిప్లవ్‌దేవ్ త్రిపుర వెస్ట్ నుంచి బరిలో ఉన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాకు ఖేరి నుంచి మళ్లీ అవకాశమివ్వడం విశేషం. ఆయన కుమారుడు ఆశిష్‌పై 2021లో యూపీలోని లఖీంపూర్ ఖేరీలో రైతులపైకి కారు పోనిచ్చి నలుగురిని పొట్టన పెట్టుకున్నారంటూ ఆరోపణలున్నాయి.

యూపీ నుంచి 51 మంది

బీజేపీకి అత్యంతకీలకమైన ఉత్తరప్రదేశ్‌కు తొలి జాబితాలో అగ్రతాంబూలం దక్కింది. 195లో యూపీ నుంచి 51 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. 2019లో యూపీలో 80 సీట్లకు గాను బీజేపీ 62 చోట్ల నెగ్గింది. మధ్యప్రదేశ్‌లో 24, పశ్చిమ బెంగాల్‌లో 20, గుజరాత్, రాజస్తాన్ల నుంచి 15 చొప్పున, కేరళ నుంచి 12, అస్సాం, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ నుంచి 11 చొప్పున, తెలంగాణ నుంచి 9, ఢిల్లీ నుంచి 5, ఉత్తరాఖండ్ నుంచి 3, అరుణాచల్‌ప్రదేశ్, జమ్మూ కశ్మీర్ నుంచి రెండేసి సీట్లతో పాటు గోవా, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, డామన్ డయ్యూ స్థానాలకు కూడా అభ్యర్థుల వెల్లడి జరిగింది. 195 మందిలో 28 మంది మహిళలు, 57 మంది ఓబీసీలు, 27 మంది ఎస్సీలు, 18 మంది ఎస్టీలకు స్థానం లభించింది. 47 స్థానాల్లో 50 ఏళ్ల లోపువారికి అవకాశం కల్పించారు.

సుదీర్ఘ చర్చల తర్వాతే...

తొలి జాబితా రూపకల్పన కోసం బీజేపీ భారీ కసరత్తే చేసింది. ప్రకటనకు ముందు గురువారం రాత్రి పొద్దుపోయేదాకా మోదీ సారథ్యంలో అగ్ర నాయకత్వం సుదీర్ఘంగా చర్చోపచర్చలు జరిపింది. సిట్టింగుల పనితీరుపై నిశిత పరిశీలన, కొంతకాలంగా జరిపిన పలు లోతైన సర్వేలతో పాటు నమో యాప్ తదితర వివరాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరిగినట్టు చెబుతున్నారు. తొలి జాబితాలో ప్రకటించిన 195 స్థానాల్లో 155 చోట్ల 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నెగ్గింది. ఆ 155 మంది సిట్టింగుల్లో ఏకంగా 20 శాతం మందికి ఈసారి టికెట్లివ్వకపోవడం విశేషం! ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా 370కి పైగా, ఎన్డీఏ కూటమి 400 పై చిలుకు స్థానాల్లో నెగ్గాలని బీజేపీ లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2019 ఎన్నికల్లో బీజేపీ 303 సీట్లు గెలుచుకుంది.



చిరుత నవ్వింది!

చిరుతలు దుమ్ము రేపుతున్నాయి. దేశమంతటా యమా స్పీడుతో దూసుకెళ్తున్నాయి. గత నాలుగేళ్లలో దేశవ్యాప్తంగా చిరుతల సంఖ్యలో 8 శాతం పెరుగుదల నమోదైంది. మధ్యప్రదేశ్‌తో సహా పలు రాష్ట్రాల్లో వాటి సంఖ్య బాగా పెరిగింది. కాకపోతే తెలంగాణతో పాటు కొన్ని రాష్ట్రాల్లో చిరుతలు తగ్గుతుండటం కాస్త కలవరపెట్టే అంశమేనని కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను మరింతగా పెంచాల్సిన అవసరం చాలా ఉందని పేర్కొంది.

8% పెరిగిన చిరుతల సంఖ్య ● 12,852 నుంచి 13,874కు పెరుగుదల ● తాజా నివేదికలో వెల్లడించిన కేంద్రం ● మధ్యప్రదేశ్‌లో అత్యధిక పెరుగుదల ● తెలంగాణ తదితర రాష్ట్రాల్లో తగ్గుదల

2018లో భారత్‌లో 12,852గా ఉన్న చిరుతపులుల సంఖ్య 2022 నాటికి 13,874కు పెరిగిందని కేంద్రం వెల్లడించింది. 'భారత్‌లో చిరుతల స్థితిగతులు–2022' పేరిట తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈ మేరకు పేర్కొంది. చిరుతల సంఖ్యలో మధ్యప్రదేశ్ టాప్‌లో నిలిచింది. అక్కడ 3,907 చిరుతలున్నట్టు తేలింది. తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర (1,985), కర్నాటక (1,879) నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా మాత్రం చిరుతల సంఖ్యలో గత నాలుగేళ్లలో తగ్గుదలే నమోదైంది. ఆవాస ప్రాంతాలతో పాటు ఆహార లభ్యత కూడా తగ్గిపోవడం, చిరుతల వేట విచ్చలవిడిగా పెరగడం వంటివి ఇందుకు ప్రధాన కారణాలు. ''ఫలితంగా చిరుతలు నివాస ప్రాంతాలపైకి వచ్చిపడుతున్నాయి. దాంతో జనం వాటిని హతమారుస్తున్నారు. ఈ ధోరణి కొంతకాలంగా పెరుగుతుండటం ఆందోళనకరం'' అని నివేదిక ఆవేదన వెలిబుచ్చింది. ఇన్ని ప్రతికూలతల మధ్య కూడా చిరుతల సంఖ్య కాస్తో కూస్తో స్థిరంగానే కొనసాగినట్టు తెలిపింది. మొత్తమ్మీద వాటి సంరక్షణకు చేపడుతున్న చర్యలను మరింతగా పెంచాల్సిన అవసరాన్ని సర్వే వెలుగులోకి తెచ్చిందని పేర్కొంది. వన్యప్రాణుల పట్ల భారతీయుల సహన ధోరణి ప్రపంచానికి ఆదర్శం కావాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ సహాయ మంత్రి అశ్వనీకుమార్ చౌబే అభిప్రాయపడ్డారు.

– సాక్షి, నేషనల్‌డెస్క్

సంఖ్య పెరిగినా...

- గత నాలుగేళ్లలో దేశవ్యాప్తంగా 1,022 చిరుతలు పెరిగాయి.
- మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా 486 చిరుతలు పెరిగాయి. పలు ఇతర రాష్ట్రాల్లోనూ పెరుగుదల నమోదైంది.
- శాతాలపరంగా చూసుకుంటే ఏకంగా 282 శాతం పెరుగుదలతో అరుణాచల్‌ప్రదేశ్ టాప్‌లో నిలిచింది.
- కానీ తెలంగాణతో పాటు గోవా, బిహార్, కేరళ, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, ఒడిశాల్లో చిరుతల సంఖ్య తగ్గింది.
- ఒడిశాలోనైతే ఏకంగా నాలుగో వంతు, అంటే 192 చిరుతలు తగ్గాయి.

సర్వే ఇలా...

- దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల పరిధిలో 6.4 లక్షల చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన పులుల సంరక్షణ కేంద్రాలు, అభయారణ్యాల పరిధిలో సమగ్ర సర్వే జరిపారు.
- ఇందుకు ఏకంగా 6.4 లక్షల పనిదినాలు పట్టింది! దీన్ని ప్రపంచంలోకెల్లా అతి విస్తారమైన వన్యప్రాణి సర్వేగా కేంద్రం అభివర్ణించింది.
- చిరుతలను గుర్తించేందుకు 32,803 వ్యూహాత్మక స్థానాల్లో కెమెరా ట్రాప్‌లు ఏర్పాటు చేశారు.
- అలా సమకూరిన 4 కోట్ల పై చిలుకు ఫొటోలను విశ్లేషించారు. వాటిలో చిరుతలకు సంబంధించిన 85 వేల ఫొటోలను గుర్తించారు.
- తద్వారా చిరుతల మొత్తం సంఖ్యను 13,874గా నిర్ధారించారు
- అయితే సర్వేలో దేశంలోని చిరుతల ఆవాస ప్రాంతాల్లో 70 శాతాన్ని మాత్రమే కవర్ చేయగలిగినట్టు కేంద్రం పేర్కొంది.
- హిమాలయాలు, అటవేతర ఆవాసాలు, మెట్ట ప్రాంతాలను సర్వే పరిధి నుంచి మినహాయించారు.
- ఆ లెక్కన భారత్‌లో చిరుతల వాస్తవ సంఖ్య 13,874 కంటే ఇంకా ఎక్కువగా ఉంటుందని వివరించింది.

విశేషాలు ఇవీ...

మధ్య భారతంతో పాటు తూర్పు కనుమల్లో నాలుగేళ్లలో చిరుతలు 8,071 నుంచి 8,820కి పెరిగాయి. అంటే 1.5 శాతం పెరుగుదల నమోదైంది. పశ్చిమ కనుమల్లో 3,387 నుంచి 3,596కు పెరిగాయి. ఈశాన్య కొండప్రాంతాలు, బ్రహ్మపుత్ర వరద మైదానాల్లోనూ అవి 141 నుంచి 349కి పెరిగాయి. 2018లో శివాలిక్ కొండలు, గంగా మైదాన ప్రాంతాల్లో మాత్రం చిరుతలు 1,253 నుంచి 1,109కి, అంటే 3.4 శాతం తగ్గాయి. అయితే, ఉత్తరాఖండ్‌లోని రామ్‌నగర్ అటవీ డివిజన్లో గత నాలుగేళ్లలో చిరుతలు తగ్గగా పులుల సంఖ్య మాత్రం అనూహ్యంగా పెరగడం విశేషం!

బెంగాల్‌లో స్కీములన్నీ స్కాములే

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్వజం

కృష్ణనగర్: పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. స్కీములను స్కాములుగా మార్చడంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ(టీఎంసీ) ప్రభుత్వం మాస్టర్ డిగ్రీ సాధించిందని మండిపడ్డారు. రాష్ట్రంలో పథకాలన్నీ కుంభకోణాలుగా మారాయని ఆరోపించారు. అణచివేత, వారసత్వ రాజకీయాలు, మోసాలు, ద్రోహానికి మమత సర్కారు మారుపేరుగా మారిందని ఆరోపించారు. మోదీ శనివారం పశ్చిమ బెంగాల్‌లో పర్యటించారు. నాడియా జిల్లాలోని కృష్ణనగర్‌లో రూ.15,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. రూ.940 కోట్లకు పైగా విలువైన నాలుగు రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. బెంగాల్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా చర్యలు చేపట్టామని చెప్పారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, నూతన ఉద్యోగాల సృష్టికి ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లోని మొత్తం 42 స్థానాలను బీజేపీ గెలుచుకుంటుందన్నారు.

టీఎంసీ అంటే తూ, మై, ఔర్ కరప్షన్

బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో మహిళలపై అధికార తృణమూల్ కాంగ్రెస్ నాయకులు సాగించిన అకృత్యాల పట్ల ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మమతా బెనర్జీ ప్రభుత్వం బాధిత మహిళలను గోడు వినిపించుకోవడం లేదని, నిందితులను అరెస్టు చేయకుండా కాపాడుతోందని ధ్వజమెత్తారు. ప్రజలు ఎన్నో ఆశలతో నమ్మి అధికారం అప్పగిస్తే ప్రభుత్వం వారి సంక్షేమం కోసం చేసిందేమీ లేదని అన్నారు. ఎన్నికల్లో లబ్ధి కోసం 'మా, మాటీ, మనుష్' అంటూ నినాదాలు చేసే తృణమూల్ కాంగ్రెస్ మన అక్కచెల్లెమ్మలకు రక్షణ కల్పించడం లేదని మండిపడ్డారు. ఎవరిని ఎప్పుడు అరెస్టు చేయాలో నేరగాళ్లే నిర్ణయిస్తున్నారని, పోలీసులు చేతులెత్తేస్తున్నారని చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్‌కు అవినీతి, బంధుప్రీతి తప్ప అభివృద్ధి అంటే ఏమిటో తెలియని ఎద్దేవా చేశారు. టీఎంసీ అంటే తూ, మై, ఔర్ కరప్షన్(నువ్వు, నేను, అవినీతి) దుయ్యబట్టారు.

బిహార్‌లో అరాచక పాలన మళ్లీ రానివ్వం

ఔరంగాబాద్: ప్రధాని మోదీ శనివారం బిహార్‌లో పర్యటించారు. రూ.34,800 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను లాంఛనంగా ప్రారంభించారు. మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఔరంగాబాద్, బెగుసరాయ్ జిల్లాల్లో బహిరంగ సభల్లో మాట్లాడారు. వారసత్వ రాజకీయాలను నమ్ముకున్న నాయకులు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం చేయలేక పోతున్నారని, రాజ్యసభ మార్గం ద్వారా పార్లమెంట్‌లోకి అడుగుపెట్టాలని చూస్తున్నారని చెప్పారు. బిహార్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని అన్నారు.


ఔరంగాబాద్ సభా వేదికపై ప్రధాని మోదీ, సీఎం నితీశ్ సరదా ముచ్చట్లు


ఇక ఎప్పటికీ ఎన్డీయేలోనే ఉంటా: నితీశ్ కుమార్

తన ప్రయాణం ఇకపై ఎప్పటికీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేతోనే అని బిహార్ ముఖ్యమంత్రి, జేడీ(యూ) నేత నితీశ్ కుమార్ స్పష్టం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే 400కుపైగా స్థానాలు కచ్చితంగా గెలుచుకుంటుందని అన్నారు. ఔరంగాబాద్, బెగుసరాయ్ జిల్లాల్లో జరిగిన సభల్లో ఆయన ప్రసంగించారు. అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించడానికి తమ రాష్ట్రానికి వచ్చిన ప్రధాని మోదీకి సాదరంగా స్వాగతం పలుకుతున్నానని చెప్పారు. కొంతకాలం ఎన్డీయేకు దూరమయ్యానని, మళ్లీ తిరిగివచ్చానని, ఇకపై ఇదే కూటమిలో కొనసాగుతానంటూ ప్రధాని నరేంద్ర మోదీకి హామీ ఇస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా నితీశ్‌ను చూస్తూ ప్రధాని మోదీ చిరునవ్వులు చిందించడం విశేషం.

స్పెయిన్ మహిళపై గ్యాంగ్ రేప్

జార్ఖండ్‌లో దారుణం ● ముగ్గురి అరెస్ట్

దుమ్కా: స్పెయిన్‌కు చెందిన ఓ మహిళపై జార్ఖండ్‌లోని దుమ్కా జిల్లాలో సామూహిక అత్యాచారం జరిగింది. ఘటనకు సంబంధించి పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేసి మిగతా వారి కోసం గాలింపు చేపట్టారు. స్పెయిన్‌కు చెందిన ఓ మహిళ(28), ఆమె భర్త(64) మోటారు సైకిళ్లపై బంగ్లాదేశ్ నుంచి బిహార్ వెళ్తున్నారు. వారు శుక్రవారం రాత్రి మార్గమధ్యంలోని కురుమాహాట్ వద్ద రోడ్డు పక్కన టెంట్ ఏర్పాటు చేసుకుని, విశ్రాంతి తీసుకుంటున్నారు. రాత్రి సమయంలో కొందరు దుండగులు వారిపై దాడి చేశారు. మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. అర్ధరాత్రి సమయంలో అటుగా పెట్రోలింగ్ కోసం వచ్చిన పోలీసులు వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. వారికెలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. ఘటనకు సంబంధించి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మరికొందరి కోసం గాలింపు ముమ్మరం చేశారు. బాధిత మహిళపై కనీసం ఎనిమిది స్థానిక యువకులు అత్యాచారానికి పాల్పడి ఉంటారని భావిస్తున్నట్లు ఓ అధికారి చెప్పారు. కాగా, దుమ్కాకు విదేశీయులు వచ్చినట్లు తమకు సమాచారం లేదని ఎస్పీ చెప్పారు. ఈ ఘటనపై ప్రతిపక్షాలు తీవ్రంగా మండిపడ్డాయి. శనివారం జార్ఖండ్‌లో పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ కూడా ఈ ఘటనను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడంపై ఆందోళన వ్యక్తం చేశారు.


అమెరికాలోని ఓహియోలో శనివారం మూడు వాహనాలు ఢీకొని ఓ ట్రక్కు ఇలా వంతెనపై నుంచి ఒరిగిపోయింది

హిమాచల్ కాంగ్రెస్‌లో రగులుతున్న అసమ్మతి

మరో 9 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారన్న కాంగ్రెస్ రెబల్ రాణా

సిమ్లా/చండీగఢ్: హిమాచల్ ప్రదేశ్‌లోని అధికార కాంగ్రెస్‌లో అసమ్మతి రోజురోజుకీ ముదురుతోంది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు రాజిందర్ రాణా సారథ్యంలో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన విషయం తెలిసిందే. అనంతరం అసెంబ్లీలో జరిగిన ఓటింగ్‌కు గైర్హాజరైన వీరిని కాంగ్రెస్ పార్టీ అనర్హులుగా ప్రకటించింది. అదే ఎమ్మెల్యే రాజిందర్ రాణా శనివారం మరో బాంబు పేల్చారు. సీఎం సుఖ్‌వీందర్ సింగ్ సుక్కూ వైఖరితో విసుగుచెందిన మరో తొమ్మిది మంది ఎమ్మెల్యేలు తనతో టచ్‌లో ఉన్నట్లు చెప్పుకున్నారు. రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీకి ఓటేసిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముగ్గురు స్వతంత్రులతోపాటు మరో తొమ్మిది మంది తనతో టచ్‌లో ఉన్నట్లు ఓ ఇంటర్వ్యూలో రాణా చెప్పారు. సీఎం సుక్కూను అబద్ధాలకోరుగా ఆయన అభివర్ణించారు. ఇలా ఉండగా, హిమాచ్ కేబినెట్ సమావేశంలో విధానపర అంశాలపై వాడీవేడి చర్చ అనంతరం మంత్రులు జగత్ నేగి, రోహిత్ ఠాకూర్ అర్ధంతరంగా బయటకు వెళ్లిపోయినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.


గౌతమ్ గంభీర్ అస్త్ర సన్యాసం

ఎన్నికల్లో పోటీ చేయలేనంటూ బీజేపీ అధిష్టానానికి సమాచారం

న్యూఢిల్లీ: మాజీ క్రికెటర్, తూర్పు ఢిల్లీ నియోజకవర్గం ఎంపీ గౌతమ్ గంభీర్ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయబోనంటూ సంకేతాలిచ్చారు. క్రికెట్‌కు సంబంధించిన కార్యక్రమాల్లో బిజీ కానున్నందున తనను రాజకీయ బాధ్యతల నుంచి తప్పించాలంటూ శనివారం ఆయన బీజేపీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. గంభీర్ శనివారం 'ఎక్స్'లో.. 'నాకు రాజకీయ బాధ్యతల నుంచి విరామం ఇవ్వాలంటూ గౌరవ పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశాను. దీనివల్ల రానున్న క్రికెట్ సీజన్‌లో ముందుగా ఒప్పుకున్న కార్యక్రమాలపై దృష్టి పెట్టేందుకు వీలుంటుంది. ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం కల్పించిన గౌరవ ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా జీలకు కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. గంభీర్‌ను ఈసారి ఎన్నికల్లో తూర్పు ఢిల్లీ నియోజకవర్గం నుంచి మార్చొచ్చంటూ వస్తున్న ఊహాగానాల నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడటం గమనార్హం. జార్ఖండ్‌లోని హజారీబాగ్ బీజేపీ ఎంపీ జయంత్ సిన్హా కూడా గౌతమ్ గంభీర్ బాటలోనే నడుస్తున్నారు. తనకు క్రియాశీల రాజకీయాల నుంచి విముక్తి కల్పించాలంటూ పార్టీ చీఫ్ జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశారు.

అమెరికాలో భారతీయుని దారుణ హత్య


వాషింగ్టన్ వర్సిటీ విద్యార్థిని కాల్చి చంపిన దుండగులు



న్యూయార్క్: అమెరికాలో భారతీయులు, భారతీయ అమెరికన్లపై దాడులు కొనసాగుతున్నాయి. పశ్చిమబెంగాల్‌కు చెందిన శాస్త్రీయ నృత్య కళాకారుడొకరిని దుండగులు కాల్చి చంపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మిస్సోరిలోని సెంట్ లూయిస్‌లో మంగళవారం ఈ దారుణం చోటుచేసుకుంది. బీర్భూమ్ జిల్లా సూరికి చెందిన అమర్నాథ్ ఘోష్(34) పీహెచ్‌డీ కోసం అమెరికాలోని వెళ్లారు. వాషింగ్టన్ వర్సిటీలో చేరారు. మంగళవారం ఉదయం 7.15 గంటల సమయంలో నడిచి వెళ్తుండగా సెంట్ లూయిస్ అకాడమీ సమీపంలో దుండగులు కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడి ఆయన అక్కడికక్కడే చనిపోయారు. అమర్నాథ్‌కు తల్లిదండ్రులు, తోబుట్టువులు లేరు. ఆయన మృతి విషయం బంధువులకు ఆలస్యంగా చేరింది. కూచిపూడి, భరతనాట్యాల్లో నిపుణుడైన ఆయన బాలె నేర్చుకుంటూ పిల్లలకు డ్యాన్స్ నేర్పిస్తున్నట్లు ఆయన స్నేహితులు హిమా కుప్ప, రవి కుప్ప తెలిపారు. ఘోష్ మృతిపై షికాగోలోని భారత కాన్సులేట్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. దీనిపై స్థానిక పోలీసులు, యూనివర్సిటీ అధికారులతో చర్చించింది. ఆయనను పొట్టన బెట్టుకున్న దుండగులను తక్షణమే పట్టుకోవాలని కోరింది.

వచ్చే వారంలో కాంగ్రెస్ కీలక భేటీలు

సాక్షి, న్యూఢిల్లీ: రానున్న లోక్‌సభ న్నికల్లో అధికార బీజేపీని ఎదుర్కొనే వ్యూహాలకు పదునుపెట్టి, వాటిని అమలు పరిచే చర్యల్లో భాగంగా వచ్చే వారం రోజుల్లో కాంగ్రెస్ కీలక భేటీలు నిర్వహించనుంది. దేశ వ్యాప్తంగా పార్టీకి తన లక్ష్యాలను వివరించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ), ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికకు స్క్రీనింగ్ కమిటీ, ప్రచారాస్త్రాల ఖరారుకు మేనిఫెస్టో కమిటీలు వారం రోజుల్లో భేటీ అయ్యే అవకాశం ఉంది. పార్టీ అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన సీడబ్ల్యూసీ సమావేశంలో అభ్యర్థుల జాబితా, ఎన్నికల వ్యూహంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆయా రాష్ట్రాల్లో ఇండియా కూటమి పక్షాలతో పొత్తులు, సీట్ల సర్దుబాటు అంశాలపై నేతలకు వివరించే అవకాశాలున్నాయి. రానున్న వారం రోజుల్లో కనీసం 100 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాలని కాంగ్రెస్ భావిస్తోంది.


కుమారుడు అనంత్‌ను ముద్దాడుతున్న ముఖేశ్ అంబానీ

నా జీవితం పూలపాన్పు కాదు

ప్రీ వెడ్డింగ్ వేడుకల్లో అనంత్

- ఆరోగ్య సమస్యల ప్రస్తావన
- ముకేశ్ దంపతుల కంటతడి
- ఆహూతుల్లో భావోద్వేగం

జామ్‌నగర్: అక్షరాలా ఆకాశమంత పందిరి. అంగరంగ వైభవంగా జరుగుతున్న ప్రీ వెడ్డింగ్ వేడుక. ఆహూతులుగా ప్రపంచ స్థాయి సినీ, వ్యాపార, పారిశ్రామిక దిగ్గజాలు. అంతటా ఆనందం వెల్లివిరుస్తున్న వేళ. పెళ్లికొడుకు కాబోతున్న తన చిన్న కుమారుడు అనంత్ మాట్లాడిన మాటలు రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీని కంటతడి పెట్టించాయి. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఏర్పాటైన సువిశాలమైన ప్రాంగణం ఇందుకు వేదికైంది. మూడు రోజుల వేడుకల్లో తొలి రోజు శుక్రవారం అనంత్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచీ తనను వేధిస్తూ వస్తున్న ఆరోగ్య సమస్యలను ప్రస్తావించారు. ''అంతా అనుకుంటున్నట్టు నా జీవితం పూలపాన్పేమీ కాదు. భరించలేని బాధల వాడిముళ్లు చిన్ననాటి నుంచీ విపరీతంగా వేధించాయి. ఒకదాని తర్వాత ఒకటిగా ఆరోగ్య సమస్యలు! కానీ అన్ని బాధలను అధిగమిస్తూ వచ్చానంటే మా అమ్మానాన్నే కారణం! నన్నెంతో అపురూపంగా చూసుకున్నారు. నిరంతరం నా వెన్నంటి నిలిచారు. నా జీవితంలో వారి పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ పెళ్లి వేడుకను నాకు అత్యంత స్పెషల్‌గా మలచేందుకు వాళ్లు, నా కుటుంబ సభ్యులు ఎంతగా కష్టపడ్డారో నాకు మాత్రమే తెలుసు. వాళ్లెవరూ కొద్ది నెలలుగా రోజుకు 3 గంటలకంటే నిద్రే పోలేదు. వేడుకలను ఇంత గొప్పగా తీర్చిదిద్ది నన్ను సంతోషపెట్టేందుకు రోజుకు కనీసం 20 గంటల పాటు కఠోరంగా శ్రమిస్తూ వచ్చారు'' అంటూ ఆద్యంతం ఎమోషనల్‌గా మాట్లాడారు. అనంత్ మాటలను ఆహూతులతో పాటు ఆసాంతం వింటూ, ఆ క్రమంలో ముప్పిరిగొన్న రకరకాల భావోద్వేగాల నడుమ ముకేశ్, నీతా అంబానీ దంపతులు తడి నిండిన కళ్లతో కుమారున్ని ఆప్యాయంగా చూసుకుంటూ ఉండిపోయారు. దాంతో అందరి మనసులూ భారమయ్యాయి.

దిగ్గజాల సందడి

అనంత్, రాధికా మర్చంట్ ప్రీ వెడ్డింగ్ వేడుకలకు ప్రపంచ నలుమూలల నుంచీ ప్రముఖులంతా తరలివచ్చారు. పారిశ్రామిక, సినీ, క్రికెట్ దిగ్గజాలంతా వేడుకల్లో పాల్గొన్నారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్, పారిశ్రామిక దిగ్గజాలు గౌతం అదానీ, కుమార మంగళం బిర్లా, బిగ్ బీ అమితాబ్ బచ్చన్, బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్, సల్మాన్‌ఖాన్, దీపికా పడుకొణె, క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, మహేంద్రసింగ్ ధోని, విరాట్ కోహ్లీతో పాటు పలు దేశాలకు చెందిన రాజకీయ ప్రముఖులు కూడా వీరిలో ఉన్నారు. 1,000 మందికి పైగా వీఐపీలు పాల్గొన్న ఈ వేడుకల్లో ప్రముఖ పాప్ సింగర్ రిహానా ప్రధానాకర్షణగా నిలిచారు. డైమండ్స్, రూడ్‌బోయ్, పోరిటప్ వంటి తన ఆల్‌టైం హిట్ నంబర్స్‌కు ఆడి పాడి ఆహూతులను ఉర్రూతలూగించారు. ప్రఖ్యాత బాలీవుడ్ గాయకుడు అరిజిత్‌సింగ్ తదితరులు ఆహూతులను తమ గానంతో అలరించారు.

గాజాకు అమెరికా మానవతా సాయం

38 వేల ఆహార ప్యాకెట్లు జారవిడిచిన అమెరికా సైన్యం

వాషింగ్టన్: ఒకవైపు ఇజ్రాయెల్ భీకర దాడులు.. మరోవైపు ఆహారం దొరక్క ఆకలి కేకలు.. గాజాలో లక్షలాది మంది పాలస్తీనియన్ల దుస్థితి ఇది. వారికి సాయం అందించేందుకు అగ్రరాజ్యం అమెరికా ముందుకొచ్చింది. బాధితులకు మానవతా సాయం పంపిణీని ప్రారంభించింది. ఆకలి తీర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అమెరికా సైన్యానికి చెందిన సి–130 సరుకు రవాణా విమానాల ద్వారా శనివారం ఉదయం గాజాలో 38 వేల ఆహార ప్యాకెట్లను జారవిడిచారు. 66 పెద్ద బండిళ్లలో ఈ ప్యాకెట్లను భద్రపర్చి, బాధితులకు చేరేలా కిందికి జారవిడిచారు. ఇందుకోసం జోర్డాన్ సహకారంతో మూడు విమానాలను ఉపయోగించినట్లు అమెరికా సైనికాధికారులు తెలిపారు. గాజాలో విమానం ద్వారా ఆహార పదార్థాలు అందించిన అనుభవం జోర్డాన్‌కు ఉంది.

పాక్ వెళ్తున్న ఓడ ముంబైలో నిలిపివేత

అణు, క్షిపణి కార్యక్రమానికి వాడే కీలక యంత్రం ఉన్నట్లు గుర్తింపు

ముంబై: చైనా నుంచి పాకిస్తాన్ వైపు వెళ్తున్న ఓ అనుమానాస్పద ఓడను భారత భద్రతా అధికారులు ముంబైలోని నావసేవ పోర్టులో నిలిపివేశారు. అందులో ఉన్న సామగ్రి పాక్ అణు, బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాలకు సైతం ఉపయోగపడుతుందని గుర్తించారు. మాల్టాకు చెందిన సీఎంఏ సీజీఎం అత్తిలా అనే ఓడ పాక్‌లోని కరాచీ రేవు పట్టణానికి వెళ్తుండగా జనవరి 23వ తేదీన కస్టమ్స్ అధికారులు తనిఖీలు జరిపారు. మొత్తం 22 టన్నుల బరువున్న ఈ సామగ్రిలో ఇటలీ తయారీ కంప్యూటర్ న్యూమెరికల్ కంట్రోల్(సీఎన్‌సీ)అనే యంత్రం ఉన్నట్లు గుర్తించారు. అత్యంత కచ్చితత్వంతో పనిచేసే ఈ యంత్రాన్ని కంప్యూటర్‌తో ఆపరేట్ చేయొచ్చు. అనంతరం దీనిని పరిశీలించిన రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో)అధికారులు సైతం ఇదే విషయాన్ని ధ్రువీకరించారు.





నృత్య మనోహారం

ఖైరతాబాద్: పీపుల్స్ ప్లాజా వేదికగా కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ సంస్కృతి మహోత్సవాలు–2024 శనివారం ప్రారంభమయ్యాయి. 5వ తేదీ వరకు కొనసాగే ఈ ఉత్సవాలను మహారాష్ట్ర గవర్నర్ రమేశ్‌బైస్ ప్రారంభించారు. 'ఐకమత్యంతో మెలగాలి (యూనిటీ ఇన్ డైవర్సిటీ)' అనే నినాదంతో సాగిన వేడుకల్లో అస్సాం, గుజరాతీ, మరాఠీ, పంజాబీ, కోయ నృత్యాలతో పాటు జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉదయ్‌పూర్, రాజస్థాన్, మహారాష్ట్ర, నాగ్‌పూర్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, కేరళ, మణిపూర్, వెస్ట్‌బెంగాల్ కళాకారులు సంప్రదాయ నృత్యాలతో అలరించారు.




'ఎలివేటెడ్' ఎఫెక్ట్..

షట్టర్స్ క్లోజ్

70 శాతం వ్యాపార కేంద్రాలపై ప్రభావం

- నష్ట పరిహారంపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం
- ఆందోళనలో వ్యాపారులు, భవన యజమానులు



కంటోన్మెంట్: రాజీవ్ రహదారి, ఎన్‌హెచ్–44 మార్గాల్లో ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్‌ల నిర్మాణంతో కంటోన్మెంట్‌లోని వ్యాపార కేంద్రాలు దాదాపు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది. 70 శాతానికి పైగా వ్యాపార కేంద్రాలు ఈ రెండు మార్గాల్లోనే ఉన్నాయి. గరిష్టంగా 100 అడుగుల వెడల్పు మాత్రమే ఉన్న ఈ రోడ్లను 200 అడుగులకు విస్తరించనున్నారు. దీంతో ఈ రెండు మార్గాల్లో కొనసాగుతున్న వ్యాపారాలు ప్రశ్నార్థకం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా కంటోన్మెంట్‌కు సంబంధించి ఎస్ఆర్‌డీపీ ఎలివేటర్ కారిడార్ అనుమతులపైనే దృష్టిసారించింది. ఈక్రమంలో కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వారం రోజుల్లోనే ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసే అవకాశం ఉంది.

వైఎస్ఆర్ హయాంలోనే ప్రతిపాదనలు..

ఉత్తర తెలంగాణతో హైదరాబాద్‌ను కలిపేందుకు రాజీవ్ రహదారి, ఎన్‌హెచ్–44 ప్రధాన మార్గాలు. ఎన్‌హెచ్–44 మార్గంలో బోయిన్‌పల్లి చెక్‌పోస్టు వరకు 200 అడుగులకు పైగా వెడల్పు గల సర్వీసు రోడ్లు ఉండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేవు. రాజీవ్ రహదారి మాత్రం హంకీపేట నుంచి ప్యాట్నీ సెంటర్ వరకు ఇరుకుగా ఉంది. దీంతో ఈ మార్గంలో ట్రాఫిక్ ఇక్కట్లు అనేకం. ఈ నేపథ్యంలో 2004లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ హయాంలో రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు చేపట్టారు. ఈ మార్గాన్ని 150 అడుగుల మేరకు విస్తరించాలని నిర్ణయించారు. అయితే, ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. 2014లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ మార్గాల విస్తరణకు చర్యలు చేపట్టింది. కాగా, మిలటరీ స్థల సేకరణ కోసం కేంద్రాన్ని ఒప్పించడంలో జాప్యం జరిగింది. దీంతో పదేళ్లుగా పనులు కార్యరూపం దాల్చలేదు. తాజాగా, రాష్ట్ర ప్రభుత్వం ఇదే అంశంపై కేంద్రంతో సంప్రదింపులు చేపట్టడంతో ఎట్టకేలకు పూర్తిస్థాయి అనుమతులు జారీ అయ్యాయి.

విలువైన స్థలాలకు ప్రమాదం..

రాజీవ్ రహదారి మార్గంలో ప్యాట్నీ నుంచి తిరుమలగిరి లాల్‌బజార్ వరకు దారికి ఇరువైపులా పెద్ద సంఖ్యలో భారీ వ్యాపార కేంద్రాలు ఉన్నాయి. రహదారి విస్తరణతో పరేడ్‌గ్రౌండ్, జింఖానా మైదానాల్లో కొంత స్థలంతో పాటు టివోలీ గార్డెన్స్, టివోలీ థియేటర్స్, మిలీనియం గార్డెన్స్, ఎన్‌సీసీ హెడ్ క్వార్టర్స్, కేంద్రీయ విద్యాలయ సంఘటన్, కేవీ పికెట్ స్కూల్‌కు సంబంధించి విలువైన స్థలాలు కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రఖ్యాత సికింద్రాబాద్ క్లబ్‌లో దాదాపు రెండెకరాలు కూడా మాయమవుతాయి. అక్కడ నుంచి విక్రమ్‌పురి, పీఅండ్‌టీకాలనీ, కార్ఖానా, వాసవీకాలనీ, ఎల్‌బీకాలనీ నుంచి తిరుమలగిరి వరకు వందలాది కమర్షియల్ భవనాలున్నాయి. ఇకపై ఆయా దుకాణాలతో పాటు తిరుమలగిరి ఫుట్‌బాల్ గ్రౌండ్ కూడా మాయం కానుంది. ఎలివేటెడ్ కారిడార్లు కార్యరూపం దాలిస్తే కంటోన్మెంట్ అంతర్గత రోడ్లపై ట్రాఫిక్ రద్దీ పూర్తిగా తగ్గుతుంది. కానీ, అదే స్థాయిలో వ్యాపార అవకాశాలు కూడా తగ్గుతాయి. అయితే, ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పూర్తయితే కంటోన్మెంట్‌లోనూ ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవు. అంతేకాదు ఉత్తర తెలంగాణలోని రామగుండం, కరీంనగర్, సిద్దిపేట మార్గం, నిజామాబాద్, తూప్రాన్ మార్గాల్లో ఇక్కట్లు లేని ప్రయాణం అందుబాటులోకి రానుంది.

ఆందోళనలో యజమానులు..

ఎలివేటెడ్ కారిడార్ కోసం అవసరమైన రక్షణ శాఖ భూముల వివరాలు తెలిపిన అధికారులు.. ప్రైవేటు స్థలాల సమాచారం మాత్రం వెల్లడించలేదు. దీంతో రోడ్డు విస్తరణ బారిన పడే భవనాల యజమానులు ఆందోళన చెందుతున్నారు. నష్ట పరిహారం విషయంలోనూ ఎలాంటి స్పష్టత లేకపోవడంతో వారంతా మరింత గందరగోళానికి గురవుతున్నారు. గతంలో రోడ్లపై మార్కింగ్ చేసినప్పుడు కొందరు గ్రూపులవారీగా సంఘటితమయ్యారు. అయితే, విస్తరణ కోసం రక్షణ శాఖ స్థలాల కేటాయింపుపై జాప్యం జరుగుతుండటంతో ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ఖరారు కావడంతో నష్టపరిహారం అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఇదిలా ఉండగా, సికింద్రాబాద్ క్లబ్ ఎదురుగా దాదాపు రెండెకరాల విస్తీర్ణంలో ఓ భారీ భవన నిర్మాణం ఇటీవల మొదలైంది. కంటోన్మెంట్‌లోనే అతిపెద్ద భవనంగా రూపొందుతున్న ఈ నిర్మాణంలో మెజారిటీ భాగం విస్తరణ బారిన పడే ప్రమాదముంది. దీంతో పాటు ఈ మార్గంలో నిర్మాణ దశలో ఉన్న పలు భవనాలపై ప్రతికూల ప్రభావం పడనుంది.

సమాన పరిహారం ఇవ్వాలి



రాజీవ్ రహదారి విస్తరణ వల్ల ఈ మార్గంలో వ్యాపారులకు, భవన యజమానులకు తీవ్ర నష్టం జరుగుతుంది. వాసవీకాలనీలోని పలు భవనాలు కనుమరుగు అవుతాయి. నష్టపరిహారం కోసం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గతంలోనే పోరాటానికి సన్నద్ధమయ్యాం. విస్తరణతో స్థలాలు, భవనాలు కోల్పోయే వారికి సమాన విలువ గల భూమి లేదా పరిహారం అందించాలి. అంతేకాకుండా ప్రత్యామ్నాయంగా తదుపరి లేన్‌లలో కొత్తగా నిర్మించే భవనాలకు ఎఫ్ఎస్ఐ మినహాయింపులు ఇవ్వాలి.

– సతీశ్‌గుప్తా, సామాజిక కార్యకర్త

ఎన్నికల్లో ప్రలోభాలకు తావివ్వొద్దు

జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్



సాక్షి, సిటీబ్యూరో: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ప్రలోభాలకు గురి కాకుండా.. నగదు పంపిణీని అరికట్టేందుకు విస్తృతంగా చర్యలు చేపట్టాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ అధికారులను ఆదేశించారు. నోటిఫికేషన్‌కు ముందు చేపట్టాల్సిన చర్యలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా నోడల్ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం నియంత్రణకు ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ మద్యాన్ని సీజ్ చేయాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. అన్ని మద్యం షాపుల దగ్గర సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రూ.10 లక్షలు పైబడిన నగదు తరలింపుపై ఫిర్యాదులు అందిన తక్షణమే విచారణ చేపట్టాలని ఆదాయ పన్ను శాఖ నోడల్ అధికారిని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు తావివ్వకుండా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని సెంట్రల్ కస్టమ్స్ అధికారులను ఆదేశించారు. నార్కోటిక్ డ్రగ్స్‌కు సంబంధించి అనుమానితుల గత కేసులపైనా దృష్టి సారించాలన్నారు. పలు విభాగాల అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం డిప్యూటీ పోలీస్ కమిషనర్(లా అండ్ ఆర్డర్) విక్రమ్‌సింగ్ మాన్ మాట్లాడుతూ.. మూడు కమిషనరేట్ల పరిధిలో 18 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి, ఎన్నికల వ్యయం నోడల్ అధికారి శరత్‌చంద్ర, ఎన్‌ఫోర్స్‌మెంట్ నోడల్ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ బృందాలకు ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి శిక్షణ ఇచ్చారు. సీ–విజిల్ ద్వారా అందే ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరించాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.

బదిలీ చేసి.. తిరిగి రమ్మన్నారు!

చర్చనీయాంశంగా స్నేహ శబరీష్ బదిలీ

సాక్షి, సిటీబ్యూరో: గత బుధవారం(ఫిబ్రవరి 28) జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా జీహెచ్ఎంసీ అడిషనల్/జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ కుమురంభీమ్–ఆసిఫాబాద్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఈ మేరకు జీఓ విడుదలైంది. అంతలోనే శుక్రవారం (మార్చి 1) తేదీన ఆమెను పాత పోస్టులోనే కొనసాగిస్తున్నట్లు మరో జీఓ వెలువడింది. ఇదే అంశం ప్రస్తుతం జీహెచ్ఎంసీ వర్గాలతో పాటు సాధారణ ప్రజల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కాగా, జీహెచ్ఎంసీ నుంచి మరో ఐఏఎస్ అధికారి వెంకటేశ్ ధోత్రేను కుమురంభీమ్–ఆసిఫాబాద్ కలెక్టర్‌గా బదిలీ చేయడం విశేషం. దీనికి తోడు స్నేహ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ కమిషనర్(రెవెన్యూ, ఐటీ)గా, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా కొనసాగుతున్నారు. అసలే ఆమె పనిచేస్తోంది శేరిలింగంపల్లి జోన్ కావడంతో పలు సందేహాలకు తావిచ్చింది. గతంలో బీఆర్ఎస్ హయాంలో శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి జోన్లలో తప్ప ఇంకెక్కడకు వెళ్లనని భీష్మించిన అప్పటి జోనల్ కమిషనర్ మమతను ప్రస్తుతం అందరు గుర్తు చేసుకుంటున్నారు. రాజకీయ ప్రభావంతో ఆమె తన పంతాన్ని నెగ్గించుకునే వారని వార్తలు వచ్చాయి. తాజాగా ఐఏఎస్ అధికారుల బదిలీల్లో ఇలా జరగడం వెనుక మర్మమేమిటన్నది అర్థం కాని విషయం.

ఢీజేపీ రెడీ

ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన కమలం పార్టీ

- సికింద్రాబాద్ నుంచి మళ్లీ కిషన్‌రెడ్డికే అవకాశం
- హైదరాబాద్ స్థానానికి మాధవీలత
- మల్కాజ్‌గిరికి ఈటల రాజేందర్
- కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి చేవెళ్ల

సాక్షి, సిటీబ్యూరో: లోక్‌సభ స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ఖరారు చేసింది. సికింద్రాబాద్ నుంచి కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికే మరోసారి అవకాశం ఇచ్చింది. అదే విధంగా మల్కాజ్‌గిరి నుంచి మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను రంగంలోకి దింపింది. హైదరాబాద్ స్థానానికి మాధవీలత, చేవెళ్ల స్థానానికి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్లను ఖరారు చేసింది. రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలు ఉండగా వీటిలో నాలుగు గ్రేటర్ పరిధిలో ఉన్నాయి. ఇక మేడ్చల్–మల్కాజ్‌గిరి స్థానాన్ని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ సహా పార్టీ కార్యదర్శి మురళీధర్ రావు, సీనియర్ నేత ఎం.కొమురయ్య, కొంపెల్లి మోహన్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా అర్బన్ అధ్యక్షుడు హరీశ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, హన్మకొండ మాజీ ఎంపీ చాడ సురేశ్‌రెడ్డి పోటీ పడ్డారు. ఇప్పటికే తీవ్ర అసంతృప్తిలో ఉన్న కూన.. తాజా జాబితాతో పార్టీని వీడే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి అనూహ్యంగా మాధవీలని పోటీలోకి దింపడం విశేషం. ఇదిలా ఉండగా.. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలకు పొరుగున ఉన్న భువనగిరి పార్లమెంట్ స్థానం నుంచి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌కు అవకాశం కల్పించింది. నాగర్‌కర్నూల్ స్థానానికి మాజీ ఎంపీ తనయుడు పోతుగంటి భరత్‌ప్రసాద్ పేరు ఖరారు చేసి.. మహబూబ్‌నగర్ స్థానానికి అభ్యర్థిని ప్రకటించలేదు. ఇక్కడి నుంచి మాజీ మంత్రి డీకే అరుణ, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి పోటీ పడుతుండటమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

జి.కిషన్‌రెడ్డి



లోక్‌సభ స్థానం: సికింద్రాబాద్
తల్లిదండ్రులు: స్వామిరెడ్డి, ఆండాళమ్మ
స్వస్థలం: తిమ్మాపూర్(రంగారెడ్డి జిల్లా)
విద్యార్హత: ఇంజినీరింగ్
రాజకీయ నేపథ్యం: 1964 మే 15న జన్మించిన కిషన్‌రెడ్డి బీజేపీలో సాధారణ కార్యకర్తగా 1980లో బీజేపీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్నారు. ఆయన 2004 శాసనసభ ఎన్నికలలో తొలిసారి హిమాయత్‌నగర్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009లో అంబర్‌పేట్ ఎమ్మెల్యేగా ఎన్నికై వరుసగా రెండోసారి శాసనసభలో ప్రాతినిధ్యం వహించారు. ఆపై 2010 మార్చి 6న భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2012 జనవరి 19న మహబూబ్‌నగర్ జిల్లా కృష్ణాగ్రామం నుంచి 22 రోజుల పాటు బీజేపీ పోరుయాత్ర ప్రారంభించారు. 2019 భారత సార్వత్రిక ఎన్నికలలో సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2023 జూలై 4న తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితులయ్యారు.

ఈటల రాజేందర్



లోక్‌సభ స్థానం: మల్కాజ్‌గిరి
స్వస్థలం: కమలాపూర్(కరీంనగర్ జిల్లా)
విద్యార్హత: డిగ్రీ
రాజకీయ నేపథ్యం: 1964 మార్చి 20న జన్మించారు ఈటల రాజేందర్. 2003లో టీఆర్ఎస్ పార్టీలో చేరి 2004 ఎన్నికల్లో కమలాపూర్ ఎమ్మెల్యేగా తొలిసారి ఎన్నికయ్యారు. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కమలాపూర్ నియోజకవర్గం హుజూరాబాద్‌గా మారింది. ఆయన 2008 ఉప ఎన్నికల్లో, 2009 ఎన్నికల్లో, 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కేతిరి సుదర్శన్‌రెడ్డిపై గెలిచి కేసీఆర్ తొలి మంత్రివర్గంలో ఆర్థిక, ప్రణాళిక శాఖ, చిన్నమొత్తాల పొదుపు, రాష్ట్ర లాటరీలు, పౌర సరఫరాలు, తూనికలు కొలతలు, వినియోగదారుల వ్యవహారాల శాఖల బాధ్యతలు నిర్వర్తించారు. 2019లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా కొనసాగారు. టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి 2021 జూన్ 12 న రాజీనామా చేసి బీజేపీలో చేరారు. 2021 అక్టోబర్ 30న జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి 23,855 ఓట్ల మెజారిటీతో గెలిచారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్‌తో పాటు కామారెడ్డిలోనూ పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



లోక్‌సభ స్థానం: చేవెళ్ల
స్వస్థలం: బంజారాహిల్స్
విద్యార్హత: కంప్యూటర్ సైన్స్
రాజకీయ నేపథ్యం: 2013లో బీఆర్ఎస్ పార్టీలో చేరి.. 2014లో చేవెళ్ల లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. ఆ తర్వాత 2018 నవంబర్‌లో అప్పటి టీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఇదే లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2021 మార్చిలో ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఇప్పటి వరకు బీజేపీలోనే క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు.

కొంపెల్ల మాధవీలత



లోక్‌సభ స్థానం: హైదరాబాద్
స్వస్థలం: సంతోశ్‌నగర్
విద్యార్హత: పీజీ (పొలిటికల్ సైన్స్)
రాజకీయ నేపథ్యం: యాకుత్‌పురా నియోజకవర్గం సంతోశ్‌నగర్‌లో పుట్టి పెరిగారు మాధవీలత. భరతనాట్య నృత్యకారిణి ఆమె. ఆర్టిస్ట్, ఫిలాసఫర్, ఎంటర్‌ప్రెన్యూర్ కూడా. 2001లో విరించి గ్రూప్ ఫౌండర్ కొంపెల్ల విశ్వనాథ్(ఈస్ట్ మారేడ్‌పల్లి)ను వివాహం చేసుకున్నారు. వారికి ముగ్గురు సంతానం. విరించి ఆస్పత్రి సీఎండీగా పని చేస్తున్నారు. రెండేళ్లుగా పాతబస్తీ వేదికగా గోశాలతో పాటు భారీ యజ్ఞశాల ఏర్పాటు చేసి వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిత్యం సంప్రదాయ చీరకట్టులో కనిపించే ఆమె.. ప్రధాని మోదీ ప్రసంగాలకు, పాలనకు ఆకర్షితులై బీజేపీలో చేరారు. తొలిసారిగా హైదరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయబోతున్నారు.

ఎన్నిక ఏకగ్రీవమే

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక

సాక్షి, సిటీబ్యూరో: ఎప్పటిలాగే జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. జీహెచ్ఎంసీలో అత్యధిక స్థానాలు కలిగిన బీఆర్ఎస్–ఎంఐఎం మధ్య పరస్పర ఒప్పందం జరిగింది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ నుంచి ఎనిమిది మంది, ఎంఐఎం నుంచి ఏడుగురికి స్టాండింగ్ కమిటీ పదవులు దక్కాయి. బీఆర్ఎస్ నుంచి అదనంగా ఇద్దరు, కాంగ్రెస్ నుంచి ఇద్దరు నామినేషన్లు వేశారు. చివరిలో ఈ నలుగురు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు కమిషనర్ రోనాల్డ్ రాస్ ప్రకటించారు.

నూతన సభ్యులు వీరే..

బీఆర్ఎస్ నుంచి ఆవుల రవీందర్‌రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, కంది శైలజ, చింతల విజయశాంతి, పొడవు అర్చన, బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, మన్నె కవితా రెడ్డి, సబీహ బేగం ఎన్నిక కాగా ఎంఐఎం నుంచి ఎండీ గౌసుద్దీన్, ఫహద్‌బిన్ అబ్దుల్ సమద్ బిన్ అబ్దాత్, ఎండీ ఖదీర్, మహ్మద్ నజీరుద్దీన్, మహ్మద్ ముజఫర్ హుస్సేన్, రఫత్ సుల్తానా, షాహీన్‌బేగం ఎన్నికయ్యారు.



ఆవిర్భావ వేడుక

హైదరాబాద్ దారుస్సలాంలో ఏఐఎంఐఎం 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. – సాక్షి, సిటీబ్యూరో




కళ్లుచెదిరే కవాతు

బేగంపేటలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో శనివారం జరిగిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్లాటినమ్ జూబ్లీ వేడుకలు అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది నిర్వహించిన హెలికాప్టర్ విన్యాసాలు, కవాతు ఆహుతులను ఆకట్టుకున్నాయి.


– సాక్షి, సిటీబ్యూరో



జెట్ స్పీడ్‌తో మెట్రో 2

రెండో దశ పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం

- సర్వేలు మొదలు.. త్వరలో శంకుస్థాపనకు సన్నాహాలు



సాక్షి, సిటీబ్యూరో: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో త్వరలోనే ఎలక్షన్ కోడ్ అమల్లోకి రానుంది. ఈక్రమంలో ఎన్నికల కోడ్‌కు ముందే మెట్రో రెండో దశ పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముందుగా నాగోల్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు చేపట్టనున్న రెండో దశ మెట్రోకు త్వరలో శంకుస్థాపన చేసే అవకాశం ఉంది. నగరం నలువైపులా మెట్రో విస్తరణలో భాగంగా రెండో దశ మార్గాలపై సర్వేలు, అధ్యయనాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు నాగోల్ నుంచి ఎయిర్‌పోర్టు మార్గంలో డీపీఆర్ పనులు కూడా ప్రారంభమయ్యాయి. దీంతో మొదట ఈ రూట్‌లోనే పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టు వరకు మెట్రో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. అదే తరహాలో ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రేటర్‌లో పట్టు పెంచుకొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా మూసీ ప్రక్షాళనతో పాటు, నదీ పరీవాహక ప్రాంత అభివృద్ధి పనులను ప్రారంభించింది. అలాగే మెట్రో రెండో దశకు సైతం త్వరలోనే ముహూర్తం ఖరారు చేసే అవకాశం ఉంది.

వేగంగా డీపీఆర్..

రెండో దశ కింద చేపట్టనున్న 70 కిలోమీటర్ల మెట్రో నిర్మాణానికి అధికారులు సమగ్ర ప్రాజెక్టు రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఎయిర్‌పోర్టు మార్గంలో భూసార పరీక్షలు, మెట్రో అలైన్‌మెంట్ మార్గం ఎంపిక తదితర పనులు పూర్తి చేశారు. ఈ 29 కిలోమీటర్ల రూట్‌లో అవసరమైన చోట చేపట్టే భూసేకరణపై దృష్టి సారించారు. ఈక్రమంలో మూడు నెలల్లో సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని చెబుతున్నారు. మెట్రో రెండో దశతో పాటు మూసీ అభివృద్ధికి అవసరమయ్యే నిధుల సేకరణపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. గ్రేటర్‌లో బలహీనంగా ఉన్న కాంగ్రెస్‌ను బలోపేతం చేసే దిశగా ఈ రెండు ప్రాజెక్టులతో పాటు తాజాగా హెచ్ఎండీఏ, గ్రేటర్ హైదరాబాద్ పరిధిని కూడా విస్తరించే అంశాలపైనా కసరత్తు చేపట్టింది. మరోవైపు సికింద్రాబాద్ నుంచి కరీంనగర్ వరకు రహదారి విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం రక్షణ శాఖ భూములను ఇచ్చేందుకు అంగీకరించడం తదితర అంశాలు ప్రభుత్వానికి అనుకూలంగా మారనున్నాయి. మెట్రో రెండో దశకు ముహూర్తం ఖరారు చేసి.. నగరవాసులకు మరింత చేరువ కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది.

నిధుల సేకరణపై దృష్టి..

70 కిలోమీటర్ల మేర నిర్మించనున్న మెట్రో రెండో దశకు అయ్యే రూ.18,900 కోట్ల వ్యయంలో కొంత మొత్తాన్ని బ్యాంకులు, జైకా లాంటి అంతర్జాతీయ సంస్థల నుంచి సేకరించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈక్రమంలో ఇటీవల సీఎం, మంత్రులు జైకా ప్రతినిధులతో సమావేశమైన సంగతి తెలిసిందే. మెట్రో నిర్మాణ ఒప్పందం మేరకు కేంద్రం 35 శాతం నిధులను భరించాల్సి ఉంటుంది. మరో 20 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతుంది. మిగతా మొత్తాన్ని రుణాల రూపంలో సేకరిస్తారు. ప్రస్తుతం జైకా మాత్రమే అతి తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సంస్థపైనే ఆశ పెట్టుకొంది. మెట్రోతో పాటు మూసీ ప్రక్షాళన, అభివృద్ధికి కూడా జైకాతో పాటు బ్యాంకుల నుంచి నిధులు సేకరించే అవకాశం ఉంది.

ఇదీ మెట్రో రెండో దశ

- ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి ఫలక్‌నుమా వరకు(5.5 కి.మీ.)
- ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు వరకు(1.5 కి.మీ.)
- నాగోల్ మెట్రో స్టేషన్ నుంచి ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్ వరకు, అక్కడి నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు, మైలార్‌దేవ్‌పల్లి, పీ7 రోడ్డు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు(మొత్తం 29 కి.మీ.)
- మైలార్‌దేవ్‌పల్లి నుంచి ఆరాంఘర్ మీదుగా రాజేంద్రనగర్‌లో ప్రతిపాదించిన హైకోర్టు ప్రాంగణం వరకు(4 కి.మీ.)
- రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుంచి బయో డైవర్సిటీ జంక్షన్, నానక్‌రామ్‌గూడ జంక్షన్, విప్రో జంక్షన్, అమెరికన్ కాన్సులేట్(ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్) వరకు (8 కి.మీ.)
- మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి బీహెచ్ఈఎల్ మీదుగా పటాన్‌చెరు వరకు(14 కి.మీ.)
- ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్ నుంచి వనస్థలిపురం, హయత్‌నగర్ వరకు(8 కి.మీ.)

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

AUTO FINANCE

■ New & Used ట్రాక్టర్లు 1 రోజులో ఫైనాన్స్ ... 9019761089. [H-793699]

Education

■ రెగ్యులర్ & డిస్టెన్స్ డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, DEd (TTC), B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. ... 9866971112 ... [HA-14161]

■ అడ్మిషన్స్: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG /B.Tech/M.Tech/MBA/MCA/MS/MBBS/D/B/M ఫార్మసీ, FAST TRACK (ఫెయిల్ స్టూడెంట్) WTS app PH: 7993080835. [HA-1267]

Real Estate

■ ... CRDA ... 9849089989 [G-705]

■ గుంటూరు సిటీలో ... 9948779955 [G-6663]

■ Open Plots, Constructing House / Firm, Agri Lands ... Cost ... 7816074811, 9912860879. [H-788296]

■ ... ఫైనాన్స్ ఇవ్వబడును. ఫోన్: 9440571029 [HA-723]

BUILDING & CONSTRUCTION

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. అతి తక్కువ SFT రేట్లలో గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో అతితక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్: 8142364118. [H-799706]

COMMERCIAL

■ సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్‌లో రన్నింగ్‌లో ఉన్న డ్రైవ్-ఇన్‌లో కమర్షియల్ షాపులు అద్దెకు కలవు. ఇటాలియన్, చైనీస్, ఫ్రూట్‌జ్యూస్, టీ షాపులకి అనువైనది. ఫోన్: 9885234341 [HA-13065]

■ 3 Floor Commercial Building With Lift On Main Road Beside Nagaram Bus Stop Near ECIL, 3000 Sft. Call After 2pm. Call: 9985634595. [H-189649]

CONSULTANCY SERVICES

■ HMDA / LRS, Layout Plans, LRS Plans, Buildings, Godowns, CLU, Industrial Plans @ SJC Complex Ameerpet. 9347307793. [H-787807]

FLAT FOR SALE

■ ఉప్పల్ బగాయత్ నాగోల్ Metro Station దగ్గరలో 3 BHK Flats, 1630, 1740 Sq. Feets New Construction అమ్మకమునకు కలదు. సంప్ర: 9381239765. [H-799763]

■ నాచారం మానిక్ చంద్ రోడ్‌లో 2 BHK, 3 BHK Flats అమ్మకానికి కలవు, Ready to Occupy Per Sq. Feet 5100/-. ఫోన్: 8142750036 / 9440792796 [H-799762]

■ KPHB Colony, Kukatpally, 3 BHK East / West facing Luxury Deluxe flats for Sale on 80 Feet Road, near Lodha. 100% Vastu. Ph: 8686961254 / 9989689940 [HA-31628]

■ Premium Ready to Occupy Near Sahara Estates Beside 100 FEET 2 ROADS, 2bhk,1110 SFT, LB NAGAR 3bhk,2700 SFT & Vanastlipuram 260 yds Land For Sale. PH: 9396145146. [H-801485]

■ Kapra, Next to D-Mart Last Few 2 & 3 BHK Flats For Resale Gated Community, Clubhouse, Swimmingpool. No GST. Call: 08069045555 [H-787946]

■ Marredpally New 2 Bedroom Deluxe Flats, 1160Sft, 24hrs water, Lift, Transformer, Bank Approved Ready to occupy Rate: 72Lacs Contact: 9000221180 [H-787803]

■ Nagaram Shilpa Nagar HMDA Approved East, West Facing New 2 BHK Flats Water, Vasthu, All Amenities Ready to Move. PH: 9000244475 / 9000800025 [H-787894]

HOUSE FOR SALE

■ హయత్‌నగర్, మదర్ డైరీ దగ్గర, New ఇండిపెండెంట్ హౌస్, 133 చ. గ||, 2 BHK, E/F అమ్మబడును. గ్రౌండ్ ఫ్లోర్ 1 పార్కింగ్. ఫోన్: 9908986252 [H-801488]

■ నాగారంలో 133 sq.yds ఇండివిడ్యువల్ హౌస్ ఈస్ట్ ఫేసింగ్‌తో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 9491894547. [H-799770]

■ మహేశ్వరంలో 76 లక్షలకే 167 చ||గ|| గేటెడ్ కమ్యూనిటీలో ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకానికి కలవు. 90% బ్యాంక్ లోన్. ఫోన్: 7989493073. [H-787949]

■ హయత్‌నగర్ మునగనూరు బ్యాంక్ కాలనీలో 200 గజాలు, S/F, 1600 Sft కొత్త ఇల్లు అమ్మకానికి కలదు. త్రాగు నీరు, డ్రైనేజీ కూడా కలదు. కేవలం 99 లక్షలు. ఫోన్: 9849688626. [HA-1544]

■ Indep. duplex type house, 34 sq.yds, G+1 Floor, 2 Side Road. Rental Income 10k. Nr. St.Mary's School, Regimental Bazaar, Sec'bad. PH: 9849044793. [H-801678]

■ Alwal, West Venkatapuram, Dinakar Nagar, Road No.10, Indp House, G+2, 2500 Sft, E/F, 100% Vastu, 30 feet Road, Ready to Occupy. PH: 9652585949 / 9440067210. [H-804753]

■ N/E CORNER House with N/E Extended @ Kanajiguda Trimulgherry 211 Sq. Yds G+2+ Pent House. 50K Rents PM. (2.20 Cr. slight neg). Call: 9963982107. [H-787991]

LAND FOR SALE

■ నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకి, 5 గుంటలు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్: 6304614531. [H-787929]

■ మహేశ్వరం - మన్‌సాన్‌పల్లి - తుక్కుగూడ - నాగారం-దుబ్బచర్ల-పులిమామిడి-తుమ్మలూర్ -కందుకూర్-శ్రీశైలం హైవేలోని ప్లాట్లు & భూములు కొనబడును. ఫోన్: 9866521191 [H-799708]

■ అడ్డంకి దగ్గరలో అన్ని వసతులతో, అందుబాటు ధరలో వ్యవసాయ భూమి 56 ఎ|| Red Soil-Clear Title పూర్తి నీటి వసతి Roadface అన్ని రకాల తోటలకు అనువైన భూమి. ఫోన్: 9494563339. [HA-6733]

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 6 ఎకరాల భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 63094 13937 [V-1936]

■ హైదరాబాద్, చేవెళ్లలో మెయిన్ రోడ్ ఫేస్, గేటెడ్ కమ్యూనిటీ & విల్లాస్ ప్రాజెక్ట్ కోసం అనువుగా ఉన్న 27 ఎకరాల భూమి అమ్మకమునకు కలవు. ఫోన్: 8125919986. [HA-3256]

PLOT FOR SALE

■ 100 గజాలు 7, 49 వేలకే DTCP ప్లాట్లు VIJ హైవే, చౌటుప్పల్ Nr టోల్ ప్లాజా. Spot పేమెంట్ పై 10 Gr బంగారం ఉచితం. RRR డబుల్ గ్యారెంటీ. ఫోన్: 7842408719. [HA-9979]

■ మేడిపల్లి ఫుల్ డెవలప్ కాలనీలో 320 గ|| E/F & 360 గ|| W/F ప్లాట్ 30, 40 ఫీట్ రోడ్లతో సేల్‌కు నో బ్రోకర్స్. ఫోన్: 7989823219, 9848116652 [H-801545]

■ తుప్రాన్‌పేట, గ్రీన్ సిటీలో, W/F, 267 చ||గ|| ప్లాట్స్ &రాచలూరులో చలపతి వెంచర్ W/S ఫేసింగ్ 250 గ||ల ప్లాట్స్ ✆ 93939 33645 / 96663 56634 [B-3089]

■ బీబీనగర్, ఎయిమ్స్ హస్పిటల్ దగ్గరలో HMDA, RERA అప్రూవ్డ్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ 60% గేటెడ్ కమ్యూనిటీ, గజం కే|| 12,500/- స్పాట్ రిజి|| సంప్ర: 8639545438. [H-804759]

■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్డ్ లేఅవుట్‌లో 40 ft BT రోడ్లు, డ్రైనేజ్, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ||గ|| ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ||గ|| రూ.6500/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 98761 98983, 99498 60840 [V-1937]

■ Nest Infra Developers, ఔషాపూర్ & బీబీ నగర్‌లలో With Rera HMDA ప్లాట్లు అమ్మకానికి కలవు, బ్యాంక్ లోన్ కలదు, సంప్ర: 9553161615. [H-801676]

■ ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో HMDA, Rera పర్మిషన్‌తో డెవలప్ చేయబడిన 150 గజాల ప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర: 9603061171, 9603061171. [H-799764]

■ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్ ఫుల్ డెవలప్‌మెంట్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీసైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. [H-799908]

■ హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. 9080591797. [H-787939]

■ షాద్ నగర్ మున్సిపల్ పరిధిలో గజం 15999/- వేలకే HMDA, APPROVED తో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్: 9080591797. [H-787928]

■ HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్స్ @ బిఫోర్ చౌటుప్పల్ విజయవాడ H/W 50 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ అన్ని డెవలప్ స్పాట్ రిజిస్ట్రేషన్, 70%. ఫోన్: 8919521646. [HA-1044]

■ లాంచింగ్ ఆఫర్ Rs. 9999/- Sq.y @ రాజాపూర్ బెంగుళూరు హైవే Nr. పోలెపల్లి సెజ్. రేరా & MUDA అప్రూవ్డ్ ప్లాట్లు & కొత్తూరులో HMDA, షాద్‌నగర్‌లో DTCP ప్లాట్లు. స్పా.రి. సంప్ర: 9966752929. [H-793695]

■ VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 6 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ ప్లాట్లు చ||గ|| 1,900/- నుండి 16,500/- సంప్ర ✆ 93906 65999 [B-228]

■ తూప్రాన్‌పేట్ గణేష్ విలియం విజయవాడ మెయిన్ రోడ్‌కి దగ్గరలోని ప్లాట్ 300 Sq.Yds W/F కేవలం రూ. 8,000/- గజం మాత్రమే. అర్జెంట్. సెల్ ఫోన్: 9849688626. [HA-1550]

■ అంబర్‌పేట-కోహెడ (గండి చెరువు రోడ్ బ్రిడ్జి ప్రక్కన సంగి టెంపుల్‌కి వెళ్ళే రోడ్ వైపున) ORR రోడ్డు ఫేసింగ్, ఫోర్ సైడ్ రోడ్లు కమర్షియల్ బిట్ 1600 గజాలు స్థలం విత్ LRS ఫుల్ పెయిడ్ + పర్మిషన్‌తో అమ్మకానికి / డెవలప్‌మెంట్‌కి కలదు. ఫోన్: 9666537593/ 9440023929 [H-787899]

■ Farm Plots@2,250/- per sqy Nr Balanagar, Bangalor Highway DTCP Norms, R zone, Fruit plantation, Red soil, Gtd Commt. Ph:9652860980. [HA-31646]

■ CHINTALAKUNTA - Adjacent to FCI COLONY 289 Square Yards Open Plot. Good Residential Locality. Contact: 9347336161. [H-799910]

■ Ramanthapur KCR Nagar 124 yds East Facing For yard 35,000/- and Negotiable. Contact: 9949056305 [H-799767]

■ About 280 sqy Open Plot at Ramantapur, Uppal in Sri Ramapuram Colony Near Chirch Colony. Contact: 9441277641. [HA-3576]

TO-LET

■ అమీర్‌పేట్ ఏరియాలో ఆఫీస్ షేరింగ్ రూమ్స్ కలవు. కావలసిన వారు సంప్రదించండి. (Wanted Telecallers). ఫోన్: 9603505268 / 9063087521. [H-801681]

■ Guest House / Function Hall at Shamshabad For Marriages / Birthday /Cinema Suitings / Serials & Other Events. PH: 8328120057, 9542350159 [H-799909]

VILLA FOR SALE

■ Golden Leaves Villas 200 Sq.yds 2600 sft, G+1, 3 BHK, Fathulguda, Jaipur Colony, Bandlaguda Road, Nagole. Negotiable. PH: 9963986181 [H-799769]

Services

■ లీగల్ & డిటెక్టివ్ సర్వీసెస్: సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, ప్రాపర్టీ, డైవోర్స్, హై కోర్ట్, సుప్రీమ్ కోర్ట్ పెండింగ్ కేసుల ఫాస్ట్ సెటిల్‌మెంట్ కొరకు అడ్వకేట్ శ్రీనివాస రామ చంద్ర రెడ్డి, ఫోన్: 9676094111 [HA-1269]

■ Website Developer We Make All Types of Website i.e Professional Business, Portfolios, E. Commerce, Real Estate, Hospital, Educational, Events, Apps Etc. Low Price. PH: 9030621482. [H-799768]

FOR SALE

■ మంచి రన్నింగ్‌లో ఉన్న మ్యాచింగ్ సెంటర్ (బట్టల దుకాణం) అమ్మకానికి కలదు. R.K Puram, Kothapet. ఫోన్: 8919697551 [H-793700]

■ Good Condition 2 Years Old Tread Mill (GYM Walking Machine) For Sale. Contact: 7207607851 / 9440845250. [H-793698]

■ Straberry Multicuisin Restaurant, Opp DMart, Vanastalipuram, Morning & Evening Tiffins & Restaurant 5am to 11pm Sale or Lease. 8499994201, 8019250096 [HA-1442]

BUSINESS SERVICE

BUSINESS OFFER

■ పెట్టుబడి, అనుభవం లేకున్నా స్త్రీ/పు ఎవరైనా కార్పొరేట్ రియాల్టీ సంస్థలో బిజినెస్ మేనేజర్‌గా పార్ట్/ఫుల్ టైమ్ పనిచేస్తూ 25 వేల నుండి లక్ష వరకు సంపాదించండి. ఫోన్: 9989747897. [H-801682]

■ మీకు హోటల్ బిజినెస్ పట్ల ఆసక్తి ఉందా? తక్కువ పెట్టుబడితో మేమిచ్చే ప్లేస్‌లో షీలో బిజినెస్ ప్రారంభించి కచ్చితమైన ఆదాయాన్ని పొందండి, వివరాలకు మీ పేరు, ఏరియా వాట్సాప్ చెయ్యండి: 6309527444. [H-787733]

■ నిరుద్యోగులకు అధిక సంపాదన ఉన్న వారికి మంచి అవకాశం ... 9701111484. [H-799765]

■ రెస్టారెంట్ బిజినెస్ పెట్టాలని ఉందా? ... 8328433913. [HA-2385]

■ మా ఆర్గానిక్ గొర్రెల & మేకల పెంపకం ఫార్మ్ నందు 1 లక్ష నుండి 5 లక్షల వరకు పెట్టుబడులు కావలెను. మంత్లీ రిటర్న్స్. ఫోన్: 9390585813. [HA-14160]

■ Well Running beauty Parlour for Sale @Neredmet Since 8Yr's, 1K + Customers. Rented Premises. Ph: 9441112401 [H-804760]

INVESTMENT

■ Be a proud owner of world class commercial property @ 36L/28.5L & get Lifetime 40K/ 10K PM with periodical increase. 7799195959 [H-801671]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Kothakurva Manasa W/o Kothakurva Venkatesh R/o 2-76 Aloor Village Chevella Mandal, Dist: Rangareddy, Telangana 501503 declare that Mote Manasa and Kothakurva Manasa both names belongs to same person. [HA-10335]

■ I, Farha D/o Ahmed Hussain Mohammed Ayyoob, Occ: Student, R/o H.No: 8-3-168/E/2/50&51, # 204, Venkateshwara Residency, Rajeev Nagar, Hyderabad - 45, Telangana Changed My Name as Farha Shireen [H-799911]

■ I, Nethi Srinivas, S/o late. Ramakistaiah Neti, R/o. Plot No:174, FCI colony, Vanasthalipuram, TS changed my name as Ramakrishna Srinivas Gupta Neti [H-801490]

OLD AGE HOME

■ ఈశ్వర్ హోం కేర్ సర్వీస్ 24 గం||లు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకోవడానికి ఇంటి/వంట పనికి పని మనుషులను పంపబడును. ఫోన్: 9704723300 / 8790713300 [H-799808]

■ అప్నాన హోమ్ కేర్ సర్వీస్ వృద్ధులకు మంచాన ఉన్న వారికి 24 గంటలు సేవలు చేయబడును.అనుభవం గల అటెండర్‌లను మీ ఇంటికి పంపించబడును. ఫోన్: 8125015291 [HA-14169]

■ స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్/ హోంకేర్ సర్వీస్: 24 గం|| వృద్ధులను, పెద్దవారిని, పేషంట్లను, చిన్న పిల్లలను చూసుకోవడానికి, ఇంటి, వంట పని చేయుటకు మీ ఇంటివద్దకే అనుభవం గల వర్కర్లని స్త్రీ/పు||లను పంపించగలము. సెల్: 8186926067, 8977263124. [W-1220996]

■ నారీ వృద్ధుల కోసం మరియు భార్యాభర్తల కోసం 24 గం. A/C & N/C గదులు అటాచ్డ్ బాత్‌రూమ్ ఫర్నీచర్‌తో మేడిపల్లి హైవే ఉప్పల్ & Ecil. 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 9515474083 / 9700006699. [H-788146]

TOURS & TRAVELS

■ ★27/03-8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు 18 రోజు; ★11/04 - కాశీ, నేపాల్, ముక్తినాథ్ 18 రోజు ... [H-793607]

■ 18/3 కాశీ ★10/4 ముక్తినాథ్ ★24/4 చార్‌ధామ్ ... [H-793608]

■ SVS టూర్స్ & ట్రావెల్స్ ... 9030123243 / 7386579123. [H-799761]

Wanted

■ సార్ మీరు CAR Driver కోసం వెతుకుతున్నారా, అయితే వెంటనే కాల్ చేయండి Chandu డ్రైవర్. ఫోన్: 9666661724 [H-787731]

■ ఓల్డ్ ఏజ్ ఆశ్రమం ... [HA-1588]

■ సైన్ బోర్డ్ కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్, అనుభవం గల టాటా ఏస్ డ్రైవర్ కావలెను. ... 9963999123, 040-29887188. [H-801548]

■ అప్నాన హోమ్ కేర్ పెద్దవారికి సేవ చేయుటకు పేషెంట్ కేర్‌టేకర్స్, ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 18 - 25 వేలు, రూం+భోజన సౌకర్యం కలదు. ఫోన్: 8125015291. [HA-14170]

■ ... 9848170066 / 7981740631 [H-801680]

■ ... 9100724947. [HA-3649]

■ రియల్ ఎస్టేట్ కంపెనీలో డోర్ టు డోర్ పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 20,000/- Ph: 9344111666 [H-796771]

■ Priyanka Tent House కొరకు Experience, లైసెన్స్ ఉన్న Driver కావలెను. Ramnagar, Hyderabad 9912152790, 9246646623 [H-796772]

■ అర్జెంట్ సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్, BDO & ఆఫీస్‌బాయ్ (M/F) ... సంప్ర: 7675800044. [H-804809]

■ ... 9885890222 / 8777414309. [HA-1309]

■ ... 15,000 - 30,000/- ... 24/7, 8 Hrs. ఫోన్: 7780432080, 8919977517. [H-831625]

■ BHEL ... [H-813603]

■ ... 18-30. ఫోన్: 9989788685. [H-799703]

■ ... 7095748091 [H-787735]

■ ... 9581818090 / 9581818981. [H-799760]

■ ... 9640258899 / 9640468899 [H-793696]

■ కావలెను: జీతం నెలకు 30-60K (టూ/ఫోర్ వీల్ ...) పార్ట్/ఫుల్ టైమ్ వర్క్ at ur ఏరియా off/online Wts up: 8500756521 [HA-1268]

■ ... + PF ✆ 98497 26274 / 83097 96635 [H-3006]

■ ... 9391089891, 9246585901. [H-813601]

■ ... [H-801600]

■ ... ASOలు జీ: 15,500, సెక్యూరిటీ గార్డ్స్ జీ: 14000, ESI + PF కలదు. 7032086797, 9949830907 [H-787729]

■ హైదరాబాద్ ఎల్బీనగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే వంట మనుషులు (3) జీతం 25k, బేబీ కేర్ 30k, రిసెప్షన్ ఆఫీస్ 15k కావలెను. 9866252220/9346716978 [H-831081]

■ SST Food Plaza ... [H-801499]

■ ... 9391912949, 040-40123376. [H-801584]

■ ... 7386682364. [H-804810]

■ ... [G-781749]

■ ... 9440113497 [H-799753]

■ ... 6309252454, 9059489962. [HA-1860]

■ Wanted Investigator's For Reputed Detective Agency for Telangana & A.P. Freshers are welcome. No Qualification req. Only free Lancers. 7675816924. [H-801679]

■ Nanny / Care Taker Required For 2 Yrs Child Full Time Prior Experience Compulsory, Food Accommodation Provided, Telugu / English Speaking Salary Rs. 17000/- Gachibowli Area Call: 9885129028 [HA-544]

■ Urgent Requirement. Wanted Female Telecallers in KPHB Kukatpally. Salary 8k to 12k. Call: 9951422784 / 9848879911. [H-799707]

■ Wanted Female Telecallers For Reputed Health Insurance Company Salary 10k - 12k Near Yousufguda & Panjagutta. PH: 8885045450 [H-799765]

■ Wanted Staff Oxford Schools, School at peerjadiguda, Uppal, Hyderabad requires Marketing Teachers Salary better than the best. Contact: Cell : 8880118899 [G-5120]

■ Mylabs is looking for Marketing Executives in Boduppal, Hyderabad. Experience in Marketing is mandatory. Salary 15K - 25K + Incentives + Petrol Allowances. Cont: 8106112401. [W-1200990]

■ Wanted Male Academic Principals, Vice Principals, incharges and Female Tele callers, Qualification Any Degree /P.G, Age Limit: Male 25 to 45years, Female:21 to 45years. Salary: 10,000 /- to 40,000/- Location: Dilshuknagar & Ameerpeta. Cont: 9100069434 [G-5113]

■ Urgently Required Event Managers / Coordinators, Corel Draw & Website Designers, Video Editors, Content Writers, Digital marketing Team, Senior & Junior Accountants. Graduates with fluency in English, Hindi, Telugu must have good experience with communication Skills & computer knowledge MS office Walk-in at poultry India, Jubilee hills, Road No 36. Hyderabad / Send CV to: info@poultryindia.co.in Contact: 7997994333 / 4338 [H-804805]

■ Wanted Female Freshers Telecallers Eeperience, Collection Executive Gotham Nagar, Malkajgiri, Hyderabad. PH: 9849256990. [H-801668]

FACULTY TEACHERS

■ Wanted Teachers For All Subjects & Co-Ordinator. Contact No: 9347055203,8374819896. [HA-96758]

■ Wanted B.Ed Qualified Teachers. English, Comp & Sanskrit CBSE. Jiva Gurukulam School, Kukatpally. Send Resumes to Wts Up / Call: 9059340496 [HA-31622]

■ ST.PAUL's High School, Hyderguda, Hyderabad - 29 Wanted Trained Teachers 1. Telugu, 2. Hindi, 3. Mathematics & General Science, 4. General Science & English, 5. Social Studies & English, 6. Biological Science, 7. Physical Science, 8. Kindergarten, 9. Lady P.E.T, 10. Nurse. Hand Written Application With a Recent Passport Size Photograph and Xerox Copies of Certificates Should be Sent to the Principal on or before. 09.03.2024 [H-787734]

■ St. Joseph's High School, Ramanthapur (ESTD 1979) Requires Trained and Experienced Teachers. Telugu, Hindi and English for High School, Primary Teachers for all Subjects, Pre-Primary Teachers, Office Assistant. Candidates may mail their resume to sjhsacademy@gmail.com, 7013551914 [HA-13604]

■ Walk-in Interview @ Pranav International School, IDPL Maruthi Nagar for Qualified, Capable & Passionate Teachers with Experience & Fluency in English, to Handle Pre-Primary, Primary & Secondary Classes for all Subjects including P.E.T, Art & Craft, Librarian, ICT, Accountant, FDM, Admin from 4th March 2024 Onwards from 10am to 3pm. Mail your Resume to: pranavtheschool@gmail.com. Contact: 7993361824, 7993361823 [HA-1586]

63 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

- 54 ఔట్.. 46 ఇన్!
- స్థానికత, మూడేళ్లు మించిన ఇన్‌స్పెక్టర్లు బదిలీ

సాక్షి, సిటీబ్యూరో: రానున్న లోకసభ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో భారీ బదిలీలు జరిగాయి. 63 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేయగా.. ఇందులో 54 మంది అధికారులు స్థానికులు లేదా పార్లమెంటు నియోజకవర్గంలో మూడేళ్లు పనిచేస్తున్నవారు ఉన్నారు. వీరందరినీ మల్టీజోన్-2కు బదిలీ చేస్తూ కొత్వాల్ కే శ్రీనివాస రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. వీరి స్థానంలో సైబరాబాద్, రాచకొండ, మల్టీజోన్-2 నుంచి 46 ఇన్‌స్పెక్టర్లను హైదరాబాద్ కమిషనరేట్‌కు బదిలీ చేశారు. వీరితో పాటు సిటీలో వివిధ ఠాణాలలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్లు (డీఐ)లుగా ఉన్న వారికి ఇన్‌స్పెక్టర్లుగా స్థాన చలనం కల్పించారు. దీంతో సుదీర్ఘకాలంగా డీఐలుగా పనిచేస్తున్న వారికి స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా అవకాశం లభించినట్లయింది. ఇదిలా ఉండగా.. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 41 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ కమిషనర్ అవినాష్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు.

సిటీలో బదిలీ అయిన లా అండ్ ఆర్డర్, టాస్క్‌ఫోర్స్ అధికారులు

పేరు	ప్రస్తుత పోస్టింగ్	బదిలీ అయిన స్థానం
ఆర్ రఘునాథ్	సీసీఎస్	బహదూర్‌పుర పీఎస్
ఎస్ శ్రీనివాసచారి	సైబర్ క్రైమ్	సుల్తాన్ బజార్ పీఎస్
పీ లక్ష్మీకాంత్ రెడ్డి	డీఐ బహదూర్‌పుర	కాచిగూడ
షేక్ జాకీర్ హుస్సేన్	డీఐ, బంజారాహిల్స్	టాస్క్‌ఫోర్స్
కే రఘుకుమార్	డీఐ, చాంద్రయాణగుట్ట	లంగర్‌హౌస్ పీఎస్
ఎస్ బాలస్వామి	డీఐ, చార్మినార్	టాస్క్‌ఫోర్స్
ఎస్ వీర శంకర్	డీఐ, జూబ్లిహిల్స్	బోరబండ పీఎస్
జీ లింగేశ్వర్ రావు	డీఐ, ఖైరతాబాద్	అఫ్జల్‌గంజ్ పీఎస్
వెంకట్ రెడ్డి	డీఐ, ముషీరాబాద్	టాస్క్‌ఫోర్స్
నాగార్జున	డీఐ, సైఫాబాద్	టాస్క్‌ఫోర్స్
ఎస్ రామకృష్ణ	డీఐ, సెక్రటేరియట్	టాస్క్‌ఫోర్స్
టీ శ్రీనాథ్ రెడ్డి	ఎస్‌బీ	ఎస్ఆర్‌నగర్ పీఎస్
ఆదిరెడ్డి	బోరబండ, పీఎస్	ఫలక్‌నుమా, పీఎస్
రామకృష్ణ	మల్టీజోన్-2	కార్ఖానా, పీఎస్
రాజగోపాల్ రెడ్డి	మల్టీజోన్-2	అబిడ్స్, పీఎస్
టీ నర్సింగ్‌రావు	చార్మినార్, ట్రాఫిక్ పీఎస్	రాంగోపాల్‌పేట, పీఎస్
జీ విజయ్ కుమార్	మల్టీజోన్-2	బేగంబజార్, పీఎస్
సైదులు	మల్టీజోన్-2	గోల్కొండ పీఎస్
రాఘవేందర్	మల్టీజోన్-2	మార్కెట్ పీఎస్
నర్సింహారెడ్డి	మల్టీజోన్-2	ఓయూ సిటీ, పీఎస్
మధుసూదన్ రెడ్డి	మల్టీజోన్-2	మధురానగర్, పీఎస్
రామస్వామి	మల్టీజోన్-2	కుల్సుంపుర, పీఎస్
వీ ప్రదీప్ కుమార్	మల్టీజోన్-2	ఓయూ సిటీ
బాలస్వామి	మల్టీజోన్-2	భవానీనగర్, పీఎస్
ప్రవీణ్ కుమార్	మల్టీజోన్-2	జూబ్లిహిల్స్, ట్రాఫిక్
ఆర్ గోపి	మల్టీజోన్-2	కాలాపత్తర్, పీఎస్
పీఎస్‌డీ ప్రసాద్	మల్టీజోన్-2	మొఘల్‌పుర, పీఎస్
గోవర్ధనగిరి	మల్టీజోన్-2	మాసబ్‌ట్యాంక్, పీఎస్
ఎం మహేశ్	మల్టీజోన్-2	మంగల్‌హాట్, పీఎస్
నిరంజన్	మల్టీజోన్-2	ముషీరాబాద్, పీఎస్
రఘువీర్ రెడ్డి	మల్టీజోన్-2	సంతోష్‌నగర్, పీఎస్
టీ కిరణ్ కుమార్	మల్టీజోన్-2	నాంపల్లి, ట్రాఫిక్
సైదులు	మల్టీజోన్-2	ఎస్ఆర్ నగర్, ట్రాఫిక్
జంగయ్య	మల్టీజోన్-2	టాస్క్‌ఫోర్స్
బాలు చౌహాన్	మల్టీజోన్-2	షాహినాత్‌గంజ్ పీఎస్
సాయి ప్రకాష్ గౌడ్	మల్టీజోన్-2	బంజారాహిల్స్ ట్రాఫిక్
ఎస్ రవికుమార్	మల్టీజోన్-2	శాలిబండ, పీఎస్
రాములు	మల్టీజోన్-2	టప్పచాబుత్రా పీఎస్
శ్రీను	మల్టీజోన్-2	దబీర్‌పుర పీఎస్
సురేందర్	మల్టీజోన్-2	చార్మినార్ ట్రాఫిక్
శ్రీనివాస్ రెడ్డి	మొఘల్‌పుర, పీఎస్	ఛత్రినాకా, పీఎస్

రాజ్యాంగాన్ని తీసి వేయాలని కుట్ర చేస్తున్నారు

ప్రొఫెసర్ కోదండరామ్


డైరీని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ కోదండరామ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాజ్యాంగం వల్లే మనకు ఇచ్చి హక్కులు దక్కాయని ఆ రాజ్యాంగాన్నే తీసి వేయాలని నేటి పాలకులు కుట్ర చేస్తున్నారని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ మనకు ఆత్మగౌరవం దక్కిందే ఈ రాజ్యాంగం వల్ల అని అలాంటి రాజ్యాంగాన్ని చదవాలని పాలకులకు చెప్పాల్సి వస్తోందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ జీవోలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయని విషయాలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులకు నోటీసులు ఇచ్చి పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు కొంకటి లక్ష్మినారాయణ, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు అరెల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ జాతరల పద నిఘంటువు పుస్తకావిష్కరణ

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్రంలో ఏ గ్రామం చూసినా ఇంటి, వన, గ్రామ దేవతలకు కొదవలేదని ఆయా జాతర సందర్భాలలో ప్రజలు మాట్లాడే భాషకు అర్థాలను తెలియజేస్తూ పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ అన్నారు. ఈ మేరకు శనివారం రవీంద్రభారతిలోని పర్యాటక శాఖ కార్యాలయంలో తెలంగాణ సాహిత్య అకాడమి ముద్రించిన తెలంగాణ సాంస్కృతిక పదకోశం, పండుగలు, జాతరల పద నిఘంటువు పుస్తకాన్ని ఆవిస్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... సాంస్కృతిక పద సంపదను భవిష్యత్ తరాలకు అందజేసేందుకు ఈ పుస్తకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంత జాతరలలో ఉపయోగించేటటువంటి వ్యవహారిక భాషను గ్రంథం రూపంలో తీసుకురావడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ సంచాలకులు కె.నిఖిల, సాహిత్య అకాడమి కార్యదర్శి బాలచారి తదితరులు పాల్గొన్నారు.

నగరం నుంచి కీసరగుట్టకు 200 బస్సులు

కీసర: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా జంటనగరాల్లోని వివిధ ప్రాంతాలనుండి 200 ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ బీంరెడ్డి అన్నారు. శనివారం కీసరగుట్టలో బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లను డిప్యూటీ రీజినల్ మేనేజర్ సురేష్ చౌహాన్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం డిపో మేనేజర్లతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 6 నుండి 11వ తేదీ వరకు సికింద్రాబాద్ రీజన్ పరిధిలోని కుషాయిగూడ ,ఉప్పల్ చెంగిచెర ,హాకీంపేట్, రాణిగంజ్, కంటోన్‌మెంట్ డిపోల నుండి ఈ బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు.

గుర్తింపు పొందిన టూర్ ఆపరేటర్ల ద్వారానే హజ్ యాత్రకు వెళ్లాలి

సాక్షి సిటీబ్యూరో: కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన టూర్ ఆపరేటర్ల ద్వారానే హజ్ యాత్రకు వెళ్లాలని తెలంగాణ, హజ్, ఉమ్రా గ్రూప్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజాక్ ఖమర్ కోరారు. శనివారం గన్‌ఫౌండ్రీలో మీడియాతో మాట్లాడారు. మైనార్టీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రైవేట్ టూర్ ఆపరేటర్ల 2024 హజ్ కోటాను విడుల చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 18 టూర్ ఆపరేటర్లకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. కేంద్ర హజ్ కమిటీ వెబ్‌సైట్‌లో రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన టూర్ ఆపరేటర్ల లిస్టు ఉందని ఆన్‌లైన్ ద్వారా పరిశీలించాలన్నారు.

'పది' పరీక్షలకు సన్నద్ధం!



ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న టెన్త్ విద్యార్థులు

పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాల గుర్తింపు పూర్తికాగా విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు కూడా నిర్వహించి వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు.

- ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న టెన్త్ పరీక్షలు
- పూర్తయిన పరీక్ష కేంద్రాల గుర్తింపు
- విద్యార్థులను సన్నద్ధం చేస్తున్న టీచర్లు
- కాపీయింగ్‌కు పాల్పడకుండా ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు
- ఖైరతాబాద్ జోన్ పరిధిలో పరీక్ష రాయనున్న 8164 మంది విద్యార్థులు



బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-7లోని గతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం

బంజారాహిల్స్: విద్యాశాఖ ఖైరతాబాద్ జోన్ పరిధి కిందికి వచ్చే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, షేక్‌పేట, వెంగళరావునగర్, రహమత్‌నగర్, యూసుఫ్‌గూడ, ఎర్రగడ్డ, బోరబండ, అమీర్‌పేట, సనత్‌నగర్ డివిజన్ల పరిధిలో ఉన్న 17 ప్రభుత్వ ఉన్నత, 2 ఎయిడెడ్, 11 రెసిడెన్షియల్, 145 ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షలు రాయనుండగా ఇప్పటికే వీరికి ప్రత్యేక తరగతులు పూర్తిచేసి ప్రీ ఫైనల్ పరీక్షల్లో సన్నద్ధం చేస్తూ వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

- ఖైరతాబాద్ జోన్ పరిధిలోని 17 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 1345 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. ఇందులో 613 మంది బాలురు, 732 మంది బాలికలు ఉన్నారు.
- 11 ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 664 మంది పరీక్షలు రాయనుండగా ఇందులో 345 మంది బాలురు, 319 మంది బాలికలు ఉన్నారు.
- రెండు ఎయిడెడ్ పాఠశాలల్లో మొత్తం 32 మంది పరీక్షలు రాయనుండగా ఇందులో 17 మంది బాలురు, 15 మంది బాలికలు ఉన్నారు.
- 145 ప్రైవేటు పాఠశాలల్లో 6123 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయనుండగా ఇందులో 3150 బాలురు, 2973 బాలికలు ఉన్నారు.
- జోన్ పరిధిలో మొత్తం 8164 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయనుండగా ఇందులో 4125 మంది బాలురు, 4039 మంది బాలికలు ఉన్నారు.
- మొత్తం 32 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 17 ప్రభుత్వ పాఠశాలలతో పాటు మిగతా ప్రైవేటు పాఠశాలల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేశారు.
- పరీక్షల నిర్వహణకు గాను 38 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లను పర్యవేక్షకులుగా నియమించారు.
- అలాగే 38 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను నియమించారు.
- 38 పరీక్షా కేంద్రాల్లో 390 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారు.
- మాస్ కాపీయింగ్, చీటీల పద్ధతికి స్వస్తి పలికేందుకు నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను కూడా ఏర్పాటు చేశారు. వీరు అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతరం తనిఖీలు చేస్తూ కాపీయింగ్‌కు పాల్పడకుండా కఠినంగా వ్యవహరించనున్నారు.
- ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న పది పరీక్షల సందర్భంగా ప్రశ్నాపత్రాలను ఆయా పరీక్షా కేంద్రాల పరిధుల్లో ఉన్న పోలీస్ స్టేషన్లలో భద్రపరచనున్నారు.

టెన్త్ ప్రీ ఫైనల్ షురూ

బంజారాహిల్స్: విద్యాశాఖ ఖైరతాబాద్ జోన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, గురుకుల పాఠశాలల్లో శుక్రవారం నుంచి పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. అన్ని పాఠశాలల్లో ఈ పరీక్షలను కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పకడ్బందీగా నిర్వహిస్తూ ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తున్నారు. తొలి రోజు విద్యార్థులు తెలుగు పరీక్ష రాశారు. ఈ నెల 11 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఆ తర్వాత సరిగ్గా వారం రోజులకే ఈ నెల 18 నుంచి వార్షిక పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రీ ఫైనల్ పరీక్షలతో విద్యార్థుల్లో వార్షిక పరీక్షల భయం పోతుందని, ఆత్మ విశ్వాసం పెరుగుతుందని ఉపాధ్యాయులు అంటున్నారు. అలాగే పరీక్ష రాసే పద్ధతి కూడా విద్యార్థులకు అలవాటు అవుతుందని వెల్లడించారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఆరు సబ్జెక్టులకు గాను ఏడు పేపర్లు నిర్వహించనున్నారు. సైన్స్ సబ్జెక్టును రెండు రోజుల పాటు నిర్వహిస్తారు. ప్రీ ఫైనల్ పరీక్ష ద్వారా సైన్స్ పేపర్‌కు సంబంధించి విద్యార్థులు మరింత అవగాహన పెంచుకుంటారని, ఆ పరీక్షా విధానం కూడా స్పష్టంగా తెలుస్తోందని బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-7లోని గతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు జనార్దన్ తెలిపారు. గత మూడు మాసాల నుంచి ప్రత్యేక తరగతులతో విద్యార్థులకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు ఇప్పుడు ప్రీ ఫైనల్ పరీక్షల ద్వారా వారిని వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు.

దామోదర్‌రావుకు తలసాని పరామర్శ



ఆండాళ్ పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న తలసాని

బంజారాహిల్స్: రాజ్యసభ సభ్యుడు దామోదర్‌రావును మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ శనివారం పరామర్శించారు. దామోదర్‌రావు మాతృమూర్తి ఆండాళ్ మృతి వార్త తెలుసుకున్న శ్రీనివాస్‌యాదవ్ బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-8లోని దామోదర్‌రావు నివాసానికి వెళ్లి పరామర్శించారు. మాతృమూర్తి ఆండాళ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు.

నేటితో ముగియనున్న వస్త్ర ప్రదర్శన



శ్రీనగర్‌కాలనీ: శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో క్రాఫ్ట్స్ అండ్ వీవర్స్ ఆర్టిసన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నేషనల్ సిల్క్ ఎక్స్‌పో-2024 పేరిట ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శన ఆదివారం ముగియనున్నది. ఈ వస్త్ర ప్రదర్శనలో తెలంగాణ సంప్రదాయ వస్త్రాలతో పాటు పలు రాష్ట్రాల చేనేతకారుల ఉత్పత్తులైన సిల్క్, కాటన్, డిజైనరీ చీరలతో పాటు పలు ఫ్యాన్సీ వస్తువులను సుమారు 60 స్టాల్స్‌లో ప్రదర్శిస్తున్నారు. చేనేతకళాకారుల ఉత్పత్తులు నేరుగా వినియోగదారులకు చేరాలనే సదుద్దేశంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశామని నిర్వాహకుడు జయేష్ గుప్తా తెలిపారు.

ఆకట్టుకున్న పాప్ అప్ రిజర్వ్ ఎగ్జిబిషన్



బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ రోడ్ నెం.25లోని నవోమి లాంజ్‌లో ఏర్పాటు చేసిన రిజర్వ్ పాప్ అప్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. భగ్య గవరరెడ్డి, పద్మజ గవర, అజ్మీరా పూజా పవార్ ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌లో గృహాలంకరణ వస్తువలతో పాటు పలువురు ఫ్యాషన్ డిజైనర్లు రూపొందించిన విభిన్న రకాల డిజైనరీ దుస్తులను ప్రదర్శించారు. వైవిధ్యభరితమైన జ్యువెలరీతో పాటు ఫ్యాషన్ యాక్ససరీస్‌ను కొనుగోలు చేసేందుకు మహిళలు ఆసక్తి చూపారు.

ఆలోచింపజేసిన వైజ్ఞానిక అంశాలు



గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన

శ్రీనగర్‌కాలనీ: విద్యార్థుల్లోని సృజనాత్మకత, ప్రతిభాపాటవాలను తెలుసుకోవడానికి సైన్స్ ఫెయిర్స్‌లు ఎంతగానో దోహదపడతాయని గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి తెలిపారు. శనివారం కళ్యాణ్‌నగర్ వెంచర్-3లోని గౌతమ్ మోడల్ పబ్లిక్ స్కూల్‌లో ప్రజ్ఞాన్ ఎడ్యుకేషన్ ఫెయిర్ పేరిట సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. విద్యార్థుల సైన్స్ అండ్ టెక్నాలజీతో పాటు పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి సంప్రదాయాలు, కళల విశిష్టతను తెలియజేస్తూ చేసిన ప్రదర్శనలు ఆహూతులను ఆలోచింపజేశాయి. ఉత్తమ ప్రదర్శనలు చేసిన విద్యార్థులను అభినందించారు.

నగర పోలీసు కో ఆపరేటివ్ సొసైటీ నూతన కార్యవర్గం



హిమాయత్‌నగర్: నగర పోలీసు కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఫిబ్రవరి 29న డిప్యూటీ రిజిస్టర్, ఎన్నికల అధికారిగా కె.శ్రీరామ్ ఆధ్వర్యంలో మేనేజింగ్ కమిటీ ఎన్నికలను నిర్వహించారు. శనివారం బషీర్‌బాగ్‌లోని సెంట్రల్ జోన్ డీసీపీ కార్యాలయంలో జరిగిన నూతన కమిటీ ఆఫీస్‌బేరర్స్ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా మహమ్మద్ ఆసిఫ్ ఖాన్, కార్యదర్శిగా నల్ల శంకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా నవీన్ కుమార్, కోశాధికారిగా జి.ఎస్.ఎం.విక్టర్, డైరెక్టర్లుగా కొణిదల రత్న కుమారి, ఆంథోనీ, దయామణి శాంతి, కేశవ్ మామిడి, దండు లక్ష్మణ్ కుమార్, పి.వినీత్, బి.అప్పలసూరి ప్రమాణస్వీకారం చేశారు. కొత్తగా ఎన్నికైన మేనేజింగ్ కమిటీ ఐదేళ్లు పదవీకాలంలో ఉండనుంది.

కాపాలదారుడే ఇంటిని అమ్మకానికి పెట్టాడు

బోరబండ పీఎస్‌లో వృద్ధురాలి ఫిర్యాదు

రహమత్‌నగర్: ఇంటి కాపాలదారుడే నకిలీ పత్రాలు సృష్టించి సదరు ఇంటిని అమ్మేందుకు ప్రయత్నించాడు. సోషల్ మీడియాల్లో ఇళ్లు అమ్మబడును అని పోస్ట్ చేశాడు. దుబాయ్‌లో ఉన్న ఇంటి యాజమానురాలు ఆ పోస్టు చూసి హుటాహుటిన హైదరాబాద్‌కు చేరుకుంది. తన ఇంటిపై నకిలీ పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో, బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బోరబండ పోలీసులు తెలిపిన వివారాలు ప్రకారం... బంజారాహిల్స్ రోడ్ 10లో సందాని బేగంకు దాదాపు 350 గజాల విస్తీర్ణంలో నివాసం ఉంది. గత ఇరవై ఏండ్లుగా ఆమె దుబాయ్‌లో బంధువుల వద్ద ఉంటుంది. ఈ క్రమంలోనే ఆమె ఇంటి కాపాల దారునిగా ఉన్న జావీద్ హుస్సేన్ అతని బావ మరది అహ్మద్‌లు కలిసి సందాని బేగం నివాసాన్ని అమ్మకానికి పెట్టినట్లు సోషల్ మీడియాలో పోస్టు చేశారు.అది చూసిన సందాని బేగం హుటహుటిన హైదరాబాద్ వచ్చి, శుక్రవారం ఎర్రగడ్డలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి చేరు కుని తన నివాసంపై నకిలీ ధ్రువపత్రాలు సృష్టించారని ఫిర్యాదు చేసింది. అంతేగాక జావీద్ హుస్సేన్ అతని బాదమరిది అహ్మద్‌ఖాన్‌లపై చర్యలు తీసుకోవాలని బోరబండ పీఎస్‌లో శుక్రవారం ఫిర్యాదు చేసిం ది.కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

నేడు పల్స్ పోలియో

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



పోలియో చుక్కలపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నాగ కార్తీక్

బంజారాహిల్స్: పోలియోను శాశ్వతంగా నిర్మూలించి పోలియో రహిత దేశాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పల్స్‌పోలియో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 3వ తేదీన ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేయనున్నట్లు బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-7లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగ కార్తీక్ తెలిపారు. ఇప్పటికే అన్ని బస్తీల్లో పోలియో చుక్కలపై ఆటోల ద్వారా అవగాహన కల్పించామన్నారు. ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు కూడా పోలియో చుక్కలు వేసుకోవాల్సిన అర్హులను గుర్తించారన్నారు. బంజారాహిల్స్ పీహెచ్‌సీ పరిధిలో 36 పోలియో బూత్‌లను ఏర్పాటు చేశామని, 5700 మంది చిన్నారులకు చుక్కలు మందు వేసేందుకు జాబితా రూపొందించామని ఆయన వివరించారు. ఆదివారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అన్ని పీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాలు, కమ్యూనిటీ హాళ్లు, బస్టాపులు, మార్కెట్లు తదితర ప్రాంతాల్లో చుక్కల మందు వేస్తారని తెలిపారు. తమ పరిధిలో 17 మంది ఆశా కార్యకర్తలు, నలుగురు ఏఎన్‌ఎంలు, ఒక నర్సుతో పాటు బసవతారకం క్యాన్సర్ హాస్పటల్‌కు చెందిన 100 మంది నర్సింగ్ కళాశాల విద్యార్థినులు చుక్కల మందు వేసే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 3వ తేదీన చుక్కల మందు వేసుకోని వారికి 4, 5వ తేదీల్లో తమ సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తారని ఆయన వివరించారు.

శ్రీపాదరావుకు నివాళి



నివాళులర్పిస్తున్న కమిషనర్ రొనాల్డ్ రాస్

హిమాయత్‌నగర్: మంథని నియోజకవర్గంలో సామాన్య ప్రజల ఉన్నతికి కృషి చేసిన దుద్దిల్ల శ్రీపాదరావు ఆదర్శంగా నిలిచారని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ అన్నారు. స్వర్గీయ దుదిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా శనివారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ యాదగిరిరావు, చంద్రకాంత రెడ్డి, టాక్స్ వాల్యుయేషన్ ఆఫీసర్ కులకర్ణి, ఎగ్జామినర్ వెంకటేశ్వర రెడ్డి, కమిషనర్ ఓఎస్‌డీ వేణుగోపాల్, ఏఎంసీలు రమణ కుమార్, జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జలమండలిలో...

సాక్షి, సిటీబ్యూరో: మాజీ స్పీకర్, మంథని మాజీ ఎమ్మెల్యే దివంగత దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిని జలమండలిలో ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన ఈ వేడుకలకు ఎండీ సుదర్శన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరై శ్రీపాదరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఫైనాన్స్ డైరెక్టర్ వాసుదేవ నాయుడు, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్-2 సుదర్శన్, సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎంలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్ఎస్‌పీ ఫస్ట్ బెటాలియన్‌లో...

వెంగళరావునగర్: పాలకపక్షమైనా, అధికార పక్షమైనా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన వారే నిజమైన నాయకులని చాటిచెప్పిన మహానుభావుడు శ్రీపాదరావు అని టీఎస్ఎస్‌పీ ఫస్ట్ బెటాలియన్ కమాండెంట్ పి.మురళీకృష్ణ అన్నారు. యూసుఫ్‌గూడలోని టీఎస్ఎస్‌పీ ఫస్ట్ బెటాలియన్‌లో శనివారం మాజీ ఎమ్మెల్యే, స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత శ్రీపాదరావు ప్రజలకు చేసిన సేవలను కమాండెంట్ మురళీకృష్ణ కొనియాడారు. తొలుత శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫస్ట్ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ టి.నరేందర్‌సింగ్, అసిస్టెంట్ కమాండెంట్స్ కె.పి.సత్యనారాయణ, బి.జవహర్‌లాల్, కె.వి.వి.ప్రసాదరావు, కె.అప్పారావు, ఆర్.సత్యనారాయణ, ఆర్ఐలు సురేష్, శంకర్, జాఫర్, రవీందర్, నర్సయ్య, సుధాకర్‌రెడ్డి, టి.సత్యనారాయణ, ఆర్ఎస్ఐలు, ఫస్ట్ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయ సంకల్పయాత్రకు ఘనస్వాగతం

- కేంద్రంలో బీజేపీకి హ్యాట్రిక్ విజయం ఖాయం
- రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనూహ్య రెడ్డి



విజయ సంకల్ప యాత్రకు కళాకారులతో స్వాగతం పలుకుతున్న అనూహ్యరెడ్డి

హిమాయత్‌నగర్: కేంద్రంలో రాబోయే ఎన్నికల్లో 400 సీట్లతో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, రాష్ట్ర జానపద వృత్తి కళాకారుల సంఘం గౌరవాధ్యక్షురాలు డాక్టర్ జి.అనూహ్య రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో, తెలంగాణలో మెజార్టీ సీట్లు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చేపట్టిన విజయ సంకల్పయాత్ర విజయవంతంగా సాగిన ముగింపు సందర్భంగా నారాయణగూడ వైఎంసీఎ కూడలి నుంచి బర్కత్‌పురా వరకు కళాకారుల నృత్యాలు, డప్పు సప్పులు, పలు రకాల వాయిద్యాలు చేస్తూ కిషన్‌రెడ్డికి స్వాగతం పలుకుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనూహ్యరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో బీజేపీ మెజార్టీ ఎంపీ స్థానాలలో విజయం సాధిస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ హ్యాట్రిక్ విజయంతో అధికారంలో రావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కళాకారులు చేసిన వివిధ ప్రదర్శనలు అబ్బురపరిచాయి.

బోరబండ ఎస్‌హెచ్‌ఓగా వీరశేఖర్



రహమత్‌నగర్: బోరబండ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా వీరశేఖర్ నియమితులయ్యారు. జూబ్లీహిల్స్ డీఐగా పనిచేస్తున్న ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న కె.ఆదిరెడ్డి ఫలక్‌నుమా పీఎస్‌కు బదిలీ అయ్యారు. బోరబండలో పీఎస్ కొత్తగా ఏర్పాటైన తొమ్మిది నెలల కాల వ్యవధిలోనే ముగ్గురు ఎస్‌హెచ్‌ఓలు బదిలీ కావడం గమనార్హం.

ఉచిత న్యాయ సలహాలు

రహమత్‌నగర్: తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల ఉచిత న్యామ సలహాలు అందించనున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ మేరాజ్ స్పష్టం చేశారు. శ్రీరాంనగర్‌లోని తమ కార్యాలయంలో శనివారం మేరాజ్ అలీ మాట్లాడుతూ... నిరుపేదలకు న్యాయపరమైన సలహాలు, సూచనలు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి నెల మొదటి శుక్రవారం రోజున తమ కార్యాలయంలో జరుగుతుందని తెలిపారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది నజీర్ నేతృత్వంలో న్యాయవాదులు సలహాలు ఇస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

కుటుంబ తగాదాలు: సోదరుడి ఇల్లు దహనం

రహమత్‌నగర్: కటుంబ తగాదాలతో ఓ వ్యక్తి తన సోదరుడి ఇంటిని తగల బెట్టిన సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... బోరబండ సాయిబాబానగర్‌కు చెందిన మహ్మద్ నవాబ్ పూల డెకొరేషన్ పనులు చేస్తుంటాడు. ఇతని సోదరుడు రఫీక్‌కు ఇతనికి కొంత కాలంగా కుటుంబ కలహాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం అర్ధరాత్రి రఫిక్, నవాబ్ ఇంటిని పెట్రోల్‌తో తగలబెట్టాడు. ఈ ఘటనలో ఇంట్లోని ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతరత్ర సామగ్రి కాలిపోయింది. మంటలు అర్పే క్రమంలో నవాబ్ అతని భార్య, కుమారుడుకి సల్పంగా గాయాలయ్యాయి. బాధితుడు నవాబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

మధురానగర్ పీఎస్‌ను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్‌లు

వెంగళరావునగర్: మధురానగర్ పోలీస్ స్టేషన్‌ను ట్రెనీ ఐపీఎస్ అధికారులు సందర్శించారు. శుక్ర, శనివారాల్లో ఆయా అధికారులు పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పనితీరు, కేసుల వివరాలు తెలుసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ సైదులు, అడ్మిన్ ఎస్ఐ బాల్‌రాజ్, ఎస్ఐలు సాయినాథ్‌రెడ్డి, ఇక్బాల్ తదితర సిబ్బంది వారికి తగు సమాచారం, ఇతరత్రా సహాయ సహకారాలను అందించి వారి అనుమానాలను నివృత్తి చేశారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను సందర్శించి వివిధ కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పీఎస్‌ను సందర్శించిన వారిలో ట్రెనీ ఐపీఎస్‌లు మయాంక్ మిశ్రా, ప్రతీక్ సింగ్, సూరజ్, శృతి తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



వెంగళరావునగర్: గుర్తు తెలియని వ్యక్తి(45) మృతి చెందిన సంఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల సమాచారం మేరకు... యూసుఫ్‌గూడ పరిసర ప్రాంతాల్లో శనివారం తెల్లవారుజాము గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్టు పోలీసులకు సమాచారం అందింది. అక్కడికెళ్లిన పోలీసులకు మృతుడు భిక్షాటన చేసే వ్యక్తిగా తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలిస్తే ఫోన్స్: 87126 65188, 87126 61591లలో తెలియజేయాలని పోలీసులు కోరారు.

ఉత్సాహంగా ఇంక్యుబేటర్ స్టార్టప్ చాలెంజ్

బంజారాహిల్స్: కంటి సంరక్షణలో ఆవిష్కరణల కోసం ప్రపంచంలో అత్యుత్తమ స్టార్టప్‌లను గుర్తించేందుకు ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, ఆలిండియా ఆప్తాల్మోలాజికల్ సొసైటీ భాగస్వామ్యంతో రెండో ఇంక్యుబేటర్ స్టార్టప్ ఛాలెంజ్‌ను శనివారం నిర్వహించారు. రెండు రోజుల ఈవెంట్ ముగింపు వేడుకలను బంజారాహిల్స్ ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ కల్లం అంజిరెడ్డి క్యాంపస్‌లో జరిగాయి. ఈ వేడుకల్లో స్టార్టప్ ఛాలెంజ్ విజేతలను ప్రకటించారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ తాత్కాలిక చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ డైరెక్టర్ జనరల్ అజిత్ రంగ్నేకర్, టీ హబ్ సీఈఓ శ్రీనివాసరావు మహంకాళి, ఆలిండియా ఆప్తాల్మోలాజికల్ సొసైటీ డాక్టర్ హర్బంష్‌లాల్‌లు హాజరయ్యారు.

ప్రారంభం



యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించిన అడిషనల్ కమిషనర్

హిమాయత్‌నగర్: జీహెచ్‌ఎంసీ రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయాన్ని ప్రధాన కార్యాలయంలో శనివారం అదనపు కమిషనర్ (పరిపాలన) నళిని పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కార్పొరేషన్‌కు రెవెన్యూ విభాగం వెన్నుదన్నుగా ఉందని, వచ్చిన ఆదాయంతో పౌరుల మెరుగైన వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ఓఎస్‌డీ వేణుగోపాల్, చీఫ్ వాల్యుయేషన్ ఆఫీసర్ మహేష్ కులకర్ణి, అధ్యక్షుడు మంద రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాకర్ల దేవేందర్ తదితురులు మాట్లాడారు.

బోరబండలో నీటి కష్టాలపై కార్పొరేటర్ ఆరా

రాత్రివేళ బస్తీలో పర్యటించిన బాబా ఫసియుద్దీన్



అన్నానగర్ బస్తీలో పర్యటిస్తున్న బాబా ఫసియుద్దీన్

రహమత్‌నగర్: ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జీహెచ్‌ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ స్పష్టం చేశారు. బోరబండ డివిజన్‌లోని పలు బస్తీల్లో మంచి నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందంటూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో శుక్రవారం రాత్రి ఆయన డివిజన్‌లోని పలు బస్తీల్లో పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నీటి సమస్య పరిష్కారంపై తాను ప్రత్యేక దృష్టి సారించామన్నారు. లీకేజీలు తెలుసుకొని ఆయా పైప్‌లైన్‌ల మరమ్మతులు, అవసరమైన ప్రాంతాల్లో కొత్త పైప్ లైన్‌ల ఏర్పాటుకు ఇప్పటికే జలమండలి అధికారులకు సూచించామన్నారు. వేసవి ఎండలు తీవ్రతరం అవుతున్న దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. త్వరలోనే జలమండలి ఉన్నతాధికారులతో నీటి సమస్యపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. డివిజన్ కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్, నర్సింహ, అశోక్, ఇమ్రాన్, అన్నానగర్ నేత రంగనాయ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చుకో.. దండుకో

డబ్బుతో రండి.. అధికారంలోకి వస్తే దండుకోండి

బడాబాబులకు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఓపెన్ ఆఫర్

- కోట్లు ఇచ్చే ఎన్నారైలు, కాంట్రాక్టర్లు, రియల్టర్లు, వ్యాపారులకే పెద్దపీట
- పెమ్మసాని, వెనిగండ్ల రాము, అమిలినేని సురేంద్రబాబు, కాకర్ల సురేష్‌లకు రెడ్‌కార్పెట్



- అధికారంలోకి వస్తే ప్రజాధనాన్ని దోచుకునే వెసులుబాటు కల్పిస్తానంటూ బాబు భరోసా
- మరింతమందికి గాలం వేసేందుకు బాబు, చినబాబు పన్నాగాలు..
- ఓటమి భయంతో ముందుకు రాని 'పెట్టుబడి'దారులు
- టీడీపీ– జనసేన సభ అట్టర్ ఫ్లాప్‌తో వెనుకంజ

సాక్షి, అమరావతి: రాజకీయాలను పక్తు వ్యాపారంగా మార్చేసి.. ఓటుకు కట్లు అలవాటు చేసిన పార్టీ ఇయర్స్ ఇండస్ట్రీ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇపుడు సొమ్ములున్న బడాబాబులకు రకరకాల ఆఫర్లతో సీట్లు ఎరవేస్తున్నారు. వందల కోట్లు పార్టీ ఫండ్‌గా ఇచ్చుకో.. అన్నీ కుదిరి అధికారంలోకి వస్తే దొరికినంత దోచుకో.. ఇదీ 'పెట్టుబడి'దారులకు చంద్రబాబు ఓపెన్ ఆఫర్. పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీని నమ్ముకుని పనిచేస్తున్న సీనియర్ నేతలను పక్కనపెట్టి.. సొమ్ములు సమకూర్చడానికి అంగీకరించిన ఎన్నారైలు, కాంట్రాక్టర్లు, రియల్టర్లు, వ్యాపారులకు అభ్యర్థుల ఎంపికలో పెద్దపీట వేస్తున్నారు. అధికారంలోకి వచ్చాక మంత్రివర్గంలోకి తీసుకుని కీలక మంత్రిత్వ శాఖను అప్పగిస్తానని కొందరికి.. భారీ ఎత్తున లాభాలు వచ్చే కాంట్రాక్టు పనులు, గనులు అప్పగిస్తానంటూ మరికొందరికి భరోసా కల్పిస్తున్నారు. విభజన తర్వాత 2014 ఎన్నికల్లో భారీగా నిధులు సమకూర్చిన నారాయణ విద్యా సంస్థల అధినేత పొంగూరు నారాయణను ఎమ్మెల్సీని చేసి, రాజధాని నిర్మాణంతో ముడిపడిన కీలకమైన పురపాలక పట్టణాభివృద్ధి శాఖ అప్పగించానని గుర్తు చేస్తున్నారు. రాజధాని ప్రాంతంలో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడిన భారీ ఎత్తున భూములు కాజేసిన నారాయణ.. ఇన్నర్ రింగ్ అలైన్‌మెంట్ మార్చేసి, రాజధానిలో తాత్కాలిక నిర్మాణాలతో పాటు స్టార్టప్ ఏరియా ప్రాజెక్టు, శాశ్వత నిర్మాణాల పనుల టెండర్లు, టిడ్కో గృహాల టెండర్లలో భారీ ఎత్తున అవినీతికి పాల్పడి వేలాది కోట్ల రూపాయలను కొల్లగొట్టాడు.. అవన్నీ ఇపుడు కేసులై మెడకు చుట్టుకున్నాయనుకోండి.. అది వేరే సంగతి...

పెమ్మసాని నుంచి అమిలినేని దాకా..

గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ రాజకీయాల నుంచి నిష్క్రమించడంతో ఆ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు టీడీపీ సీనియర్ నేత, ట్రాన్స్‌ట్రాయ్ అధినేత రాయపాటి సాంబశివరావు ఆసక్తి చూపారు. పోలవరం హెడ్ వర్క్స్ పనులను 2013లో దక్కించుకున్న రాయపాటి మొబిలైజేషన్ అడ్వాన్సుగా ప్రభుత్వం నుంచి తీసుకున్న సొమ్ములో రూ.150 కోట్లు 2014 ఎన్నికల్లో చంద్రబాబుకు ఇవ్వడం వల్లే నరసరావుపేట లోక్‌సభ స్థానం అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారని రాయపాటి తనయుడు రాయపాటి రంగరావు ఇటీవల అంగీకరించారు. ట్రాన్స్‌ట్రాయ్ దివాలా తీయడం, రాయపాటి ఆర్థికంగా కుదేలవడంతో ఈసారి టికెట్ ఇచ్చేది లేదని చంద్రబాబు కుండ బద్దలు కొట్టేశారట. తెనాలికి చెందిన ఎన్నారై పెమ్మసాని చంద్రశేఖర్ భారీ ఎత్తున పెట్టుబడి పెడుతుండడంతో ఆయనను గుంటూరు లోక్‌సభ అభ్యర్థిగా ఖరారు చేశారు. ఇదే రీతిలో పెట్టుబడి పెట్టడంతో గుడివాడ నియోజకవర్గంలో సీనియర్ నేత రావి వెంకటేశ్వరరావును పక్కన పెట్టి టీడీపీ అభ్యర్థిగా ఎన్నారై వెనిగండ్ల రామును.. విజయవాడ లోక్‌సభ అభ్యర్థిగా కేశినేని చిన్నిలను చంద్రబాబు ఎంపిక చేశారు. నెల్లూరు జిల్లాలో ఉదయగిరి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావును పక్కన పెట్టి.. పెట్టుబడి పెట్టిన ఎన్నారై కాకర్ల సురేష్‌ను చంద్రబాబు ఎంపిక చేశారు. రాష్ట్రంలో 2014–19 మధ్య అధికారంలో ఉన్నప్పుడు హంద్రీ–నీవా రెండో దశ పనుల్లో పాత కాంట్రాక్టర్లపై 60–సీ నిబంధన కింద తొలగించి.. మిగిలిన పనుల అంచనా వ్యయాన్ని భారీగా పెంచేసి అమిలినేని సురేంద్రబాబుకు చెందిన ఎస్సార్ కన్‌స్ట్రక్షన్స్‌కు కట్టబెట్టిన చంద్రబాబు.. భారీ ఎత్తున కమీషన్లు వసూలు చేసుకున్నారు. ఇప్పుడు కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు పెట్టుబడి పెట్టడంతో అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరికి మొండి చేయి చూపారు. అమిలినేని సురేంద్రబాబును అభ్యర్థిగా ఖరారు చేశారు.

ఓటమి భయంతో పెట్టుబడిదారులు వెనుకంజ..

ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులను సన్నద్ధం చేయడానికి జనవరి 27న భీమిలి.. గత నెల 3న దెందులూరు.. గత నెల 18న రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభలకు సముద్రంతో పోటీ పడుతూ జనం పోటెత్తడంతో ఒకదానికి మించి మరొకటి గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. ఉమ్మడి, తెలుగు రాష్ట్రాల చరిత్రలో రాప్తాడు సభ అతి పెద్ద ప్రజాసభగా నిలిచింది. సార్వత్రిక ఎన్నికలకు ముందే వైఎస్సార్‌సీపీ సునామీ సృష్టించడం ఖాయమని రాప్తాడు 'సిద్ధం' సభతో తేలిపోయిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. టైమ్స్ నౌ, జీన్యూస్, రిపబ్లిక్ టీవీ, జన్‌మత్, జనాధార్ ఇండియా వంటి జాతీయ మీడియా సంస్థలు నిర్వహించిన ప్రీపోల్ సర్వేల్లో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని.. మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం తథ్యమని వెల్లడించాయి. టీడీపీ–జనసేన పొత్తులో సీట్ల పంపకాల 'లెక్క' తేలాక ఇరు పక్షాలు తొలిసారిగా ఉమ్మడిగా పశ్చిమగోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెంలో గత నెల 28న 'తెలుగుజన విజయకేతన జెండా' సభకు జనం మొహం చాటేయడంతో అట్టర్ ఫ్లాప్ అయ్యింది. అవకాశవాదంతో పొత్తు పెట్టుకోవడం వల్లే ఆ రెండు పక్షాలు ఉమ్మడిగా నిర్వహించిన తొలి సభలోనే జనం ఛీకొట్టారని.. ఎన్నికల్లో టీడీపీ–జనసేన కూటమి ఘోరంగా ఓడిపోతుందనడానికి ఇది సంకేతమని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ప్రజాక్షేత్రంలో వాస్తవ పరిస్థితిని పసిగట్టిన పెట్టుబడిదారులు ఓటమి భయంతో టీడీపీలో చేరేందుకు ఇప్పుడు వెనుకంజ వేస్తున్నారు.

వైఎస్సార్సీపీలో సీట్లు దక్కని వారితో చేరికల డ్రామాలు..

వ్యక్తిగత కారణాలతో.. టికెట్లు దక్కక వైఎస్సార్‌సీపీని వీడిన వారిని చేర్చుకోవడం ద్వారా టీడీపీకి క్రేజ్ ఉందని చూపి పెట్టుబడిదారులను సమ్మోహనపరిచేందుకు చంద్రబాబు ఎత్తులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే వ్యక్తిగత కారణాలతో.. టికెట్లు దక్కక వైఎస్సార్‌సీపీని వీడిన లావు కృష్ణదేవరాయలు, వసంత కృష్ణప్రసాద్, జంగా కృష్ణమూర్తి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిలకు చంద్రబాబు టీడీపీ తీర్థం ఇచ్చారు. ఇందులో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిన వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని నెల్లూరు లోక్‌సభ అభ్యర్థిగా, ఆయన భార్య ప్రశాంతిని కోవూరు అభ్యర్థిగా.. లావు కృష్ణదేవరాయలును నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థిగా.. వసంత కృష్ణప్రసాద్‌ను మైలవరం అభ్యర్థిగా చంద్రబాబు ఖరారు చేశారని టీడీపీ వర్గాలు వెల్లడించాయి.

ఈసారి నారాయణ వాటా రూ.900 కోట్లు..

నారాయణ విద్యాసంస్థల అధినేత పొంగూరు నారాయణ 2014 వరకూ చంద్రబాబు ఆర్థిక వ్యవహారాలను పరోక్షంగా చూశారు.. ఆ ఎన్నికల్లో టీడీపీకి భారీ ఎత్తున నిధులు సమకూర్చారు. భారీ ఎత్తున ధనం వెదజల్లడంతో 2014 ఎన్నికల్లో కేవలం 5 లక్షల ఓట్ల తేడాతో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చింది. మంత్రివర్గంలో నారాయణకు కీలకమైన పురపాలక పట్టణాభివృద్ధి శాఖను కేటాయించిన చంద్రబాబు.. ఆ తర్వాత ఎమ్మెల్సీని చేశారు. ఐదేళ్లపాటు ఆకాశమే హద్దుగా చెలరేగిన నారాయణ భారీ ఎత్తున ప్రభుత్వ ఖజానాను.. ప్రజల ఆస్తులను దోచేశారు. గత ఎన్నికల్లో నెల్లూరు అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఘోరంగా ఓడిపోయిన నారాయణ.. వచ్చే ఎన్నికల్లో అదే స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. టీడీపీకి ఎన్నికల ఖర్చుల కోసం ఇప్పటికే ప్రజల నుంచి మార్వాడీలు, వ్యాపారుల నుంచి రూ.650 కోట్లను సమీకరించిన నారాయణ చేర్చాల్సిన చోటకు చేర్చారు. వారం క్రితం మార్కాపురం, కందుకూరు, గిద్దలూరు నియోజకవర్గాల్లో వ్యాపారుల నుంచి రూ.2 నుంచి రూ.3ల వడ్డీకి మరో రూ.250 కోట్లను సమీకరించిన నారాయణ టీడీపీకి ఎన్నికల నిధి కింద అందజేశారు. మొత్తమ్మీద ఈసారి తన వాటాగా నారాయణ రూ.900 కోట్లు సమకూర్చారని టీడీపీ వర్గాలే చెబుతున్నాయి.

హైదరాబాద్‌లో మకాం వేసి రాయ 'బేరాలు'..

హైదరాబాద్‌లో మకాం వేసిన తండ్రీకొడుకులు చంద్రబాబు, లోకేశ్‌లు పెట్టుబడిదారులతో రాయబారాలు.. భేరసారాలు జరుపుతున్నారు. ఇప్పుడు పెట్టుబడి పెట్టండి.. కోరుకున్న స్థానం నుంచి పోటీ చేయండి.. అధికారంలోకి వస్తే దొరికినంత దోచుకోవడానికి వెసులుబాటు కల్పిస్తా అంటూ ఎన్నారైలు, రియల్టర్లు, కాంట్రాక్టర్లు, వ్యాపారులతో చంద్రబాబు రాయబారాలు నడుపుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేయకపోయినా ఫర్వాలేదు.. పెట్టుబడి పెడితే అధికారంలోకి వచ్చాక భారీ ఎత్తున దోచుకోవడానికి అవకాశం కల్పిస్తానంటూ రాజకీయాల నుంచి నిష్క్రమించిన ఆ పార్టీ ప్రజాప్రతినిధితోనూ చంద్రబాబు బేరసారాలు జరిపినా ఫలితం రాలేదని టీడీపీ సీనియర్ నేత ఒకరు తెలిపారు.

జగన్‌ను గెలిపించాలి..

జనం గెలవాలి

బీసీ కులాల ఆత్మీయ సమావేశం పిలుపు

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించడం ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలు మళ్లీ గెలవాలని బీసీ కులాల ఆత్మీయ సమావేశం పిలుపునిచ్చింది. విజయవాడ గాంధీనగర్‌లోని ఓ ఫంక్షన్ హాలులో రాష్ట్రంలోని 139 బీసీ కులాలకు చెందిన సంఘాల ముఖ్య నేతల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ 58 నెలల పాలనలో బీసీలకు జరిగిన ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రయోజనాలపై పలువురు వక్తలు మాట్లాడారు. రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. జనాభాలో 52 శాతంపైగా ఉన్న బీసీలకు కనీసం 50 శాతం పదవులు ఇవ్వాలని ఇంతకాలం కొట్లాడామని, అయితే సీఎం వైఎస్ జగన్ బీసీలకు ఏకంగా 70 శాతం పదవులు ఇచ్చి సంఘ సంస్కర్తగా నిలిచారని అన్నారు. ఇటీవల తాను కర్ణాటక, తమిళనాడు ముఖ్యమంత్రులను కలిసినప్పుడు.. బీసీలైన మీరు బీసీలకు 50 శాతం పదవులు ఎందుకివ్వలేకపోతున్నారు? అని అడిగితే వాళ్లు ఇచ్చిన సమాధానం ఆశ్చర్యం కలిగించిందన్నారు. మేము 40 శాతం పదవులు ఇవ్వడానికే ఇబ్బందులు పడ్డామని, మీ ముఖ్యమంత్రిలాగా మేము బీసీలకు పదవులు ఇస్తే మా రాష్ట్రాల్లో సంపన్న వర్గాలు మమ్మల్ని సీఎం సీటులో కూర్చోనీయవని చెప్పారన్నారు. సీఎం వైఎస్ జగన్ మాదిరిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రాధాన్యత ఇవ్వాలంటే ఎంతో ధైర్యం, సాహసం ఉండాలన్నారు. సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సామాజిక న్యాయాన్ని దేశం మొత్తం కీర్తిస్తోందన్నారు.


బీసీ కులాల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య. చిత్రంలో ఎంపీ కేశినేని నాని

ఏపీలో కలుస్తామంటున్నారు..

ఏపీలో ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలు పట్ల పొరుగు రాష్ట్రాల్లోని సరిహద్దు జిల్లాల ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారని కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమాలు చూసి తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా, కర్ణాటకలోని బళ్లారి ప్రాంత వాసులు తమను ఆంధ్రాలో కలపాలని దీక్షలు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలను చంద్రబాబు ఓటు బ్యాంకుగా చూస్తే.. సీఎం జగన్ మాత్రం తన కుటుంబ సభ్యులుగా చూస్తున్నారని చెప్పారు. సీఎం జగన్ మరో 20 ఏళ్లపాటు ఏపీ ముఖ్యమంత్రిగా కొనసాగితే పేద వర్గాలు ధనవంతులుగా మారడం ఖాయమన్నారు. ఇది సీఎం జగన్ ఒక్కడి గెలుపుకోసం మాత్రమే కాదని, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల గెలుపు కోసమే అని కృష్ణయ్య చెప్పారు. విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) మాట్లాడుతూ.. మానవ వనరుల అభివృద్ధే అసలైన అభివృద్ధి అని నమ్మి దానిని రాష్ట్రంలో అమలు చేసి చూపించిన గొప్ప నాయకుడు సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు.

గెలిచాక వైఎస్సార్‌సీపీ నేతల అంతు చూస్తా: బాబు

దాచేపల్లి: రాబోయే ఎన్నికల్లో టీడీపీ–జనసేన కూటమి విజయం సాధిస్తుందని, అధికారంలోకి రాగానే అమరావతి నిర్మాణాలు పూర్తి చేస్తామని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లిలో శనివారం టీడీపీ నిర్వహించిన రా.. కదలిరా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అధికారంలోకి వస్తే వైఎస్సార్‌సీపీ నేతల అంతుచూస్తానని, వారికి భయపడకుండా 45 రోజులు పోరాడాలని కార్యకర్తలను రెచ్చగొట్టారు. పోలీసులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.


శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు

నగర వార్తలు

వడివడిగా మూసీ అభివృద్ధి పనులు

- మూసీ సరిహద్దులు, పరీవాహక ప్రాంతాలపైన సర్వే
- వరదనీటి సామర్థ్యంపైన సర్వే చేపట్టిన ఎంఆర్‌డీసీఎల్
- రాజేంద్రనగర్ ప్రాంతంలో ఆక్రమణల కూల్చివేత..

సాక్షి, సిటీబ్యూరో: మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నగరంలోని పడమటి వైపు నుంచి తూర్పు వైపు వరకు విస్తరించి ఉన్న 55 కిలోమీటర్ల పొడవైన చారిత్రక మూసీ నదికి పూర్వవైభవాన్ని తెచ్చేందుకు ప్రణాళికలను రూపొందించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. రెవెన్యూ మ్యాపుల సహకారంతో మూసీ నది సరిహద్దులను, పరీవాహక ప్రాంతాన్ని గుర్తించేందుకు సర్వేలను ప్రారంభించారు. మరోవైపు వివిధ ప్రాంతాల్లో మూసీని ఆక్రమించుకొని చేపట్టిన నిర్మాణాల కూల్చివేతలపైన కూడా అధికారులు దృష్టి సారించారు. రాజేంద్రనగర్ మండలంలోని కొన్ని చోట్ల ఆక్రమణ కూల్చివేతలను చేపట్టారు. అలాగే భారీ వరదలు మూసీ నదిని ముంచెత్తినప్పుడు వరదనీటి స్థాయిలు ఎంత వరకు ఉంటాయనే అంశాన్ని కూడా శాస్త్రీయంగా అంచనా వేసేందుకు కసరత్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.మొత్తం మూసీ నది పరీవాహక ప్రాంతాన్ని గుర్తించి, అభివృద్ధి చేసేందుకు అనుగుణంగా ప్రాథమిక పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. మూసీ సరిహద్దులను గుర్తించి ఇరు వైపులా 50 మీటర్ల పరిధిలో మూసీ కారిడార్‌ను అభివృద్ధి చేయనున్నారు.ఈ మేరకు అధికారులు భూసేకరణపైన కూడా దృష్టి సారించారు. రెవెన్యూ, జలమండలి, తదితర విభాగాలకు చెందిన అధికారులు, నిపుణుల భాగస్వామ్యంతో భౌగోళికంగా మూసీ సరిహద్దులు, రివర్‌బెడ్, పరీవాహక ప్రాంతం, వరదనీటిమట్టం వంటివి గుర్తించిన అనంతరం రెండోదశ పనులను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మూసీ అభివృద్ధి కోసం ఇటీవల బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే.

థేమ్స్ తరహాలో...

లండన్‌లోని థేమ్స్ నది తరహాలో మూసీని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా నదికి రెండు వైపులా ఎమ్యూస్‌మెంట్ పార్కులు, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్ వాటర్ స్పోర్ట్స్, స్ట్రీట్ వెండర్స్ బిజినెస్ ఏరియా, షాపింగ్ మాల్స్ వంటివి ఏర్పాటు చేయనున్నారు.అలాగే 55 కిలోమీటర్ల మూసీ మార్గంలో రవాణా సదుపాయాలను కూడా అభివృద్ధి చేస్తారు. భవిష్యత్తులో మెట్రోను అందుబాటులోకి తేవాలనే ప్రతిపాదన కూడా ఉంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో నెలకొన్న చారిత్రక కట్టడాలైన చార్మినార్, తారామతి బారదరీ, ఇతర పర్యాటక ప్రాంతాలను కలుపుతూ ఒక టూరిజం సర్క్యూట్ డిజైన్ రూపొందించే ప్రతిపాదన కూడా ఉంది.ఈ క్రమంలోనే మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తాజాగా మూసీ సర్వే పనులను ప్రారంభించింది.ఆకస్మికంగా వరదలు వచ్చినప్పటికీ తట్టుకునే విధంగా చేపట్టవలసిన చర్యలతో పాటు, మూసీ నది పరీవాహక అభివృద్ధికి భవిష్యత్తులో ఎలాంటి అడ్డంకులు రాకుండా ఎలాంటి ఏర్పాట్లు ఉండాలనే అంశంపైన కూడా అధికారులు దృష్టి సారించారు.

బకాయిలు చెల్లించకుంటే ఔషధాల సరఫరా నిలిపివేస్తాం

పంజగుట్ట: రాష్ట్ర ప్రభుత్వం నుంచి తమకు రావల్సిన బకాయిలు వెంటనే చెల్లించకపోతే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇకపై మందులు, వైద్య పరికరాలు సరఫరా చెయ్యడం తమ వల్ల కాదని ట్విన్ సిటీస్ హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. కేవలం ఈఎస్ఐ ఆసుపత్రిలో 100 కోట్ల బకాయిలు ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి 400 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని ఇన్ని రోజులు రోగుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని తాము సరఫరా చేశామని ఇకపై తమ వల్ల కాదన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు కె.పి.రామ్‌చందర్ రావు, ఈసీ సభ్యులు శ్రీనివాస్, సాగర్, గిరీష్ భట్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా టెండర్ నోటిఫికేషన్ ద్వారా టెండర్లు పొంది ఈఎస్ఐ, నిమ్స్, ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, టీఎస్ ఎమ్ఐడీఎల్ మందులు, రోగులకు అవసరమయ్యే వైద్య పరికరాలు అన్ని సరఫరా చేస్తున్నామన్నారు. గతేడాది నుంచి తమకు బిల్లులు రాక రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 150 మంది సరఫరా దారులు ఇబ్బందులు పడుతున్నామన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామ్‌చందర్ రావు

యువ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

నాంపల్లి: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళల శాఖ ప్రతి ఏటా ప్రదానం చేసే జెఎల్.నర్సింహారావు యువ పురస్కారాలకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 27న ప్రపంచ రంగస్థల దినోత్సవం జరుగుతుందని ఇందులో భాగంగా జెఎల్. నర్సింహారావు పేరిట నెలకొల్పిన యువ పురస్కార ప్రదానోత్సవం జరుగుతుంది. నాటకరంగంలోని నటన, దర్శకత్వం, మేకప్, లైటింగ్, సెట్ ఇంకా ఇతర సాంకేతిక అంశాల్లో కృషి చేసిన 35 సంవత్సరాల వయసు లోపు యువతి, యువకులు ఈ పురస్కారానికి దరఖాస్తులు చేసుకోవచ్చాన్నారు.

నిమ్స్ యూనియన్ ఎన్నికల్లో శాంతి కుమారి ఘన విజయం



లక్డీకాపూల్: నిమ్స్ పారామెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా నిమ్స్ నర్సింగ్ ఆఫీసర్, శాంతకుమారి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా రమణమ్మ, సుభద్ర, కాంట్రాక్ట్ సిబ్బంది తరపున అరుణ, ప్రధాన కార్యదర్శిగా డీఎస్ భరత్ భూషణ్, సహాయ కార్యదర్శులుగా నిర్మలా జ్యోతి, బిడుగు శేఖర్, కార్యనిర్వహణ కార్యదర్శులుగా ఎం.డీ అబ్దుల్ వారిస్, పి. కరుణలు ఎన్నికయ్యారు. సాంస్కృతిక కార్యదర్శులుగా టి. రమా దుర్గాంబ, కోశాధికారిగా డా. సుధారాణి విజయం సాధించారు. కాంట్రాక్ట్ టెక్నీషియన్ల తరపున జాయింట్ సెక్రెటరీ బి. లక్ష్మీ నారాణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా రవి కళాధర్‌లు ఏక గ్రీవంగా గెలుపొందారు. ఈ ఎన్నికల్లో మొత్తం ఓట్లు 533 ఉండగా 471 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సుస్థిర వృద్ధికి చొరవ చూపాలి

రాయదుర్గం: సాంకేతికతను బాధ్యతాయుతంగా ఉపయోగించడంతో సుస్థిర వృద్ధి కోసం చొరవ చూపాలని యూజీసీ చైర్మన్ ప్రొ॥ ఎం జగదీష్‌కుమార్ పేర్కొన్నారు. హెచ్‌సీయూలో థెర్మోఫిషర్ సైంటిఫిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఆయన వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బీజేరావు, ఇతర ప్రొఫెసర్లతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో సుస్థిర వృద్ధికి సమష్టిగా తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. సమ్మిళిత అభివృద్ధి, సామాజిక అసమానతలను తగ్గించడం, వాతావరణ మార్పులకు పరిష్కారాలను రూపొందించడం యొక్క ఆవశ్యకతను వివరించారు. దేశంలో మహిళా నాయకత్వ అభివృద్ధి మరింతగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకంగా సైన్స్ అండ్ టెక్నాలజీ, సోషల్ సైన్సెస్, అడ్మినిస్ట్రేషన్ మొదలైన వాటిలో లింగ సమానత్వాన్ని సాధించడం అవసరమన్నారు. జీవనశైలిలో మార్పు, సమర్థవంతమైన ఒత్తిడి నిర్వహణ కోసం ఆరోగ్యకరమైన జీవితాన్ని పెంపొందించుకోవడం అవసరమన్నారు. అరబిందో ఫార్మా బోర్డు డైరెక్టర్ డాక్టర్ శాతకర్ణి మక్కపాటి భారతదేశంలో గత మూడు దశాబ్దాలుగా బయోఫార్మా పరిశ్రమ మారుతున్న ల్యాండ్ స్కేప్ గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె నారాయణన్, బయోసైన్సెస్ గార్ఫ్ ఎండీ వెంకట్‌కమలాకర్, కోటక్ సలహాదారులు ధీరజ్ రాజేంద్రన్, ఐకేపీ వీపీ డాక్టర్ విశ్వనాథం దుప్పట్ల పాల్గొన్నారు.

నేడు పల్స్ పోలియో

- 4,5,6 తేదీల్లో డోర్ టు డోర్ క్యాంపెయిన్
- హైదరాబాద్ డీఎంహెచ్ఓ వెంకటి

సాక్షి, సిటీబ్యూరో: పల్స్ పోలియో కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి ఆయా పోలియో కేంద్రాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నారు. హైదరాబాద్ జిల్లాలో 5,06,930 మంది ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పార్కులు, కమ్యూనిటీ సెంటర్లు మొత్తం 2800 పోలింగ్ కేంద్రాల్లో 11,200 మంది ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 79 మొబైల్ బృందాలను ఎంపిక చేశామని 245 హైరిస్క్ కేంద్రాలను గుర్తించామన్నారు. తొలి రోజు వేయించుకోని చిన్నారులకు ఆ తర్వాతి రోజు నుంచి వరుసగా మూడు రోజుల పాటు ఇళ్ల వద్దకు వచ్చి చుక్కల మందు వేస్తారని డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి వెల్లడించారు. అదే విధంగా రంగారెడ్డి జిల్లాలో ఐదేళ్ల లోపు పిల్లలు 4,09,308 మంది ఉన్నారని వీరి కోసం 624 బూతులు, 55 మొబైల్ టీమ్‌లు, 55 ట్రాన్సిట్ పాయింట్లు, సమాచార విస్తరణకు 55 వాహనాలను ఏర్పాటు చేశామన్నారు.

నకిలీ ఫింగర్ ప్రింట్ బాధ్యుల తొలగింపు?

సాక్షి, సిటీబ్యూరో: నకిలీ ఫింగర్ ప్రింట్‌తో పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదు చేస్తున్న వారిని తొలగించేందుకు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ చర్యలకు ఉపక్రమించారు. ఇందుకు బాధ్యులైన ఇద్దరు ఎస్ఎఫ్ఏలను, 14 మంది కార్మికులను విధుల నుంచి తొలగించేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

జీహెచ్ఎంసీని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్‌లు



సాక్షి,సిటీబ్యూరో: ముస్సోరిలో శిక్షణ పొందుతున్న ఐఏఎస్‌లు రెండు రోజుల పర్యటనలో భాగంగా జీహెచ్ఎంసీలో అమలవుతున్న బెస్ట్ ప్రాక్టీసెస్ అధ్యయనం చేసేందుకు నగరానికి వచ్చారు. బుద్ధభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చెత్త నిర్వహణ, టీడీఆర్ , హరిత హారం, తదితర కార్యక్రమాల గురించి కమిషనర్ రోనాల్డ్‌రాస్, ఆయా విభాగాల అధిపతులు వారికి వివరించారు. వీరు జవహర్‌నగర్‌లోని ఘన వ్యర్థాల నిర్వహణ, టీ-హబ్, ఇండస్ట్రియల్ పార్క్‌ను సందర్శించనున్నారు. ఇక్కడకు వచ్చిన వారిలో మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, గుజరాత్, ఉత్తరాఖండ్ కు చెందిన 17 మంది ట్రైనీలు ఉన్నారు.

మాస్టర్ పీస్ ఇండియా బిగ్గెస్ట్ గ్లోబల్ బఫే ప్రారంభం

గచ్చిబౌలి: గచ్చిబౌలిలోని ప్రెస్టన్ ప్రైమ్ మాల్‌లో మూడ వందల రకాల విభిన్న వంటకాలతో 500 మంది కూర్చునే సామర్థ్యం ఉన్న మాస్టర్ పీస్ ఇండియా బిగ్గెస్ట్ గ్లోబల్ బఫేను శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ వంటకాలతో పాటు పాశ్చాత్య దేశాల రుచులను భోజన ప్రియులకు అందుబాటులో ఉన్నాయన్నారు. హైదరాబాదీ ధమ్ బిర్యానీతో పాటు కరేబియన్ పుడ్డింగ్, రాజస్తానీ కోఫ్తా కర్రీ, థాయ్ రెడ్ కర్రీ, జపనీస్ సకానా కట్సు, డచ్‌చికెన్‌తో పాటు అనేక రకాల వెజ్, నాన్‌వెజ్ వంటకాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ఎస్‌డీ ఫుడ్ బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎం.డి. లక్ష్మీ సూర్య దేవర, డైరెక్టర్ సాయి గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు.


బఫేను ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

ముదిరాజ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్‌ను రద్దు చేయాలి


మాట్లాడుతున్న గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్

పంజగుట్ట: ముదిరాజ్ ఆత్మగౌరవ భవన్ కోసం ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల స్థలం ఆక్రమించుకునేందుకు అధికార దుర్వినియోగంతో ఏకపక్షంగా ఏర్పాటు చేసిన ముదిరాజ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్‌ను వెంటనే రద్దు చెయ్యాలని పలు ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, అల్లుడు జగన్ ముదిరాజ్ మాట్లాడారు. తాము అన్ని పనులు వదులుకుని, ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం సంఘం ఏర్పాటు చేసి ఒక పెద్ద మనిషి ఉండాలని బండ ప్రకాష్ ముదిరాజ్‌ను ముందుంచితే ఆయన కన్న ముందు నుంచి సంఘంలో ఉన్న తమకు ఎలాంటి సమాచారం లేకుండా కేవలం ముగ్గురు వ్యక్తులతో ముదిరాజ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ముదిరాజ్ ఆత్మగౌరవ భవనానికి కోకాపేటలో కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో ఎలాంటి టెండర్ లేకుండా ట్రస్ట్ ద్వారా బండ ప్రకాష్‌కు కావాల్సిన వ్యక్తులకు కట్టబెట్టారని తెలిపారు. టెండర్ పిలవకపోవడం, ట్రస్ట్‌లో కేవలం ముగ్గురు మాత్రమే ఉండడంతో ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని దీంతో గత ఆరు సంవత్సరాల నుంచి ఆత్మగౌరవ భవనం పునాదులకే పరిమితమయ్యిందన్నారు. ట్రస్ట్ పేరుతో జరిగిన అవకతవకలపై ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ విచారణ చేసి దోషులను శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో నరేష్, శ్రీనివాస్, శివయ్య, సంతోష్, శ్రీనివాస్, శ్రీనివాస్, సతీష్, రంజిత్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా 4 కే రన్

కుషాయిగూడ: అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని రాచకొండ సీపీ తరుణ్‌జోషి ఐపీఎస్ అన్నారు. ప్రపంచ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 4 కే రన్‌ను సీపీ ప్రారంభించి మాట్లాడారు. స్త్రీలపై వివక్షను రూపుమాపాలనే సందేశం ఇవ్వడానికే 4కే రన్, వాక్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యా, వైద్య, శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు రక్షణ దళాలు వంటి అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతూ ప్రపంచ అభివృద్ధి భాగస్వాములు కావడం శుభ పరిణామన్నారు. మహిళల వివక్ష ప్రదర్శించడం తగదని, వారి హక్కులను కాపాడుతూ గౌరవించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. రాచకొండ సీపీ పరిధిలో కూడా వేలమంది మహిళలు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో షీ-టీమ్స్ ఏర్పాటు చేసి సమాజంలో స్త్రీలకు ఎదురయ్యే వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తున్నామని, చిన్నారులు, వృద్ధుల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా, ఎస్ఓటీ డీసీపీలు రమణరెడ్డి, మురళీధర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, అదనపు డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్‌రెడ్డి, కుషాయిగూడ ఏసీపీ నరేష్‌రెడ్డి, ఆర్‌కేఎస్‌సీ జాయింట్ సెక్రటరీ అనిల్ రాచమల్ల, వైస్ చైర్మన్ వెంకటేష్, జాయింట్ సెక్రటరీ రామ్, చీఫ్ కోఆర్డీనేటర్ సావిత్రి, సూర్య, కోఆర్డినేటర్లు అర్చన, శివ, నందిత, రజనీ పాల్గొన్నారు.


4కే రన్‌లో పాల్గొన్న సీపీ తరుణ్‌జోషి

వైరల్



మైనస్ 25 డిగ్రీల టెంపరేచర్‌లో... మాంగల్య తంతునానేనా!

సాధారణంగా ఎవరైనా పెళ్లిమండపం ఎంపిక చేసుకోవడానికి సౌకర్యాలు, అనుకూలతలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. అయితే అన్ని పెళ్లిళ్లు ఒకేలా ఉండవు అని చెప్పడానికి ఈ పెళ్లి ఒక ఉదాహరణ. హిమాచల్‌ప్రదేశ్‌లోని స్పితి వ్యాలీలో మైనస్ 25 డిగ్రీల ఉష్ణోగ్రతలో గుజరాతీ జంట పెళ్లి చేసుకుంది. 'ఏ మ్యారేజ్ లైక్ దిస్ టూ! ఏ లవింగ్ కపుల్ ఫ్రమ్ గుజరాత్' కాప్షన్‌తో పోస్ట్ చేసిన ఈ వీడియో వైరల్‌గా మారింది.

పెళ్లికి వచ్చిన అతిథుల సందడి కూడా వీడియోలో కనిపిస్తుంది. వరుని పక్కన కూర్చోబెట్టుకొని పూలతో అలంకరించిన ఎరుపు రంగు కారును వధువు నడపడంతో వీడియో ముగుస్తుంది.

అయితే ఈ వీడియోను చూసి ప్రశంసించిన వాళ్ల కంటే 'ఓవర్ యాక్టింగ్' అని వెక్కిరించిన వాళ్లే ఎక్కువ.

'మీ పెళ్లి సంబరం సరే, అక్కడ ఎంత చెత్త పేరుకు పోయి ఉంటుందో' అని ఒక యూజర్ స్పందించాడు.

వైరల్ ట్రెండ్ క్రియేట్ కావడానికి కొలతలు, ప్రమాణాలు అంటూ ఏవీ ఉండవు. తాజా వీడియో ఇదే విషయాన్ని మళ్లీ గుర్తు తెస్తోంది. అర్థం తెలియని ఒక పదబంధం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది దృష్టిని ఆకర్షించి వైరల్ ట్రెండ్‌గా మారింది.

అవమానించిన వాళ్లే అభినందిస్తున్నారు!



'నువ్వేమైనా కలెక్టర్‌వా? డాక్టర్‌వా? లేకపోతే ఏమైనా కంపెనీకి ఓనర్‌వా? ఆఫ్టరాల్... సెక్యూరిటీ గార్డ్‌వి. సెక్యూరిటీ గార్డు కూతురు విదేశాల్లో చదవగలదా?' అని ఆ గార్డు ముఖం మీదే కరుకుగా మాట్లాడారు చాలా మంది. బాధ పెట్టే కామెంట్స్ ఎన్ని చెవిన పడ్డా కూతురిని విదేశాల్లో చదివించాలనే లక్ష్యం విషయంలో ఆయన ఒక్క అడుగు కూడా వెనక్కి వేయలేదు. కట్ చేస్తే... యూకే లో ఒక యూనివర్శిటీ నుంచి సెక్యూరిటీ గార్డ్ కూతురు ధనుశ్రీ గైక్వాడ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ధనుశ్రీని ఎయిర్‌పోర్ట్‌లో డ్రాప్ చేయడం, ఆమె తన గ్రాడ్యుయేషన్ డిగ్రీని స్వీకరించడానికి వేదిక పైకి వెళ్లడం, గ్రాడ్యుయేషన్ క్యాప్, గౌన్ ధరించిన ధనుశ్రీ తండ్రిని ఆనందంగా ఆలింగనం చేసుకోవడంలాంటి దృశ్యాలు వీడియోలో కనిపిస్తాయి.

ఆయుష్మాన్ ఖురానా, ఈశా గుప్తాలాంటి బాలీవుడ్ సెలబ్రిటీలు కూడా ఈ వీడియోపై స్పందించారు.

'నువ్వు గార్డువి మాత్రమే. నీ కూతురిని విదేశాల్లో చదివించడం అసాధ్యం' అని తండ్రితో చెప్పిన ప్రతి ఒక్కరికీ వీడియోను షేర్ చేసింది ధనుశ్రీ గైక్వాడ్. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వీడియోకు 20 మిలియన్‌లకు పైగా వ్యూస్ వచ్చాయి.

నీ సంబడం సంతకెళ్లి పోను



'గుర్రపు స్వారీ' అనే మాట మనకు కొత్తేమీ కాదు. అయితే 'దున్నపోతు స్వారీ' అనే మాట వింటే మాత్రం 'సారీ' అంటాం. 'బుల్ రైడర్ 007' కాప్షన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో హెల్మెట్ ధరించిన ఒక యువకుడు దున్నపోతుపై కూర్చొని రోడ్డుపై పరుగులు తీస్తుంటాడు. ఆన్‌లైన్ యూజర్‌ల తిట్లు, శాపనార్థాల సంగతి ఎలా ఉన్నా చాలా తక్కువ సమయంలోనే ఈ వీడియో వైరల్ అయింది. 8 మిలియన్‌లకు పైగా వ్యూస్‌ను దక్కించుకుంది

ఈ రైడర్‌తో సెల్ఫీలు దిగడానికి రోడ్డు పక్కన ఉన్న జనాలు పరుగెత్తుకు రావడం మరో వినోద విడ్డూరం.

'నో పెట్రోల్-నో సర్వీస్-నో లైసెన్స్' లాంటి కామెంట్స్‌తో పాటు 'ఇది జంతు హింస తప్ప మరొకటి కాదు' ... లాంటి కామెంట్స్ కనిపించాయి.

చిపి చిపీ చాపా... డుబిడుబిడు



'చిపి చిపీ చాపా' 'డుబిడుబిడు' అనే పదబంధాలను లయాత్మకంగా పలుకుతూ, ఆకట్టుకునే డ్యాన్స్ స్టెప్స్ వేస్తున్న వీడియోలు ఇంటర్నెట్‌లో వెల్లువెత్తుతున్నాయి.

అసలు ఈ 'చిపి చిపీ చాపా' 'డుబిడుబిడు అనే వింత సౌండ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి అనే విషయానికి వస్తే... జనవరిలో విడుదలైన ఒక ఫిలిప్పినో పాటలోని సౌండ్స్ ఇవి. ట్రెండ్‌ను ఉన్నది ఉన్నట్లు ఫాలో కాకుండా వివిధ రూపాల్లో తమదైన సృజనాత్మకతను జోడిస్తున్నారు క్రియేటర్స్. పవర్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ నుంచి నవ్వు తెప్పించే లిప్ సింక్ వరకు... వారి సృజనాత్మకతకు హద్దులు లేవు. టిక్‌టాక్‌లో పుట్టిన ఈ ట్రెండ్ ఇన్‌స్టాగ్రామ్‌లోకి ప్రవేశించి ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో విస్తరించింది.

రణ్‌వీర్ దశావతార్





తమ అభిమాన హీరో బొమ్మ గీసి ముచ్చటపడే అభిమానులు మనకు కొత్తేమీ కాదు. అయితే బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ అభిమాని పామిల్ కత్రి వినూత్న శైలితో తన అభిమానాన్ని చాటుకున్నాడు. రకరకాల స్కెచ్‌లు ఉన్న పరికరంతో కాన్వాస్‌పై ఒకే సమయంలో వివిధ సినిమాలలోని రణ్‌వీర్ క్యారెక్టర్లను గీసి నెటిజనులను ఆశ్చర్యచకితుల్ని చేశాడు. 'మేడ్ 10 స్కెచెస్ ఆఫ్ రణ్‌వీర్‌సింగ్ ఎట్ ఏ సేమ్ టైమ్' కాప్షన్‌తో పోస్ట్ చేసిన ఈ వీడియో ఎనిమిది మిలియన్‌లకు పైగా వ్యూస్‌తో దూసుకుపోతోంది. ఈ వీడియో చూసి ముచ్చటపడిన రణ్‌వీర్‌సింగ్ పామిల్‌ను ప్రశంసిస్తూ కామెంట్ పెట్టడం మరో విశేషం. ఇక టాలెంటెడ్ ఆర్టిస్ట్ పామిల్ కత్రి విషయానికి వస్తే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన కత్రికి ఇన్‌స్టాగ్రామ్‌లో వందలాదిమంది ఫాల్‌వర్స్ ఉన్నారు.

ఫ్యామిలీ వ్యాన్ లైఫ్

ఒక ఎస్‌యువి ఉంటే భ్రమణకాంక్ష ఉన్న జీవిత భాగస్వామి దొరికితే ఆ వెహికల్‌నే ఇల్లుగా మార్చుకుని దేశంలోని అందమైన ప్రకృతిని చూస్తూ గడిపేయవచ్చా?

చిక్కి, కపిల్ అనే దంపతులు తమ ఇద్దరు పిల్లలతో ప్రయాణాలకు తగ్గట్టుగా మార్చుకున్న వాహనంలో ఇలాగే తిరుగుతున్నారు. వైరల్ అయిన వారి 'ఫ్యామిలీ వ్యాన్ లైఫ్' గురించి...

తిరిగే వాళ్లు ఎలాగైనా తిరుగుతారు. కాని కొందరు స్పెషల్. సొంతగా క్రెటా, మహీంద్రా 400, ట్రైబర్... లాంటి పెద్ద బండి ఉంటే దానిని కస్టమైజ్డ్ ఇంటీరియర్స్‌తో క్యాంపర్ వ్యాన్‌గా మార్చుకుని కుటుంబం మొత్తం తిరిగే బృందాలు ఇప్పుడు ఇండియాలో పెరిగాయి. క్యాంపర్ వ్యాన్ ఉంటే రిజర్వేషన్లు అక్కర్లేదు. హోటల్ రూమ్‌లు అవసరం లేదు. సమయానికి చేరుకోకపోతే ఫ్లయిట్ మిస్ అవుతామన్న ఆందోళనా లేదు. బండే బస. బండే ప్రయాణ సాధనం.




చిక్కి, కపిల్ అనే దంపతులు తమ ఇద్దరు పిల్లలతో సొంత ఫ్యామిలీ వ్యాన్‌లో దేశమంతా తిరుగుతూ, 'ఘుమ్మక్కడ్ బగ్స్' పేరుతో యూట్యూబ్ చానల్‌లో వీడియోలు పోస్ట్ చేస్తూ పాపులర్ అయ్యారు. వీరికి ఐదు లక్షల మంది ఫాలోయెర్స్ ఉన్నారు. మహీంద్రా 500 వాహనం డిక్కీని వీరు పూర్తి స్థాయి కిచెన్‌గా తయారు చేయించుకున్నారు. లోపలి సీట్లను బెడ్స్‌గా మార్చుకునేలా ఆల్టర్ చేయించారు. ఇవి కాకుండా హాల్ట్ చేసిన చోట బండి మీద టాప్ టెంట్ వేసుకుంటారు. బండికి అనుకుని చేంజింగ్ రూమ్ పాలిథిన్ కవర్స్‌తో ఏర్పాటు చేసుకుంటారు. దూరంగా గుంత తవ్వి చుట్టూ పాలిథిన్ కవర్స్‌తో లావెటరీ ఏర్పాటు చేసుకుంటారు. బండిలోనే గ్యాస్, వంట దినుసులు, కూరగాయలు అన్నీ పెట్టుకునే వీలుంటుంది. కపిల్ బండి నడిపితే ఆగిన చోటల్లా చకచకా వంట ముగిస్తుంది చిక్కి. బయటి తిండి వల్ల ఆరోగ్యం పాడవడం ఒక్కటే కాదు.. సమయానికి తిండి దొరక్కపోతే ఇబ్బంది కనుక ఈ ఏర్పాటు. అందుకే వీరు దిగులూ చింతా లేకుండా తిరుగుతూ ఉంటారు. వీరి పాపులారిటీ చూసి మరికొన్ని కుటుంబాలు తమ క్యాంపర్ వ్యాన్‌లతో వీరిని కలుస్తుంటాయి. అందరూ కలిసి గ్రూప్ క్యాంపింగ్ చేసి సరదాగా గొండుకుంటూ, ప్రకృతిని చూస్తూ, అక్కడే నిద్రపోతూ హాయిగా గడిపేస్తుంటారు.

జీవితం అంటే అందమైన ప్రయాణం. చిక్కి, కపిల్ వీడియోల మీద ఆదాయం గడించడమే కాదు... గ్రూప్ క్యాంపింగ్ నిర్వహిస్తూ అలా కూడా డబ్బు గడిస్తున్నారు. టెన్ టు ఫైవ్ ఆఫీసుకు వెళుతూ సంపాదించేవారు ఎక్కువ మందైతే ఇలా రోజుకో కొత్త ప్రాంతంలో గడుపుతూ సంపాదించడం భిన్నమే కదా.

హెల్త్

మహిళలూ... ఆరోగ్యం జాగ్రత్త!



థైరాయిడ్, మూత్రసంబంధమైన ఇన్ఫెక్షన్స్ లాంటి సమస్యలు మహిళల్లోనే ఎక్కువ. ఇక గుండె జబ్బులు, అవి వ్యక్తమయ్యే తీరు, చికిత్స వంటి అంశాలు మహిళల్లో విభిన్నంగా ఉంటాయి. దీనికితోడు మెనోపాజ్ సంబంధిత సమస్యలూ, సర్వైకల్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్‌లు వంటివి ఎలాగూ పొంచే ఉంటాయి. ఈ నెల 8వ తేదీ 'ఉమెన్స్ డే' సందర్భంగా... గుండెజబ్బులు మొదలుకొని, మహిళల్లోనే ఎక్కువగా కనిపించే కొన్ని ఆరోగ్య సమస్యలపై అవగాహన కోసం...

గుండెజబ్బులు...

ఈస్ట్రోజెన్ హార్మోన్ కారణంగా మహిళల్లో గుండె జబ్బులు, గుండెపోటు లక్షణాలు కాస్తంత వేరుగా ఉంటాయి. అందుకే తగిన జాగ్రత్తలు తీసుకుంటే మహిళల గుండెజబ్బుల్ని 80 శాతం వరకు నివారించవచ్చు.

ఏం చేస్తుందీ ఈస్ట్రోజెన్...?

మహిళల్లో సక్రమ రుతుక్రమం కోసం ప్రతినెలా విడుదల అయ్యే ఈస్ట్రోజెన్ వారి గుండెకూ, రక్తనాళాలకూ చాలావరకు ఒక సహజ రక్షణగా నిలుస్తుంది. అందుకే మెనోపాజ్‌కు చేరిన వారితో పోలిస్తే... మహిళలకు పీరియడ్స్ వస్తున్న టైమ్‌లో గుండెజబ్బుల ముప్పు తక్కువ. అయితే ఈలోపు వారికి డయాబెటిస్ వచ్చినా లేదా ఏదైనా కారణాలవల్ల గర్భాశయాన్ని, అండాశయాన్ని తొలగించినా... ఆ ముప్పు పెరుగుతుంది.

అలాగే రుతుక్రమం ఆగిన తర్వాత రక్తంలో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ వంటి కొవ్వు పదార్థాల పెరుగుదల, మంచి కొలెస్ట్రాల్ మోతాదులు తగ్గడంతోపాటు రక్తపోటు (హైబీపీ) పెరగడానికి అవకాశాలు ఎక్కువ. ఈ అంశాలు గుండెజబ్బులకు దారితీయవచ్చు. అందుకే రుతుక్రమం ఆగిన మహిళలు తరచూ గుండెజబ్బుల విషయంలో పరీక్షలు చేయించుకుంటూ జాగ్రత్త పడాలి.

మహిళల్లో గుండెపోటు లక్షణాలు ఏ విధంగా భిన్నం..?

మామూలుగా గుండెపోటులో గుండెపై ఒత్తినట్లుగా విపరీతమైన నొప్పి వచ్చి అది మెడ / భుజం / ఎడమ వీపు వైపునకు పాకుతున్నట్లుగా వెళ్లడం మామూలు లక్షణం. కొందరిలో చెమటలు పడుతూ, ఊపిరి తీసుకోవడం కష్టం అవుతుంది. అయితే 50 శాతం మందిలో ఈ లక్షణాలు కాస్త వేరుగా ఉండే అవకాశం ఉంది. ఆ లక్షణాలేమిటంటే... తీవ్రమైన అలసట, నీరసం, నిస్సత్తువ, ఊపిరి అందకపోవడం, అజీర్ణం, పొట్ట పైభాగంలో ఇబ్బంది, దవడలో నొప్పి, గొంతులో నొప్పి, భుజంలో నొప్పి వంటివి.

ఈ జాగ్రత్తలతో నివారణ తేలికే...

- రోజూ కనీసం 30 నిమిషాల చొప్పున వారంలో కనీసం 5 రోజుల పాటు నడక లేదా స్లో జాగింగ్.
- ఆహారంలో తాజా ఆకుకూరలు, తాజా పండ్లు ఎక్కువగానూ, నూనె చాలా పరిమితంగా తీసుకోవాలి.
- ఉప్పు కూడా పరిమితంగా తీసుకోవాలి.

మెనోపాజ్ విషయంలో జాగ్రత్తలు...

సాధారణంగా అమ్మాయి పదమూడు, పద్నాలుగేళ్ల వయసు రాగానే పీరియడ్స్ సైకిల్ మొదలై, 45 నుంచి 55 ఏళ్ల మధ్యకాలంలో (సగటున 51 ఏళ్లకు) ఆగిపోతాయి. రుతుక్రమం ఆగిపోవడాన్నే ఇంగ్లిష్‌లో మెనోపాజ్ అంటారు.

మెనోపాజ్ ఇబ్బందుల్లో కొన్ని...

- ఒంట్లోంచి వేడి సెగలు, వేడి ఆవిర్లు వస్తున్నట్లు అనిపించడం.
- రాత్రిళ్లు విపరీతంగా చెమటలు పట్టడం.
- యోని పొడిబారడం
- హార్మోన్ల హెచ్చుతగ్గులతో కొందరిలో నిరాశ నిస్పృహలకు లోనుకావడంతో పాటు మరికొందరు ఉద్వేగపూరితంగా మారడం, మూడ్స్ త్వర త్వరగా మారిపోతుండటం...
- కొందరిలో కీళ్లనొప్పులు, కండరాల్లో నొప్పులు.



మెనోపాజ్ తర్వాత కనిపించే కొన్ని ఆరోగ్య సమస్యలు...

- మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజెన్ హార్మోన్ తగ్గడంతో గుండెపోటు ముప్పుతోపాటు ఎముకలు పెళుసుబారి బలహీనంగా మారడం
- కొందరిలో మూత్రసంబంధ సమస్యలు, బరువు పెరగడం వంటి సమస్యలు.

సమస్యను అధిగమించడం ఇలా

- క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఎత్తుకు తగినట్లుగా బరువును నియంత్రించుకోవాలి. యోగా, ధ్యానం వంటి వాటితో ఉద్వేగాల్లో తీవ్రతలను (మూడ్ స్వింగ్స్‌ను) నియంత్రించుకోవాలి. వేళకు నిద్రపోవాలి. క్యాల్షియమ్ పుష్కలంగా ఉండే పెరుగు, పాల వంటివి తీసుకోవాలి. సూర్యరశ్మికి తగినంత ఎక్స్‌పోజ్ కావడం వల్ల విటమిన్-డి సమకూరి ఎముకల పటుత్వం తగ్గకుండా ఉంటుంది.

యూరినరీ సమస్యలు

మెనోపాజ్ తర్వాత మూత్రంలో ఇన్ఫెక్షన్స్ చాలా సాధారణంగా కనిపించే సమస్యే. నెలసరి ఆగిపోయిన తర్వాత వచ్చే హార్మోన్ల లోపమే దీనికి కారణం. ఈస్ట్రోజెన్ హార్మోన్ లోపం వల్ల మూత్రనాళంలోని ఇంటర్నల్ లైనింగ్‌పొర సన్నబడే అవకాశం ఉంది. ఫలితంగా బ్యాక్టీరియా పేరుకుపోయి, ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది.

ఇవీ మహిళల్లో కనిపించే సాధారణ యూరినరీ ఇన్ఫెక్షన్స్...

మొదటిసారి వచ్చే ఇన్ఫెక్షన్స్ కోసం ప్రత్యేకమైన పరీక్షలేమీ అవసరం లేదు. కానీ మళ్లీ మళ్లీ వస్తుంటే మాత్రం అది ఏ కారణం వల్ల అన్నది తెలుసుకుని, ఆ మేరకు చికిత్స జరగాలి. మొదటిసారి అయితే సాధారణ యాంటీబయాటిక్స్ ఇస్తారుగానీ... మాటిమాటికీ ఇన్ఫెక్షన్లు వస్తుంటే, దానికి తగిన కారణాన్ని కనుగొని, చికిత్స అందించాల్సి ఉంటుంది.

క్యాన్సర్స్...



సర్వైకల్ క్యాన్సర్:... సర్వైకల్ క్యాన్సర్‌ను చాలా ముందుగానే గుర్తించవచ్చు. క్యాన్సర్ వచ్చే ముందు ఉండే లక్షణాలతో దీన్ని పసిగట్టవచ్చు. దాంతో నివారణకూ అవకాశాలు ఎక్కువే. పాప్‌స్మియర్ పరీక్షతో దీన్ని కనుగొనవచ్చు.

వ్యాక్సిన్.. సర్వైకల్ క్యాన్సర్ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల వస్తుంది. వ్యాక్సిన్ కూడా రూపొందింది. ఇది సర్వైకల్ క్యాన్సర్‌ను దాదాపుగా నివారిస్తుంది.

రొమ్ము క్యాన్సర్.. రక్తసంబంధీకులలో ఈ వ్యాధి వచ్చిన వారు ఉనప్పుడు లేదా తొలిగర్భం ముప్పయి ఏళ్లు దాటాక వచ్చినవారూ, ఐదేళ్లకు పైబడి హార్మోనల్ చికిత్స తీసుకుంటున్నవారిలో రొమ్ముక్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువని తేలింది. ఇలాంటివాళ్లు జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా మూడు పరీక్షలు చేయించుకోవాలి.


- మొదటిది ఎవరికి వారే చేసుకునే రొమ్ము పరీక్ష. ప్రతి మహిళా తమ రుతుక్రమం ముగిసిన వారంరోజుల తర్వాత ఎడమ రొమ్మును కుడి చేత్తో, కుడి రొమ్మును ఎడమ చేత్తో తాకుతూ పరీక్ష చేసుకోవాలి. ఏ చిన్న మార్పు గమనించినా వెంటనే డాక్టర్‌ను కలవాలి. రెండోది మామోగ్రఫీ. డాక్టర్ల సూచన మేరకు తరచూ చేయిస్తుండాలి. ఇక మూడోది బీఆర్‌సీఏ1, బీఆర్‌సీఏ2 అనే జన్యు పరీక్షలు. వాటి సాయంతో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను తెలుసుకోవచ్చు. ఓ చిన్న రక్తపరీక్ష ద్వారా దీన్ని కనుక్కోవడం చాలా సులభం.

మేని మెరుపు కోసం చర్మ సంరక్షణ ఇలా...



ముఖాన్ని శుభ్రం చేసుకోవడం కోసం... సరైన పీహెచ్‌తో ఉన్నదీ, మరీ ఎక్కువ తీవ్రత కూడినది కాకుండా... డర్మటాలజిస్ట్ సూచించిన జంటిల్ ఫేస్ వాష్ లేదా సోప్-ఫ్రీ క్లెన్సింగ్ లోషన్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకుంటూ ఉండాలి.

- పాదాలు, మోచేతుల్లో పొడి చర్మం ఉన్నవారు చర్మానికి షియాబటర్, కోకోవా బటర్, ప్రొపిలీన్ గ్లైకాల్, గ్లిజరిన్, ఆలో బటర్ వంటి కాంబినేషన్స్‌తో ఉన్న మాయిశ్చరైజర్‌ను రాసుకోవాలి. ఇవి తగినంత తేమ ఉండేలా చూస్తాయి.
- మాయిశ్చరైజర్ రాసుకున్న తర్వాత 40 కంటే ఎక్కువ ఎస్‌పీఎఫ్ ఉన్న సన్‌స్క్రీన్‌ను చర్మానికి రాసుకోవాలి. ఇలా ప్రతి రెండు మూడు గంటలకు ఒకసారి సన్‌స్క్రీన్ రాయాలి.
- పిగ్మెంటేషన్ సమస్యలు ఉన్నవారు ప్రతిరోజూ రాత్రి కోజిక్ యాసిడ్, లికోరిక్, టెట్రాహైడ్రోకర్క్యుమిరస్, ఆర్బ్యుటిన్, విటమిన్-సి ఉన్న క్రీములు ప్రతిరోజూ రాత్రివేళ రాసుకోవాలి.
- మొటిమలు ఉన్నవారు క్రమం తప్పకుండా క్లిండామైసిన్ అండ్ ఎడాపలిన్ కాంబినేషన్ ఉన్న క్రీమును రాసుకోవాలి.
- ముఖం మీద నల్లమచ్చలు, ముడతలు వస్తున్నవారు ప్రతిరోజూ రాత్రివేళ విటమిన్-సి, రెటినాల్, హైలురానిక్ యాసిడ్ ఉన్న క్రీములు రాసుకోవాలి.
- జుట్టు రాలిపోతున్నవారు తమకు హార్మోనల్ సమతౌల్యత ఏదైనా ఉందేమోనని తెలుసుకోవాలి. పీసీఓడీ, ఒవేరియన్ సిస్ట్, ఫైబ్రాయిడ్స్ ఉన్నాయేమోనని పరీక్షలు చేసుకోవాలి. ఈ సమస్యలకు పీఆర్‌పీ మంచి పరిష్కారం.



డాక్టర్ భాను ప్రియ,
కన్సల్టెంట్ ఫిజీషియన్

థైరాయిడ్ సమస్యలు



పురుషులతో పోలిస్తే మహిళల్లో థైరాయిడ్ గ్రంథితో వచ్చే సమస్యలు కొంచెం ఎక్కువ. ఇవి ప్రధానంగా రెండు రకాలు. మొదటిది... థైరాయిడ్ గ్రంథి పనిచేయకపోవడం లేదా చాలా తక్కువగా పనిచేయడం వల్ల కలిగే హైపోథైరాయిడిజమ్. రెండోది హైపర్ థైరాయిడిజమ్.

హైపోథైరాయిడిజమ్.. తీవ్రమైన అలసట, డిప్రెషన్, బరువు పెరగడం, చర్మం పొడిగా మారడం, మలబద్ధకం, రుతుక్రమం సక్రమంగా రాకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. యుక్తవయస్కుల్లో హైపోథైరాయిడిజమ్ వచ్చినప్పుడు సక్రమంగా చికిత్స అందించకపోతే రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి హృద్రోగాలకు దారితీయవచ్చు. ఒక్కోసారి మైక్సిడిమా కోమా అన్న కండిషన్‌కు దారితీసి ప్రాణాపాయం కూడా సంభవించే అవకాశం ఉంది. గర్భిణుల విషయంలో థైరాక్సిన్ పాళ్లు తగ్గుతున్నాయేమో జాగ్రత్తగా గమనించాల్సి ఉంటుంది. ఆరోగ్యకరమైన బిడ్డ కోసం ఈ పరీక్షలు చాలా అవసరం.

హైపర్ థైరాయిడిజమ్.. రక్తంలో థైరాయిడ్ హార్మోన్‌లు (టీ3, టీ4) పెరగడం వల్ల వచ్చే సమస్యను హైపర్ థైరాయిడిజమ్ లేదా థైరోటాక్సికోసిస్ అంటారు.

హైపర్‌థైరాయిడిజమ్ లక్షణాలు...

- గుండెదడ,
- చేతులు వణకడం,
- బరువు తగ్గిపోవడం,
- నీరసం,
- విరేచనాలు,
- రుతుక్రమానికి సంబంధించిన సమస్యలు,
- థైరాయిడ్ గ్రంథి వాపు

చికిత్స: యాంటీ థైరాయిడ్ మందులు ఉపయోగిస్తారు. కొన్ని నెలల్లోనే ఈ సమస్య పూర్తిగా తగ్గినా... మళ్లీ థైరాయిడ్ హార్మోన్ స్రావాలు పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే ముందుగా యాంటీ థైరాయిడ్ మందుల ద్వారా హార్మోన్‌ని తగ్గించి, ఆ తర్వాత ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం రెండు పద్ధతులు అనుసరిస్తారు. మొదటి దానిలో రేడియో ఆక్టివ్ అయోడిన్ మందును ఎక్కువ మోతాదులో ఇవ్వడం ద్వారా థైరాయిడ్ గ్రంథిలో హార్మోన్ తయారు చేసే కణాలను దెబ్బ తీస్తారు. ఆపరేషన్ ద్వారా థైరాయిడ్ గ్రంథిని తొలగించడం రెండో పద్ధతి అయితే థైరాక్సిన్ మాత్రలు జీవితాంతం వాడాల్సి ఉంటుంది.

సాక్షి
స్పోర్ట్స్
ఆదివారం
3-3-2024



అంకిత రైనా జోడీకి టైటిల్

అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్ - డబ్ల్యూ35) మహిళల ఓపెన్ టోర్నమెంట్ డబుల్స్ విభాగంలో భారత క్రీడాకారిణి అంకిత రైనా తన భాగస్వామితో కలిసి విజేతగా నిలిచింది. కజకిస్తాన్‌కు చెందిన జిబెక్ కులంబయెవాతో కలిసి అంకిత డబుల్స్ బరిలోకి దిగింది. శనివారం జరిగిన ఫైనల్లో అంకిత - జిబెక్ ద్వయం 6-4, 6-2 స్కోరుతో జాక్‌లిన్ కబాజ్ (స్వీడన్) - జస్టినా మికుల్‌స్కైట్ (లిథుయేనియా)పై విజయం సాధించింది. అయితే సింగిల్స్ విభాగంలో అంకితకు సెమీ ఫైనల్లోనే చుక్కెదురైంది. సెమీస్‌లో కొరియాకు చెందిన యెన్ వూ కూ 7-6 (7/4), 6-3 తేడాతో అంకితను ఓడించింది. మరో సెమీస్‌లో దలిలా జకుపొవిక్ (స్లొవేకియా)ను 6-4, 2-6, 7-6 (7/0)తో ఓడించి ఫైనల్‌కు అర్హత సాధించిన జస్టినా మికుల్‌స్కైట్ (లిథుయేనియా) తుది పోరులో యెన్ వూ కూతో తలపడేందుకు సిద్ధమైంది.

తమిళనాడు 146 ఆలౌట్

- ముంబై 45/2
- రంజీ ట్రోఫీ సెమీ ఫైనల్


మైదానంలో పృథ్వీ షాతో శ్రేయస్

ముంబై: రంజీ ట్రోఫీ సెమీ ఫైనల్‌లో ముంబై సమష్టి బౌలింగ్ ప్రదర్శనతో తమిళనాడును పడగొట్టింది. మ్యాచ్ తొలి రోజు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన తమిళనాడు తొలి ఇన్నింగ్స్‌లో 64.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌటైంది. విజయ్ శంకర్ (44), వాషింగ్టన్ సుందర్ (43) కొంత పోరాడినా...మిగతావారంతా విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో తుషార్ పాండే 24 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా... తనుష్ కొటియాన్, ముషీర్ ఖాన్, శార్దుల్ ఠాకూర్ తలా 2 వికెట్లు తీశారు. అనంతరం ముంబై బ్యాటింగ్ కూడా తడబడింది. శనివారం ఆట ముగిసే సమయానికి ముంబై తమ తొలి ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు కోల్పోయి 45 పరుగులు చేసింది. పృథ్వీ షా (5) విఫలం కాగా...ముషీర్ ఖాన్ (24 బ్యాటింగ్) క్రీజ్‌లో ఉన్నాడు. రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ఆడని కారణంగా బీసీసీఐ కాంట్రాక్ట్‌ను కోల్పోయిన భారత బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఈ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో బరిలోకి దిగాడు.

విదర్భ 170 ఆలౌట్...


అవేశ్

నాగ్‌పూర్: మధ్యప్రదేశ్ పేస్ బౌలర్ అవేశ్ ఖాన్ (4/49) పదునైన బౌలింగ్ ముందు విదర్భ బ్యాటర్లు విఫలమయ్యారు. రంజీ ట్రోఫీ రెండో సెమీస్ మ్యాచ్‌లో విదర్భ తమ తొలి ఇన్నింగ్స్‌లో 56.4 ఓవర్లలో 170 పరుగులకు ఆలౌటైంది. కరుణ్ నాయర్ (63) అర్ధ సెంచరీ సాధించగా, అథర్వ తైడే (39) ఫర్వాలేదనిపించాడు. ఒక దశలో 101/2తో మెరుగైన స్థితిలో కనిపించిన విదర్భ 36 పరుగుల వ్యవధిలో తర్వాతి 6 వికెట్లు కోల్పోయింది. వెంకటేశ్ అయ్యర్, కుల్వంత్ ఖెజ్రోలియా చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఆట ముగిసే సరికి మధ్యప్రదేశ్ వికెట్ నష్టానికి 47 పరుగులు చేసింది.

ముంబై ఇండియన్స్ జోరు

- మూడో విజయం సాధించిన టీమ్
- 7 వికెట్లతో బెంగళూరు చిత్తు



'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అమేలియా కెర్

బెంగళూరు: డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్ దూకుడు ముందు సొంతగడ్డపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు నిలవలేకపోయింది. ఫలితంగా స్మృతి సేనకు వరుసగా రెండో పరాజయం ఎదురైంది. శనివారం జరిగిన ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) మ్యాచ్‌లో ముంబై 7 వికెట్ల తేడాతో బెంగళూరుపై ఘన విజయం సాధించింది. టోర్నీలో మూడో మ్యాచ్ నెగ్గిన ముంబై ఈ మూడింటినీ ఛేదనలోనే గెలుచుకోవడం విశేషం. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 131 పరుగులకే పరిమితం కాగా...ముంబై 15.1 ఓవర్లలో 3 వికెట్లకు 133 పరుగులు చేసి మరో 29 బంతులు మిగిలి ఉండగానే సునాయాస విజయాన్ని అందుకుంది. అనారోగ్యం నుంచి కోలుకోని కారణంగా ముంబై కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఈ మ్యాచ్‌లో కూడా ఆడలేదు.

బెంగళూరు ఇన్నింగ్స్ తొలి 6 ఓవర్లు ముగిసే సరికే ఓపెనర్లు స్మృతి మంధాన (9), ఎస్.మేఘన (11), సోఫీ డివైన్ (9) వెనుదిరిగారు. రిచా ఘోష్ (7), సోఫీ మోలినెక్స్ (12) కూడా విఫలం కావడంతో స్కోరు 71/5 వద్ద నిలిచింది. ఈ దశలో ఎలైస్ పెరీ (38 బంతుల్లో 44 నాటౌట్; 5 ఫోర్లు) జట్టును ఆదుకుంది. పెరీ, జార్జ్ వేర్‌హామ్ (20 బంతుల్లో 27; 3 ఫోర్లు) ఆరో వికెట్‌కు 40 బంతుల్లో 52 పరుగులు జోడించడంతో ఆర్‌సీబీ కాస్త గౌరవప్రదమైన స్కోరుకు చేరుకుంది. ఒక్క సిక్సర్ కూడా లేకుండా బెంగళూరు ఇన్నింగ్స్ ముగిసింది. ముంబై బౌలర్లలో పూజ వస్త్రకర్, నాట్ సివర్ బ్రంట్ చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం స్వల్ప ఛేదనను ముంబై దూకుడుగా మొదలు పెట్టింది. యస్తిక భాటియా (15 బంతుల్లో 31; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), హేలీ మాథ్యూస్ (21 బంతుల్లో 26; 3 ఫోర్లు, 1 సిక్స్) తొలి వికెట్‌కు 23 బంతుల్లో 45 పరుగులు జోడించి శుభారంభం అందించారు. మూడో స్థానంలో వచ్చిన తాత్కాలిక కెప్టెన్ నాట్ సివర్ బ్రంట్ (25 బంతుల్లో 27; 4 ఫోర్లు) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడింది. అయితే 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అమేలియా కెర్ (24 బంతుల్లో 40 నాటౌట్; 7 ఫోర్లు) ధాటైన ఆట ముంబై పనిని సులువు చేసింది. పూజ వస్త్రకర్ (8 నాటౌట్)తో కలిసి కెర్ వేగంగా మ్యాచ్‌ను ముగించింది. నేడు జరిగే మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడుతుంది.

వెర్‌స్టాపెన్ షో షురూ

బహ్రెయిన్ గ్రాండ్ ప్రి సొంతం



బహ్రెయిన్: వరుసగా గత మూడు సీజన్ల పాటు ఫార్ములా వన్ సర్క్యూట్‌ను శాసించిన రెడ్‌బుల్ డ్రైవర్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్ కొత్త సీజన్‌ను మళ్లీ అదే జోరుతో మొదలు పెట్టాడు. 2024లో తొలి ఎఫ్1 రేస్ అయిన బహ్రెయిన్ గ్రాండ్‌ప్రిలో వెర్‌స్టాపెన్ విజేతగా నిలిచాడు. సమీప ప్రత్యర్థికంటే ఏకంగా 22.457 సెకన్ల తేడాతో రేస్‌ను ముగించడం అతని ఆధిపత్యాన్ని చూపిస్తోంది. శనివారం జరిగిన రేస్‌ను వెర్‌స్టాపెన్ 1 గంటా 31 నిమిషాల 44.472 సెకన్లలో పూర్తి చేశాడు. రెడ్‌బుల్‌కే చెందిన సెర్గియో పెరెజ్ రెండో స్థానంలో నిలవగా, ఫెరారీ డ్రైవర్ కార్లోస్ సెయింజ్‌కి మూడో స్థానం దక్కింది. స్టార్ మెర్సిడెజ్ డ్రైవర్ లూయిస్ హామిల్టన్ ఏడో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఫేవరెట్‌గా బరిలోకి దిగిన వెర్‌స్టాపెన్ అంచనాలను అందుకున్నాడు. 57 ల్యాప్‌లు అన్నింటిలో ముందంజలో నిలిచిన అతను తన కెరీర్‌లో 55వ విజయాన్ని అందుకున్నాడు. సీజన్‌లో రెండో రేసు ఈ నెల 9న సౌదీ అరేబియాలో జరుగుతుంది.

న్యూజిలాండ్ విజయలక్ష్యం 369

ఆస్ట్రేలియాతో తొలి టెస్టు


గ్లెన్ ఫిలిప్స్

వెలింగ్టన్: ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మధ్య తొలి టెస్టు మూడో రోజు కీలక దశకు చేరింది. 369 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో శనివారం ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. లాథమ్ (8), యంగ్ (15), విలియమ్సన్ (9) పెవిలియన్ చేరగా...రచిన్ రవీంద్ర (56 బ్యాటింగ్), డరైల్ మిచెల్ (12 బ్యాటింగ్) ప్రస్తుతం క్రీజ్‌లో ఉన్నారు. రవీంద్ర, మిచెల్ నాలుగో వికెట్‌కు అభేద్యంగా 52 పరుగులు జోడించారు. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 13/2తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా 164 పరుగులకే కుప్పకూలింది. నైట్ వాచ్‌మన్ నాథన్ లయన్ (41) టాప్ స్కోరర్‌గా నిలవగా...కామెరాన్ గ్రీన్ (34), ట్రవిస్ హెడ్ (29) ప్రతిఘటించారు. కివీస్ ఆఫ్‌స్పిన్నర్ గ్లెన్ ఫిలిప్స్ (5/45) ఐదు వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బ తీయగా...హెన్రీకి 3, సౌతీకి 2 వికెట్లు దక్కాయి. గెలుపు కోసం న్యూజిలాండ్ మరో మరో 258 పరుగులు చేయాల్సి ఉంది. స్పిన్‌ను అనుకూలిస్తున్న పిచ్‌పై లయన్‌ను ఎదుర్కొని ఇది సాధించడం అంత సులువు కాదు. ఇక్కడి బేసిన్ రిజర్వ్ మైదానంలో గతంలో అత్యధిక ఛేదన 277 పరుగులు (2003లో) మాత్రమే.

సన్‌రైజర్స్ బౌలింగ్ కోచ్‌గా ఫ్రాంక్లిన్



హైదరాబాద్: ఐపీఎల్-2024 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ బౌలింగ్ కోచ్‌గా న్యూజిలాండ్ మాజీ పేస్ బౌలర్ జేమ్స్ ఫ్రాంక్లిన్ వ్యవహరిస్తాడు. గత రెండు సీజన్లుగా బౌలింగ్ కోచ్‌గా పని చేసిన దక్షిణాఫ్రికా దిగ్గజం డేల్ స్టెయిన్ స్థానంలో ఫ్రాంక్లిన్‌ను కోచ్‌గా టీమ్ యాజమాన్యం ఎంపిక చేసింది. వ్యక్తిగత కారణాలతో స్టెయిన్ ఈ సీజన్‌నుంచి తప్పుకోవడంతో ఫ్రాంక్లిన్‌కు అవకాశం దక్కింది. 2010, 2011 సీజన్లలో ముంబై ఇండియన్స్ తరఫున ఐపీఎల్‌లో ఆడిన ఫ్రాంక్లిన్‌కు ఈ లీగ్‌లో కోచ్‌గా ఇదే మొదటి అవకాశం. సన్‌రైజర్స్ హెడ్ కోచ్ డానియెల్ వెటోరితో ఉన్న సాన్నిహిత్యం కారణంగా ఈ మాజీ కివీ పేసర్ బౌలింగ్ కోచ్‌గా వస్తున్నాడు. వీరిద్దరు గతంలో కౌంటీ జట్టు మిడిల్‌ఎసెక్స్, హండ్రెడ్ టీమ్ బర్మింగ్‌హామ్ ఫోనిక్స్‌లకు కలిసి పని చేశారు. డర్హమ్ కౌంటీ టీమ్‌కు హెడ్ కోచ్‌గా కూడా పని చేసిన ఫ్లాంక్లిన్ ప్రస్తుతం పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ టీమ్‌కు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. 43 ఏళ్ల ఫ్లాంక్లిన్ న్యూజిలాండ్ తరఫున 31 టెస్టుల్లో 82, 110 వన్డేల్లో 81, 38 టి20ల్లో 20 వికెట్లు తీశాడు.

పార్లమెంట్ ఎన్నికల బరిలో దేవేంద్ర ఝఝరియా



న్యూఢిల్లీ: క్రీడారంగంలో సత్తా చాటి రాజకీయ రంగంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్న ఆటగాళ్ల జాబితాలో మరొకరు చేరారు. అయితే ఈ సారి దీనికి మరింత 'ప్రత్యేకత' ఉండటం విశేషం. పారాలింపిక్స్ జావెలిన్ త్రోయర్ దేవేంద్ర ఝఝరియా బీజేపీ పార్టీ తరఫున రాజస్తాన్‌లోని 'చురూ' నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగుతున్నాడు. పారాలింపిక్స్‌లో 2 స్వర్ణాలు సాధించిన తొలి అథ్లెట్‌గా అతను గుర్తింపు తెచ్చుకున్నాడు. 2004 ఏథెన్స్, 2016 రియో ఒలింపిక్స్‌లలో స్వర్ణాలు గెలిచిన 42 ఏళ్ల దేవేంద్ర 2020 టోక్యో ఒలింపిక్స్‌లో రజతం గెలుచుకున్నాడు. 'చురూ'లోనే పుట్టిన అతను ఎనిమిదేళ్ల వయసులో చెట్టు ఎక్కే క్రమంలో విద్యుత్ తీగలు తగలడంతో ఎడమ మోచేయి భాగం వరకు పోగొట్టుకున్నాడు. భారత ప్రభుత్వ క్రీడా పురస్కారాలు అర్జున, ఖేల్‌రత్నలతో పాటు పౌర పురస్కారాలు పద్మశ్రీ, పద్మభూషణ్ కూడా ఝఝరియా అందుకున్నాడు.

అర్జున్‌కు కీలక విజయం


షెన్‌జెన్ (చైనా): భారత ఆటగాడు అర్జున్ ఇరిగేశి షెన్‌జెన్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్ మూడో రౌండ్‌లో కీలక విజయాన్ని సొంతం చేసుకున్నాడు. గ్రాండ్‌మాస్టర్ అనీశ్ గిరి (నెదర్లాండ్స్)తో జరిగిన ఈ రౌండ్‌లో అర్జున్ 39 ఎత్తుల్లో గెలుపొందాడు. ఈ టోర్నీ తొలి రౌండ్‌లో గ్జియాంగ్యూ (చైనా)పై గెలిచిన అర్జున్ రెండో రౌండ్‌లో బ్యూ గ్జియాంగ్జీ (చైనా) చేతిలో ఓటమిపాలయ్యాడు. అర్జున్ ఖాతాలో 2 పాయింట్లు ఉండగా మరో 4 రౌండ్లు జరగాల్సి ఉంది. మరో వైపు చెక్ రిపబ్లిక్‌లో జరుగుతున్న ప్రేగ్ మాస్టర్స్ చెస్ టోర్నీలో భారత ఆటగాళ్లు తమ నాలుగో రౌండ్ గేమ్‌లను 'డ్రా'గా ముగించారు. ఎన్‌గుయెన్ (చెక్ రిపబ్లిక్)తో ప్రజ్ఞానంద, నాదిర్‌బెక్ అబ్దుసత్తారోవ్ (ఉజ్బెకిస్తాన్)తో డి. గుకేశ్, మటెజ్ బర్తెల్ (పోలండ్)తో విదిత్ గుజరాతీ గేమ్‌లు డ్రా అయ్యాయి.

సినిమా


శ్రుతీహాసన్

ప్రేమించటానికి సమయం లేదు!

'ప్రేమించటానికి సమయం లేదు' అంటూ పాట రూపంలో చెబుతున్నారు హీరోయిన్ శ్రుతీహాసన్. ఈ బ్యూటీ నటి మాత్రమే కాదు.. మంచి గాయని అనే సంగతి కూడా తెలిసిందే. తండ్రి కమల్‌హాసన్ నటించిన 'క్షత్రియ పుత్రుడు' సినిమాలో 'పోట్రి పాడడి పెన్నే..' అనే పాట పాడే తొలి అవకాశం శ్రుతికి ఇచ్చారు సంగీత దర్శకుడు ఇళయ రాజా. ఆ తర్వాత ఆమె పలు మ్యూజిక్ ఆల్బమ్స్ చేశారు. కమల్‌హాసన్ నటించిన 'ఉన్నైపోల ఒరువన్' సినిమాకి సంగీతం అందించారు శ్రుతీహాసన్. అలాగే 'ఈనాడు' సినిమాలో 'నింగికి హద్దు..', 'ఓ మై ఫ్రెండ్'లో 'శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్‌లో..', 'ఆగడు'లో 'అరె జంక్షన్‌లో..', 'రేసు గుర్రం' మూవీలో 'డౌన్ డౌన్...' ఇలా పలు సినిమాల్లో చాలా పాటలు పాడారామె. తాజాగా మరోసారి గాయనిగా మారారు శ్రుతీహాసన్. 'జయం' రవి, నిత్యా మీనన్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఓ తమిళ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలో 'కాదలిక్క నేరమిల్లై..' (ప్రేమించటానికి సమయం లేదు) పాటని శ్రుతి పాడనున్నారు.


రజనీకాంత్

గంగూలీ బయోపిక్‌లో?

రజనీకాంత్‌తో బాలీవుడ్ దర్శక-నిర్మాత సాజిద్ నడియాడ్‌వాలా చేయనున్న సినిమా గురించి ఇటీవల అధికారిక ప్రకటన వెలువడిన విషయం తెలిసిందే. అయితే ఈ చిత్రంలో రజనీకాంత్ హీరోగా చేయడం లేదని టాక్. ఓ కీలక పాత్ర కోసమే రజనీని సంప్రదించారట సాజిద్. అది కూడా గంగూలీ బయోపిక్ కోసమని భోగట్టా. భారత మాజీ ప్రముఖ క్రికెటర్ సౌరవ్ గంగూలీ బయోపిక్ వెండితెరపైకి రానుందనే వార్త కొంతకాలంగా ప్రచారంలో ఉంది. గంగూలీగా నటించే హీరోల జాబితాలో రణ్‌బీర్ కపూర్, హృతిక్ రోషన్, ఆయుష్మాన్ ఖురానా వంటివారి పేర్లు వినిపించాయి. అయితే ఇంకా ఎవర్నీ ఫిక్స్ చేయలేదు. కాగా ఈ సినిమాకు రజనీకాంత్ కుమార్తె సౌందర్యా రజనీకాంత్ దర్శకత్వం వహిస్తారన్నది తాజా ఖబర్. ఈ బయోపిక్‌ను సాజిద్ నడియాడ్ వాలా నిర్మిస్తారని, ఈ సినిమాలోని ఓ కీలక పాత్ర కోసమే రజనీకాంత్‌ను కలిశారని సమాచారం. మరి.. గంగూలీ బయోపిక్‌కు సౌందర్య దర్శకత్వం వహిస్తారా? ఇందులో రజనీ గెస్ట్ రోల్ చేస్తారా? అనే విషయాలు తెలియాలంటే కొన్నాళ్లు ఆగాల్సిందే.


నయనతార

అన్‌ఫాలో.. ఫాలో!

స్టార్ హీరోయిన్ నయనతార, ప్రముఖ దర్శకుడు విఘ్నేష్ శివన్ ప్రేమ వివాహం చేసుకున్న విషయం, కవల పిల్లలు (కుమారులు) ఉన్న విషయం తెలిసిందే. కాగా ఈ దంపతులు అన్యోన్యంగా కనిపిస్తారు. అలాంటిది తాజాగా తన భర్త విఘ్నేష్ శివన్‌ను నయనతార ఇన్‌స్టాగ్రామ్‌లో అన్‌ఫాలో కావడం చర్చనీయాంశంగా మారింది. గత ఏడాది ఇన్‌స్టాగ్రామ్ ఖాతాని ప్రారంభించిన నయనతార తక్కువ సమయంలోనే 78 లక్షల మంది ఫాలోవర్స్‌ని సొంతం చేసుకున్నారు. ఇన్‌స్టాలో విఘ్నేష్‌ని ఫాలో అవుతూ వచ్చిన నయనతార అకస్మాత్తుగా అన్‌ఫాలో అయ్యారు. గత నెల ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజున కూడా 'మా ప్రేమ బంధానికి పదేళ్లు' అంటూ భర్తతో ఉన్న ఫొటోలు షేర్ చేసిన నయనతార ఇప్పుడు ఇలా అన్‌ఫాలో కావడం చాలామందిని ఆశ్చర్యపరిచింది. అయితే సాంకేతిక కారణాల వల్లే అలా జరిగి ఉండొచ్చని కొందరు అభిప్రాయపడ్డారు. కాగా అన్‌ఫాలో వార్త వైరల్ అయిన కొంత సమయానికి తిరిగి విఘ్నేష్‌ని ఫాలో అయ్యారు నయనతార.

జై హనుమాన్‌తో ప్రేక్షకుల రుణం తీర్చుకుంటాను

- డైరెక్టర్ ప్రశాంత్ వర్మ

''చిత్ర పరిశ్రమలో 50 రోజుల పండగ చూసి చాలా కాలమైంది. అది మా 'హనుమాన్' సినిమాకి జరగడం హ్యాపీగా ఉంది. 'హనుమాన్'కి సీక్వెల్‌గా 'జై హనుమాన్' వర్క్ ఆరంభమైంది. 'హనుమాన్'కి ప్రేక్షకులు ఇచ్చిన విజయాన్ని బాధ్యతగా తీసుకొని 'జై హనుమాన్'తో వారి రుణం తీర్చుకుంటాను'' అని డైరెక్టర్ ప్రశాంత్ వర్మ అన్నారు. తేజ సజ్జా, అమృతా అయ్యర్ జంటగా ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించిన చిత్రం 'హనుమాన్'. కె. నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా జనవరి 12న విడుదలై, 50 రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా యూనిట్ 'హిస్టారిక్ 50 డేస్ సెలబ్రేషన్స్'ని హైదరాబాద్‌లో నిర్వహించింది. ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ– ''నిర్మాతలు, దర్శకులు, నటీనటులు, పంపిణీదారులు, థియేటర్స్.. ఇలా చాలామంది జీవితాలను ఒక సక్సెస్‌ఫుల్ సినిమా మారుస్తుంది. అది సెలబ్రేట్ చేసుకోవడం చాలా ముఖ్యం. 'హనుమాన్' లాంటి సినిమా 150 థియేటర్స్‌లో 50 రోజులు ఆడిందనే విషయం చాలామందికి మంచి సినిమాపై నమ్మకాన్ని కలిగిస్తుంది.. అందుకే ఈ వేడుక చాలా ముఖ్యం. ఈ సినిమాని త్వరలో అంతర్జాతీయ స్థాయిలో రిలీజ్ చేయనున్నాం. ఈ సినిమా ప్రపంచ దేశాల్లో కూడా తెలుగు సినిమా గొప్పతనం చాటనుంది. దీనికి కారణం మా నిర్మాత నిరంజన్‌గారి విజన్'' అన్నారు. ''మా సినిమాని ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు'' అన్నారు తేజ సజ్జా. ''ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన మొదటి సినిమానే (హనుమాన్) ఇంత పెద్ద విజయం సాధించడం హ్యాపీగా ఉంది. 'హనుమాన్'కి పని చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులందరికీ ధన్యవాదాలు'' అన్నారు నిరంజన్ రెడ్డి.


ప్రశాంత్ వర్మ, తేజ సజ్జా, నిరంజన్ రెడ్డి, చైతన్య

ఘనంగా వరలక్ష్మి నిశ్చితార్థం


వరలక్ష్మి, నికోలాయ్

నటి వరలక్ష్మీ శరత్‌కుమార్ పెళ్లి నిశ్చయమైంది. ముంబైకి చెందిన ఆర్ట్ గ్యాలరీ అధినేత నికోలాయ్ సచ్‌దేవ్‌తో వరలక్ష్మి నిశ్చితార్థం మార్చి 1న ముంబైలో జరిగింది. రెండు కుటుంబాల బంధువులు, అత్యంత సన్నిహితులు, స్నేహితుల సమక్షంలో నికోలాయ్–వరలక్ష్మిల నిశ్చితార్థం ఘనంగా జరిగింది. వివాహం ఈ ఏడాదే జరుగుతుందని కోలీవుడ్ టాక్. ఇక పద్నాలుగేళ్లుగా వరలక్ష్మి, నికోలాయ్ స్నేహితులని సమాచారం. ఆ స్నేహం ప్రేమకు దారి తీసి, పెళ్లి దాకా వచ్చిందని భోగట్టా.

ప్రాణాలు పణంగా పెట్టి గామి చేశాం

- విశ్వక్ సేన్



''గామి' సినిమాలో ఫైట్స్, డైలాగ్స్, సాంగ్స్ వంటి కమర్షియల్ అంశాలు ఏవీ లేవని ముందే చెప్పి, ఆడియన్స్‌ని ప్రిపేర్ చేశాం. అయినా ఓ సినిమాకు పెద్ద కమర్షియల్ పాయింట్ భావోద్వేగం. 'గామి'లో ఉన్న భావోద్వేగానికి ప్రేక్షకులు కనెక్ట్ అవుతారని అనుకుంటున్నా'' అని విశ్వక్ సేన్ అన్నారు. విశ్వక్ సేన్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా విద్యాధర కాగిత దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గామి'. వి సెల్యూలాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 8న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం విలేకర్ల సమావేశంలో విశ్వక్ సేన్ చెప్పిన విశేషాలు.

- 'వెళ్లిపోమాకే' (2017) సినిమా విడుదలైన తర్వాత 'గామి' కథ విన్నాను. అప్పటికి 'ఈ నగరానికి ఏమైంది?' సినిమా కూడా విడుదల కాలేదు. 'గామి' కథ విన్నప్పుడే ఈ సినిమా చేయడానికి ఐదేళ్లు పడుతుందని ఊహించాను. ఓ ఏడాదిలో పూర్తి చేయాలంటే వంద కోట్ల బడ్జెట్ కావాలి. ఈ సినిమా మొదలైనప్పటితో పోలిస్తే ఇప్పుడు నా ఇమేజ్ పెరిగింది కదా అని కథలో మార్పులు, చేర్పులు చేసి లెక్కలు వేసుకుంటే సినిమా పాడైపోయే ప్రమాదం ఉంది. దర్శకుడు విద్యాధర 'గామి' కోసం చాలా పరిశోధన చేశాడు. తొమ్మిదేళ్లు ఈ సినిమాపై వర్క్ చేశాడు. ఈ ఐదేళ్లు నా లుక్‌ను ఒకేలా మెయిన్‌టైన్ చేయడం కోసం జాగ్రత్తలు తీసుకున్నాం. అఘోరాగా నా మేకప్ కోసం రెండు గంటలకు పైగా సమయం పట్టేది. ఈ సినిమాకు నేనింకా పారితోషికం తీసుకోలేదు.
- 'గామి' చిత్రీకరణ కోసం ఐదో రోజే వారణాసి వెళ్లాం. అక్కడ అఘోరాలను గమనించాను. ఈ సినిమాలో నాకున్నవి మొత్తం రెండు పేజీల డైలాగ్స్ మాత్రమే. ఎక్కువగా నా బాడీ లాంగ్వేజ్‌తో కూడిన యాక్షన్ ఉంటుంది. పీసీఎక్స్ ఫార్మాట్‌లో మా సినిమాను రిలీజ్ చేస్తున్నాం. ఈ ఫార్మాట్‌లో వస్తున్న తొలి తెలుగు చిత్రం 'గామి'నే అని అనుకుంటున్నాను.
- ఈ సినిమా కోసం మా టీమ్ అంతా హిమాలయాల్లో ప్రాణాలకు తెగించి చిత్రీకరణ జరిపాం. మైనస్ 25 డిగ్రీల చలిలో షూట్ చేశాం. సినిమా కోసం ప్రాణాలు పణంగా పెట్టాం సరే.. అసలు మనమంటూ ఉంటేనే కదా.. నెక్ట్స్ సినిమాలు చేయడానికి? అని తర్వాత అనిపించింది. ఇప్పుడైతే 'గామి' సినిమా చేయనేమో!
- నటుడిగా నా కెరీర్‌లో విభిన్నమైన సినిమాలు ఉండాలనుకుంటాను. 'ఫలక్‌నుమాదాస్' సినిమా చేసిందీ నేనే. 'అశోకవనంలో అర్జునకళ్యాణం' చేసిందీ నేనే. ఇప్పుడు 'గామి' చేసిందీ నేనే. నా తదుపరి చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఆ నెక్ట్స్ 'మెకానిక్ రాకీ' చేస్తున్నాను. 'లైలా' అనే లవ్‌స్టోరీ ఉంది. ఈ సినిమా సెకండాఫ్‌లో అమ్మాయి పాత్రలో కనిపిస్తా. మరోవైపు 'హ్యాష్‌టాగ్ కల్ట్', 'ఫలక్‌నుమాదాస్ 2' కథలు రాస్తున్నాను. ఈ సినిమాల చిత్రీకరణ ఎప్పుడో ఇప్పుడే చెప్పలేను. నిర్మాత సుధాకర్ చెరుకూరి గారితో ఓ సినిమా కమిట్‌మెంట్ ఉంది.

వ్యూహం వంద శాతం కనెక్ట్ అయ్యింది

- రామ్ గోపాల్ వర్మ


రామ్‌గోపాల్ వర్మ, దాసరి కిరణ్ కుమార్

''వ్యూహం' సినిమాకి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ వస్తోంది. ఈ మూవీ వంద శాతం ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యింది. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'శపథం' మూవీ విడుదల కానుంది. ఈ సినిమాకు 'వ్యూహం' ట్రైలర్ లాంటిది. అసలు కథ 'శపథం'లో ఉంటుంది. 'వ్యూహం'ని చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌లకు అంకితం ఇస్తున్నాను'' అని రామ్‌గోపాల్ వర్మ అన్నారు. అజ్మల్, మానస ప్రధాన పాత్రల్లో రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'వ్యూహం'. దాసరి కిరణ్ కుమార్ నిర్మించిన ఈ చిత్రం శనివారం రిలీజైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్‌మీట్‌లో రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ– ''వ్యూహం' సినిమా ఈ సమయంలో విడుదలవడం వల్ల మాకు మంచి జరిగిందని నేను, కిరణ్‌గారు భావిస్తున్నాం. ఈ క్రెడిట్ మొత్తం లోకేష్‌కే ఇస్తున్నా. మా సినిమా విడుదలని 53రోజులు ఆపారు. సరిగ్గా చంద్రబాబు నాయుడుగారు కూడా 53 రోజులు జైల్లో ఉన్నారు. దానికి ప్రతీకారంగా మా సినిమా రిలీజ్ కాకుండా లోకేష్ 53 రోజులు అడ్డుకున్నారు. ఫైనల్‌గా ఆయన (చంద్రబాబు) విడుదలయినట్లే మా సినిమా కూడా శనివారం రిలీజ్ అయింది. 'వ్యూహం' హిట్ అయింది.. మరి రఘురామ కృష్ణంరాజుగారు తన మాట మీద (సగం మీసం తీయించుకుంటానని సవాల్ విసిరారు) నిలబడతాడో? లేదో చూడాలి'' అన్నారు. దాసరి కిరణ్ మాట్లాడుతూ– ''ఆరు నెలల నుంచి 'వ్యూహం' విడుదలని ఆపడమే పనిగా పెట్టుకుని కష్టపడ్డారు లోకేష్. చివరికి మా చిత్రం విడుదలై, పెద్ద హిట్ అయ్యింది. ఈ లెక్కన లోకేష్ ఘోరంగా ఓడిపోయినట్లే. మా మూవీని ఆదరిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్'' అన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.


రాష్ట్రంలో 'ఉపా' అమలును సమీక్షించండి

- సీఎం రేవంత్‌ను కలసి కోరినట్లు ప్రొఫెసర్ హరగోపాల్ వెల్లడి



హనుమకొండ: రాష్ట్రంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా-యూఏపీఏ) అమలును సమీక్షించాలని.. ఆ చట్టం అమలును పునఃపరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డిని 20 మంది ప్రజాస్వామ్యవాదులం ఈ నెల ఒకటిన కలసి కోరినట్లు తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ హరగోపాల్ చెప్పారు. శనివారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో తెలంగాణలోనే ఈ చట్టాన్ని అధికంగా వినియోగించారని, 250కన్నా ఎక్కువ మందిపై దీన్ని ప్రయోగించారన్నారు. ఈ చట్టాన్ని ప్రయోగించడమంటే శిక్ష మొదలైనట్లేనన్నారు. అందుకే దీనిపై పరిశీలించాలని సీఎంకు సూచించామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ఎన్ఐఏ సోదాలు, దాడులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు హరగోపాల్ చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే స్వరాష్ట్రంలోనే నిర్బంధం, అణచివేత అధికంగా సాగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని కోరామన్నారు. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రభుత్వం అమలు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు ఇతర రాయితీ, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సూచించామని వివరించారు. ఆయన వెంట తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ ప్రతినిధులు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, కె.రవిచందర్ ఉన్నారు.

మోహన్‌కు కేంద్ర సాహిత్య అకాడమీ ఆహ్వానం



సిరిసిల్ల కల్చరల్: రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన బాలసాహితీవేత్త డాక్టర్ పత్తిపాక మోహన్ కు అరుదైన అవకాశం లభించింది. కేంద్ర సాహిత్య అకాడమీ ఈనెల 11 నుంచి ఐదు రోజులపాటు ఢిల్లీలో నిర్వహించే 'ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్' కార్య క్రమానికి ఆహ్వానం అందింది. భారతీయ భాషల్లో బాలసాహిత్యం సదస్సులో 'తెలుగు దక్షిణ భారత భాషల బాలసాహిత్యం వికాసం'పై ప్రసంగించనున్నారు. వేయికి పైగా విదేశీ భాషల రచయితలు పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో తెలుగు భాష నుంచి మోహన్ ఒక్కరే ఎంపికయ్యారు.

టీఎస్‌ఆర్టీసీకి 5 జాతీయ అవార్డులు

- రోడ్డు భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వాడకంలో పురస్కారాలు
- 2022-23కు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఏఎస్‌ఆర్‌టీయూ
- ఈ నెల 15న ఢిల్లీలో అవార్డుల ప్రదానం
- రవాణా మంత్రి పొన్నం హర్షం.. దేశానికే రోల్ మోడల్: సంస్థ ఎండీ సజ్జనార్



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ)ను జాతీయ స్థాయిలో ఐదు నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్సలెన్స్ పురస్కారాలు వరించాయి. రోడ్డు భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వాడకంలో ఈ అవార్డులు లభించాయి. నష్టాలను అధిగమించడంతోపాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశలో అంతర్గతంగా చేస్తున్న కొత్త ఆవిష్కరణలకుగాను కేంద్ర ప్రభుత్వ సంస్థ అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ (ఏఎస్‌ఆర్టీయూ) 2022-23కుగాను తెలంగాణ ఆర్టీసీని ఈ అవార్డులకు ఎంపిక చేసింది.

నాలుగు ఫస్ట్.. ఒకటి సెకండ్..

రోడ్డు భద్రత విభాగానికి సంబంధించి మఫిసిల్ కేటగిరీ (బస్సుల సంఖ్య 4,001-7,500 ఉన్న సంస్థల పరిధి)లో ఆర్టీసీ మొదటి స్థానంలో నిలిచింది. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ... రోడ్డు ప్రమాదాల్లో ఆర్టీసీ బస్సుల ప్రమేయం తక్కువ ఉండేలా చూడటంలో టీఎస్‌ఆర్టీసీ తొలి నుంచీ టాపర్‌గా ఉంటోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆర్టీసీ బస్సులు రోడ్డు ప్రమాదాలకు కారణమైన నిష్పత్తి 0.05గా ఉంది. ఇంధన పొదుపులోనూ ఆర్టీసీ బస్సులు సగటున ప్రతి లీటరుకు తిరిగే కిలోమీటర్ల (కేఎంపీఎల్) విషయంలో ఉత్తమంగా నిలిచింది. మఫిసిల్ కేటగిరీలో 5.35 కేఎంపీఎల్‌తో మొదటి స్థానం, పట్టణ ప్రాంతాల కేటగిరీలో 4.61 కేఎంపీఎల్‌తో రెండో స్థానంలో నిలిచింది. టీఎస్‌ఆర్టీసీ బస్సులు సగటున ప్రతి లీటరు డీజిల్‌కు దాదాపు 5.14 కి.మీ. మేర తిరుగుతున్నాయి. ఇక సిబ్బంది సంక్షేమం, ఉత్పాదకత కేటగిరీలో తొలి స్థానంలో నిలిచింది. గతేడాది ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వారి హెల్త్ ప్రొఫైల్‌ను సిద్ధం చేసింది. తీవ్ర గుండె సమస్యలున్న 250 మందిని గుర్తించి వారికి చికిత్సలు అందిస్తోంది. సిబ్బంది నైపుణ్యం పెరిగేలా సామూహిక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించింది. వాటికి ఈ పురస్కారం లభించింది. డిజిటల్ కార్యక్రమాల అమలు విభాగంలోనూ సంస్థకు మొదటి స్థానం సాధించింది. ప్రయాణికులు, సిబ్బంది కోసం కొత్త యాప్‌లు, టికెట్ల రిజర్వేషన్ పద్ధతిలో మార్పులు, బస్ ట్రాకింగ్ కోసం గమ్యం యాప్ తదితరాలకు ఈ పురస్కారం లభించింది. ఈ నెల 15న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులకు ఈ పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. అధికారులు, సిబ్బంది కృషి ఫలితంగానే ఈ పురస్కారాలు లభించాయని, ఇందుకు బాధ్యులైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొనగా ఉత్తమ పనితీరుతో టీఎస్‌ఆర్టీసీ దేశంలోని ఇతర ఆర్టీసీలకు ఆదర్శంగా నిలిచిందని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కొనియాడారు.

సబ్బండ వర్గాలను భాగస్వాముల్ని చేయాలి




అభివాదం చేస్తున్న పార్టీలు, ప్రజా, కుల సంఘాల నాయకులు

- అవకాశాలన్నీ అగ్రవర్ణాలకే
- సబ్బండ వర్గాల ఆత్మగౌరవ సదస్సులో వక్తలు

పంజగుట్ట (హైదరాబాద్): ప్రస్తుత ప్రభుత్వంలో అవకాశాలు, పదవులు కేవలం ఒక సామాజిక వర్గానికే దక్కుతున్నాయని, ప్రజా పాలన ప్రభుత్వంలో సబ్బండ వర్గాలను కూడా భాగస్వామ్యం చేయాలని వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. బీసీ, అణగారిన వర్గాలు అవకాశం కోసం ఇప్పటికీ పోరాడాల్సిన పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సామాజిక న్యాయం కోసం 'సబ్బండ వర్గాల ఆత్మగౌరవ సదస్సు'లో మాజీ ఎంపీలు రాపోలు ఆనంద భాస్కర్, అజీజ్ పాషా, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహరాజ్‌లు పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన కావాలని సబ్బండ వర్గాలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రజా ప్రభుత్వంలో ఆ వర్గాలకు స్థానం లేకుండా పోవడం బాధాకరమన్నారు. ఈ వర్గాలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యేక ఫైనాన్స్ కమిషన్, పారిశ్రామిక, వ్యాపార ఔత్సాహిక విభాగాలను, అందుకు అవసరమైన సబ్‌ప్లాన్‌ను ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్టీ, బీసీ వర్గాలకు ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు 8 సీట్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, వివిధ కుల సంఘాల ప్రతినిధులు దొంత ఆనందం, ఆళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్



బంజారాహిల్స్: సైబర్ నేరాలపట్ల ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ అన్నారు. శనివారం బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూం లా కాలేజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లాటెక్-2024 ఇంటర్నేషనల్ సెమినార్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన లా విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడారు. గత 25 ఏళ్లలో టెక్నాలజీ పరంగా దేశం మంచి పురోగతి సాధించిందని అన్నారు. టెక్నాలజీ వల్ల చాలా వరకు మంచే జరుగుతున్నా.. దాని మాటున చెడు కూడా జరుగుతోందని పేర్కొన్నారు. త్వరలోనే కోర్టులు పేపర్‌లెస్ కాబోతున్నాయని, అన్ని కార్యకలాపాలు డిజిటల్ విధానంలోకి మారనున్నాయని తెలిపారు. ఈ సెమినార్‌లో ఓయూ ప్రొఫెసర్ జి.బి.రెడ్డి, ప్రొఫెసర్ కె. జయశంకర్, సుల్తాన్ ఉల్ ఉలూం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ మహ్మద్ వలియుల్లా, కార్యదర్శి జాఫర్ జావెద్, లా కాలేజీ ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలతో పేదలకు న్యాయం

- నేరపూరిత కుట్రను బహిర్గతం చేయడంలో తోడ్పాటు
- న్యాయ సంహిత సెమినార్‌లో మాజీ సీజేఐ యూయూ లలిత్



సాక్షి, హైదరాబాద్: కొత్త చట్టాలతో పేదలకు న్యాయం మరింత త్వరితగతిన దక్కుతుందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యూయూ లలిత్ పేర్కొన్నారు. దీనిపై సెమినార్ నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ విషయంలో న్యాయమూర్తులు, న్యాయవాదులే కాకుండా అధికారులు, ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ముంబై పేలుళ్ల లాంటి కీలక కేసులను ఆధారాలతో సహా నిరూపించడంలో, నేరపూరిత కుట్రను బహిర్గతం చేయడంలో కొత్త చట్టాలు ఉపయోగపడతాయని జస్టిస్ లలిత్ చెప్పారు. ఇండియా ఫౌండేషన్, నల్సార్ యూనివర్సిటీ సంయుక్తంగా శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన భారతీయ న్యాయ సంహిత-2023 సెమినార్‌కు హాజరైన ఆయన కీలకోపాన్యాసం చేశారు. జూలై నుంచి కొత్త ఇండియన్ పీనల్ కోడ్ భారతీయ న్యాయ సంహిత అమల్లోకి రానుందని నల్సార్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావు తెలిపారు. బ్రిటిష్ కాలం నుంచి ఇండియన్ పీనల్ కోడ్ అమల్లో ఉందని... కాలనుగుణంగా పలు కొత్త చట్టాలతో న్యాయ సంహిత రూపొందిందన్నారు. స్వాతంత్ర్యం రాకముందు చట్టాలైన ఇండియన్ పీనల్ కోడ్, ఎవిడెన్స్ యాక్ట్, క్రిమినల్ ప్రొసిజర్ కోడ్‌లను మారుస్తూ భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య, భారతీయ నాగరిక్ సురక్షా సంహితను కేంద్రం అమల్లోకి తీసుకురానుందని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు చెప్పారు. భారతీయ న్యాయ సంహితపై తొలిసారి సెమినార్ నిర్వహించడం అభినందనీయమని అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహశర్మ పేర్కొన్నారు. కేంద్రం చాలా అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి కొత్త చట్టాలకు రూపకల్పన చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.నరసింహారెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి 5వ తేదీ వరకు పల్స్ పోలియో

- నగరంలో 4, 6 తేదీల్లో పల్స్ పోలియో స్పెషల్ డ్రైవ్
- రాష్ట్ర వ్యాప్తంగా 22,445 వ్యాక్సినేషన్ సెంటర్ల ఏర్పాటు
- ఇప్పటికే 50 లక్షలకు పైగా డోసులను జిల్లాలకు పంపిన వైద్య ఆరోగ్య శాఖ

సాక్షి, హైదరాబాద్ : ఆదివారం నుంచి ఈ నెల 5వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు 'పోలియో సండే'పేరిట నిర్దేశించిన సెంటర్లలో వ్యాక్సినేషన్ జరగనుండగా, 4, 5 తేదీల్లో వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు ఇవ్వనున్నారు. హైదరాబాద్‌లో 4, 6 తేదిల్లోనూ స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగుతాయని ఆ ప్రకటనలో తెలిపారు.

22 వేలకుపైగా వ్యాక్సినేషన్ సెంటర్లు

రాష్ట్రంలో 22,445 పోలియో కేంద్రాలలో 40,57,320 మందికి డ్రాప్స్ ఇచ్చేందుకు వైద్యారోగ్యశాఖ సిద్ధమైంది. ఇప్పటికే 50 లక్షల 30 వేల డోసులను అన్ని జిల్లాలకు పంపించింది. సామూహిక ప్రదేశాల్లో 910 మొబైల్ టీమ్స్, 910 ట్రాన్సిట్ పాయింట్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2,245 సూపర్ వైజర్లు ఈ ప్రోగ్రామ్‌ను మానిటరింగ్ చేయనున్నారు. 8,754 ఏఎన్ఎంలు, 28,160 ఆశావర్కర్లు, 35,700 మంది అంగన్‌వాడీ సిబ్బంది పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొననున్నారు. వైద్య సిబ్బంది, వాలంటీర్లు, మహిళామండలి సభ్యులు, మెప్మా, సెర్ప్, నర్సింగ్ స్టూడెంట్లు, టీచర్లు కూడా బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది.

పామాయిల్‌కు లాభసాటి ధర ప్రకటించాలి


కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల లేఖ

సాక్షి, హైదరాబాద్ : రైతుల ప్రయోజనాల కోసం పామాయిల్ గెలలకు లాభసాటి ధరలను ప్రకటించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కోరారు. ఈ మేరకు శనివారం కేంద్ర ప్రభుత్వానికి తుమ్మల లేఖ రాశారు. దేశీయ పామాయిల్ రైతులను ప్రోత్సహించడానికి ముడి పామాయిల్ దిగుమతి సుంకాలపై విధివిధానాలు రూపొందించాలని తెలిపారు. పామాయిల్ సాగు వైపు రైతులను ప్రోత్సహించేందుకు వారి ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్రం ఆయిల్ పామ్ గెలల ధరలను కనీసం టన్నుకు రూ.18 వేలు ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

హాట్.. హాట్ సమ్మర్

- ఈ వేసవిలో తీవ్ర వడగాడ్పుల రోజులు ఎక్కువ ఉండే ఛాన్స్
- సాధారణంకంటే 5–8 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు
- భారత వాతావరణ శాఖ అంచనా

సాక్షి, విశాఖపట్నం: ఈ ఏడాది వేసవి దడ పుట్టించనుంది. అసాధారణ ఉష్ణోగ్రతలతో అల్లాడించనుంది. ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తూ హాట్‌హాట్‌గా ఉండనుంది. రానున్న వేసవి తీవ్రంగానే ఉంటుందని జాతీయ, అంతర్జాతీయ వాతావరణ సంస్థలు అంచనా వేస్తున్నాయి. తాజాగా భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కూడా అదే అంచనాకు వచ్చింది. మార్చి నుంచి మే వరకు మూడు నెలలు వేసవి సీజన్‌గా పరిగణిస్తారు. ఈ మూడు నెలల్లోకెల్లా మే నెలలో ఉష్ణతీవ్రత అధికంగా ఉంటుంది. ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు సాధారణంకంటే 5–8 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. పైగా ఇవి ఎక్కువ రోజులు కొనసాగనున్నాయి. అందువల్ల వడగాడ్పులు, తీవ్ర వడగాడ్పుల ప్రభావం అధికంగా ఉండనుంది. ఈ వేసవిలో 2019 నాటి ఉష్ణోగ్రతలు పునరావృతం కావచ్చని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. మరోవైపు రాత్రి ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా రికార్డవుతాయని ఐఎండీ అంచనా వేస్తోంది. సాధారణంగా పగటి పూట అధిక ఉష్ణోగ్రతలు నమోదైనా రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదైతే వాతావరణం కాస్త చల్లబడి ఉపశమనం కలిగిస్తుంది. కానీ.. ఈ ఏడాది అందుకు భిన్నంగా రాత్రి ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతాయని ఐఎండీ తెలిపింది. దీంతో పగలు (గరిష్ట), రాత్రి (కనిష్ట) ఉష్ణోగ్రతల పెరుగుదలతో ఎక్కువ ఉష్ణతాపం అనుభూతి కలగనుంది. ఎల్‌నినో పరిస్థితులు కూడా జూన్ ఆరంభం వరకు కొనసాగే అవకాశం ఉన్నందున అప్పటివరకు అధిక ఉష్ణతాపం, వడగాడ్పులు కొనసాగనున్నాయి. నైరుతి రుతుపవనాలు ప్రవేశించే వరకు ఎల్‌నినో ఉంటుంది. ఆ తర్వాత లానినా పరిస్థితులతో సముద్ర ఉష్ణోగ్రతలు అనుకూలంగా మారనున్నాయి.



రైతులకు ఉచితంగా పంటల బీమా!



- ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందంటున్న వ్యవసాయ శాఖ వర్గాలు
- వానాకాలం సీజన్ నుంచి పీఎం ఫసల్ బీమా పథకం అమలుకు సర్కారు నిర్ణయం... త్వరలో కేంద్రానికి లేఖ

సాక్షి, హైదరాబాద్: రైతులు పైసా ఖర్చు చేయకుండా ప్రభుత్వమే ఉచితంగా పంటల బీమాను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిసింది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రాష్ట్రంలో రైతులు చెల్లించాల్సిన వాటా ప్రీమియంను ప్రభుత్వమే భరిస్తుందని వ్యవసాయ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు ప్రభుత్వం సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపాయి. రాష్ట్రంలో ఈ ఏడాది వానాకాలం సీజన్ నుంచి ఫసల్ బీమా పథకాన్ని తిరిగి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. రైతులు చెల్లించాల్సిన ప్రీమియం చాలా ఎక్కువగా ఉన్నందున గత ప్రభుత్వం ఈ బీమా పథకం నుంచి బయటకు వచ్చింది. దీంతో కొంతకాలంగా రైతులకు పంటల బీమా లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో కొత్త సర్కారు రైతుల ప్రీమియం వాటాను తామే చెల్లించాలని నిర్ణయించినట్లు తెలిసింది.

క్లస్టర్ల వారీగా అమలు

వ్యవసాయ శాఖ వర్గాల అంచనా ప్రకారం..రాష్ట్ర రైతులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు సీజన్లకు కలిపి దాదాపు రూ.2 వేల కోట్లు బీమా కంపెనీలకు ప్రీమియంగా చెల్లించాల్సి ఉంటుంది. అందులో రైతుల వాటా దాదాపు రూ.300 కోట్లు ఉంటుందని అంచనా. కాగా ఫసల్ బీమా పథకంలో చేరే విషయమై కేంద్ర ప్రభుత్వానికి త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం లేఖ రాయనుంది. పంటల బీమా పథకాన్ని క్లస్టర్ల వారీగా అమలు చేయనున్నారు. రాష్ట్రంలోని జిల్లాలను ఆరు క్లస్టర్లుగా విభజిస్తారు. కాగా బీమా పథకంలో ఉన్న వివిధ రకాల అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ పథకాన్ని అమలు చేస్తారు. అకాల వర్షాలతో నష్టపోతే ఒక రకమైన ప్రీమియం, కోత కోసి కల్లాల్లో ఉన్నప్పుడు వర్షం పడి నష్టం జరిగితే మరో రకమైన ప్రీమియం, దిగుబడి తక్కువ వస్తే అందుకు సంబంధించి మరో ప్రీమియం ఇలా వివిధ రకాలుగా పథకంలో వెసులుబాట్లు ఉన్నాయి. దీంతో ఏ క్లస్టర్లలో ఎటువంటి వాతావరణం ఉంటుందన్న దానికి అనుగుణంగా పథకాన్ని అమలు చేస్తారు. బీమా కంపెనీలు కోట్ చేసే ధరలను బట్టి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని వ్యవసాయ శాఖ వర్గాలు తెలిపాయి. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి మూడు నెలల సమయం పడుతుందని అధికారులు తెలిపారు. ఎన్నికల కోడ్ రావడానికి ముందే పథకానికి సంబంధించి మార్గదర్శకాలు వెలువడనున్నాయి.

కారుణ్య నియామకాలపై హర్షం

సాక్షి, హైదరాబాద్: మృతి చెందిన 178 మంది వీఆర్వోల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంపై ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, టీవీఆర్ఓస్ జేఏసీ చైర్మన్ గోల్కొండ సతీశ్, రీడిప్లాయిడ్ రెవెన్యూ ఉద్యోగుల నేత వింజమూరి ఈశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. వారు శనివారం సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై మంత్రితో చర్చించారు. వీఆర్వో వ్యవస్థ రద్దు కావడం రెవెన్యూ శాఖకు తీరని లోటని, మళ్లీ పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. భూప్రక్షాళన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి వీఆర్‌వోలను మళ్లీ డిప్యుటేషన్‌పై రెవెన్యూ శాఖలోకి తీసుకురావాలని సూచించారు.



పెట్టుబడుల ఆశచూపి..
అందినకాడికి దోపిడీ

2023లో రూ. 3.9 కోట్లు... 2024లో ఇప్పటివరకు రూ.27.4 కోట్లు కొల్లగొట్టిన సైబర్ కేటుగాళ్లు

వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టా, ఎక్స్‌లో అమాయకులకు వల

అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన టీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో

సాక్షి, హైదరాబాద్: స్టాక్ మార్కెట్‌లో తాము చెప్పే కంపెనీల్లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి బ్యాంకు ఖాతాలు ఖాళీచేస్తున్నారు సైబర్ కేటుగాళ్లు. షేర్ల కొనుగోలు పేరిట అమాయకులకు గాలం వేసి రూ.కోట్లలో దోచుకుంటున్నారు. ఈ తరహా ఐపీఓ ట్రేడింగ్ మోసాలు ఇటీవల పెరిగినట్టు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరించింది. కొత్తగా మార్కెట్‌లోకి వచ్చే ఐపీఓ (ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్స్)లను ఇన్‌స్టిట్యూషన్ ఇన్వెస్ట్‌మెంట్ కింద కొనుగోలు చేయండి అంటూ సైబర్ నేరగాళ్లు నమ్మబలుకుతున్నట్టు పేర్కొంది. 2023లో ఈ తరహా కేసులు 627 నమోదు కాగా, బాధితులు రూ.3,91,54,683 పోగొట్టుకున్నట్టు టీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వెల్లడించింది. ఈ ఏడాదిలో రెండు నెలల్లోనే మొత్తం 213 కేసులు నమోదయ్యాయని, బాధితులు రూ.27,40,76,211 పోగొట్టుకున్నట్టు అధికారులు తెలిపారు.

ఇలా మోసగిస్తున్నారు..

సైబర్ మోసగాళ్లు తొలుత వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ వంటి సోషల్ మీడియా యాప్‌ల ద్వారా లింక్‌లు పంపుతున్నారు. ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్స్(ఎఫ్‌పీఐ)ల వంటి ఇన్‌స్టిట్యూషనల్ విధానాల్లో ఐపీఓలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మబలుకుతున్నారు. ఈ ప్రకటనలు నమ్మి ఎవరైనా పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపితే, వారిని ఫేక్ ట్రేడింగ్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకునేలా సైబర్ నేరగాళ్లు ప్రోత్సహించి తమ అధీనంలో ఉండే బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు వేయించుకుంటారు. నకిలీ యాప్‌లో బోగస్ డ్యాష్ బోర్డులను సృష్టించి వారికి లాభాలు వస్తున్నట్టుగా చూపుతున్నారు. మరింత పెట్టుబడి పెడితే పెద్ద మొత్తంలో లాభాలు వస్తాయని నమ్మిస్తారు. బాధితులు చివరకు తమ సొమ్మును డ్రా చేసుకునేందుకు ప్రయత్నించినప్పుడు మోసపోయిన విషయం తెలుస్తుంది. ఈ తరహా ట్రేడింగ్ మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ తాము మోసపోయినట్టు గుర్తిస్తే బాధితులు వెంటనే 1930 టోల్‌ఫ్రీనంబర్‌లో లేదా cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

పాంచ్ పటాకా...

- గజ్వేల్ విద్యార్థిని మృణాళిని అద్వితీయ ప్రతిభ
- ఐదు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక



గజ్వేల్: సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన అమరవాది మృణాళిని ఒకేసారి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. గతేడాది ఆగస్టులో తెలంగాణ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఆర్ఈఐఆర్‌బీ) నిర్వహించిన డిగ్రీ కళాశాల లెక్చరర్, జూనియర్ లెక్చరర్, పీజీటీ, టీజీటీతోపాటు టీజీటీ (సోషల్) ఉద్యోగాల నియామకపు పరీక్షలు రాసింది. తాజాగా ఈ పరీక్షల ఫలితాలు వెలువడగా.. నియామకపు ప్రక్రియ కూడా మొదలైంది. మృణాళిని ఈ ఐదు ఉద్యోగాలకు అర్హత సాధించింది. అయిదింటిలో డిగ్రీ కళాశాల లెక్చరర్ పోస్టును ఎంపిక చేసుకోవాలని నిర్ణయించుకుంది. మృణాళిని ప్రస్తుతం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో రావి సీతాదేవి రామాయణం పద్యకావ్యంపై పీహెచ్‌డీ చేస్తోంది. ఈమె తండ్రి అమరవాది రాజశేఖర శర్మ ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. మృణాళిని ప్రతిభపై గజ్వేల్ పట్టణంలో అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా మృణాళిని 'సాక్షి'తో మాట్లాడుతూ మూడేళ్లుగా ప్రణాళికాబద్ధంగా పోటీ పరీక్షలకు తయారవడం వల్లే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలిగానని పేర్కొంది. తన లక్ష్య సాధనలో తల్లిదండ్రులు పావని–రాజశేఖరశర్మలతోపాటు గురువు వెల్దెండె నిత్యానందరావుల కృషి ఉందని వెల్లడించింది.



ట్రోఫీతో న్యాయమూర్తులు, న్యాయవాదులు

న్యాయమూర్తుల జట్టు విజయం

సాక్షి, హైదరాబాద్: యాన్యువల్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా జింఖానా గ్రౌండ్స్‌లో శనివారం ఉదయం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు అడ్వొకేట్స్ అసోసియేషన్ (హెచ్‌సీఏఏ) జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో సీజే జట్టు విజయం సాధించింది. జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచారు. హెచ్‌సీఏఏ స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ శారదా కటకం, సీనియర్ కార్యవర్గ సభ్యుడు నాగులూరి కృష్ణకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ శ్యామ్‌కోషి, జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలీ, జస్టిస్ వినోద్‌కుమార్, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి, జస్టిస్ నందా, జస్టిస్ పుల్లా కార్తీక్‌తోపాటు హెచ్‌సీఏఏ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు, కళ్యాణ్, ప్రదీప్, దేవేందర్, పూర్ణశ్రీ, బైరెడ్డి శ్రీనివాస్, బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ఐఐహెచ్‌టీ



- చేనేత సాంకేతికత విద్యాసంస్థను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం
- దుస్తుల డిజైనింగ్, మార్కెటింగ్ లాంటి అంశాల్లో అందనున్న బోధన
- స్వరాష్ట్రంలోనే విద్యార్థులు టెక్నికల్ డిగ్రీ, డిప్లొమాలను పొందేందుకు వీలు
- తెలంగాణలో జౌళి పరిశ్రమ మరింతగా అభివృద్ధి చెందేందుకు దోహదం.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వెల్లడి

సాక్షి, హైదరాబాద్: ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ)ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మంజూరు చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సంస్థ ఏర్పాటు వల్ల తెలంగాణ విద్యార్థులు స్వరాష్ట్రంలోనే టెక్నికల్ డిగ్రీ, డిప్లొమాలను పొందడానికి అవకాశం లభిస్తుందన్నారు. గతంలో రాష్ట్ర విద్యార్థులు ఏపీ, ఒడిశాకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. కేంద్ర జౌళిశాఖ కార్యదర్శి రచనా షా ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చినప్పుడు రాష్ట్రంలో ఐఐహెచ్‌టీని ఏర్పాటు చేయాలని కోరానని.. సీఎం రేవంత్ ఇటీవలి ఢిల్లీ పర్యటనలోనూ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి త్వరితగతిన ఐఐహెచ్‌టీని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారని తుమ్మల పేర్కొన్నారు. అందులో భాగంగానే కేంద్రం ఈ సంస్థను మంజూరు చేసిందన్నారు. ఐఐహెచ్‌టీలో రెగ్యులర్ శిక్షణతోపాటు టెక్నికల్ టెక్స్‌టైల్స్‌కు సంబంధించిన చదువులు, టెక్స్‌టైల్ డిజైనింగ్, దుస్తుల డిజైనింగ్, మార్కెటింగ్, అంతర్జాతీయ వర్తకం లాంటి అంశాల్లో బోధన అందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సాంకేతిక నైపుణ్యంగల విద్యార్థులు అందుబాటులో ఉండటం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా జౌళి పరిశ్రమ మరింతగా అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని ఆ ప్రకటనలో తుమ్మల తెలిపారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034,
Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.